# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 08, జనవరి 2026 | 16 పేజీలు




## పాఠశాలల్లో పకడ్బందీగా ఫిర్యాదుల పెట్టెల నిర్వహణ

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త: జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఫిర్యాదుల పెట్టెలను సమర్థవంతంగా, పకడ్బందీగా నిర్వహించాలని

2వ పేజీలో...



# అభివృద్ధి ఏంటో చూపిస్తా..

**హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలు బిజెపికి పట్టం కట్టండి..**

**కేంద్ర మంత్రి బండి సంజయ్**

**రాష్ట్ర ప్రభుత్వం వద్ద నయాపైసలేదు.. కేంద్ర ప్రభుత్వ నిధులే దిక్కు..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉందని, అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర నయాపైసలేదని, మున్సిపాలిటీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులే దిక్కని, హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టండి.. అభివృద్ధి అంటే ఎంటో చేసి చూపిస్తానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజి కళాశాల మైదానంలో పట్టణ వాకర్స్ కోరిక మేరకు 6కోట్ల 50లక్షల నిధులను మంజూరు చేసి సింథటిక్ ట్రాక్ నిర్మాణ అభివృద్ధి పనులను స్టేడియం నిర్మాణ స్థలాన్ని బండి సంజయ్‌తో పాటు జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, అధికారులు, కళాశాల ప్రిన్సిపల్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో సమస్యలు పేరుకుపోయాయని, మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి జరగాలంటే భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించి, బిజెపికి పట్టం

2 లో..

# వామ్మో.. చిరుత

కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త మండలంలోని మరిమడ్ల అటవీప్రాంతంలో రెండు చిరుత పులులు సంచరించడం తో స్థానికంగా కలకలం రేపుతున్నాయి. ఇటీవల మరిమడ్ల, రుద్రంగి, వట్టిమల్ల గొల్లపల్లి, హన్మజీపేట, శివంగాళపల్లి గ్రామాలలో చిరుత సంచరించినట్ల కాలి ముద్రలు కనిపించడంతో పాటు పలు గొర్రెలపై దాడి చేయగా గాయాలపాలయ్యాయి. ఇదంతా ఒకే చిరుత అనుకోని రోజుకు కొంత దూరం రాత్రి సమయాన పయాణిస్తూ దాడులు చేస్తుందని అనుకున్నారు. కానీ బుధవారం మరిమడ్ల అటవీ ప్రాంతంలోని జాలగు సమీపంలో గొర్రె లను కాస్తున్న గొర్రెల కాపాలదారులకు రెండు చిరుతులు ప్రత్యక్షంగా చూసినట్లు చెపుతున్నారు. అటవీ ప్రాంతంలో గొర్రెలు మేస్తున్న క్రమంలో రెండు చిరుతలు మందపై దాడికి యత్నించగా అరుపులు, కేకలు వేయడంతో అక్కడి నుండి పారియాయని తెలిపారు.

2 లో..



- మరిమడ్లలో రెండు చిరుతల సంచారం
- అటవీ ప్రాంతంలో గొర్రెల మందపై దాడి
- అజ్మీరా తండాకు చెందిన రెండు గొర్రెలు హతం
- భయాందోళనలో గ్రామస్తులు, కాపర్లు
- చర్యలు చేపట్టడంలో అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం




**మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లతో ఎన్నికల కమిషనర్ సమీక్ష**

2 లో..

# ఓటర్ల జాబితా నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త మ్యాపింగ్, ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లు, అడిషనల్ కలెక్టర్ లు (లోకల్ బాడీస్), ఆర్డివోలు మున్సిపల్ కమిషనర్‌లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి

## అభివృద్ధి అంటే ఎంటో చూపిస్తా..

**(మొదటి పేజీ తరువాయి..)**

కడితే కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులు తీసుకువచ్చి రెండు మున్సిపాలిటీలను రాష్ట్రానికే మోడల్ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతానని బండి సంజయ్‌కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలోని ఆయా మున్సిపాలిటీలలో బిజెపి అధికారంలో లేకపోయినప్పటికి కేంద్రం నుండి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అనేక అభివృద్ధి పనులు చేస్తున్నామని బండి సంజయ్‌కుమార్ వెల్లడించారు. మరికొద్ది రోజుల్లో రైల్వేలో ఖాజీపేట-బల్హార్షా సెక్షన్‌ల మధ్య ఉన్న జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను అమృత్ పథకంలో చేర్చి కరీంనగర్ రైల్వే స్టేషన్ తరహాలో ఆధునికరించబోతున్నామని బండి సంజయ్ వెల్లడించారు. ప్రస్తుతం జమ్మికుంట డిగ్రీ, పిజి కళాశాల మైదానంలో సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి 6కోట్ల 50లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని, పనులు ప్రారంభమయ్యాయని ఆయన తెలిపారు. జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలలో గడిచిన 12 సంవత్సరాల కాలంలో ఎంతో అభివృద్ధి జరగవల్సి ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వ నిధులపైనే ఆధారపడి అభివృద్ధిని గాలికి వదిలేసిందని సంజయ్‌కుమార్ తీవ్రంగా దుయ్యబట్టారు. జమ్మికుంట, హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులలో ఒక్కొక్క ఆసుపత్రికి ప్రజల సౌకర్యార్థం మూడుకోట్ల రూపాయల విలువైన మెడికల్ ఎక్విప్‌మెంట్ అందజేయడం జరిగిందన్నారు. వీటితో పాటు నియోజకవర్గంలోని అనేక పలు కులసంఘాలకు గుడి కోసం, బడి కోసం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈజిఎస్ పేరుతో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలు పేరుకు మాత్రమే మున్సిపాలిటీలని, అభివృద్ధి శూన్యమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. వర్షాలు పడితే మునిగిపోయే కాలనీలు, ఎండకాలం వస్తే.. తాగునీరు లభించని మరికొన్ని కాలనీలు ఉండడం దురదృష్టకరమన్నారు. ఒక్కసారి బిజెపికి అవకాశం ఇచ్చి చూడండి. అభివృద్ధిని మీ కళ్ల ముందు సాక్షాత్కరిస్తానని బండి సంజయ్‌కుమార్ ప్రజలకు హామీ ఇచ్చారు. మీ అందరి దయవల్లే నేను ఎంపిగా గెలిచాను. మోది ఆశీస్సులతో నన్ను కేంద్రమంత్రిని చేసారు. ఈ పదవి ద్వారా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నానని, కరీంనగర్ పట్టణ తరహాలో రైల్వేస్టేషన్‌ను అమృత్ పథకంలో చేర్చి ఎయిర్‌పోర్టు తరహాలో తీర్చిదిద్దుతానని బండి సంజయ్‌కుమార్ హామీ ఇచ్చారు. జమ్మికుంట నాయిని చెరువును పర్యాటక కేంద్రంగా మారుస్తా.. బోటింగ్ పార్క్ సౌకర్యం కల్పిస్తానని ఆయన అన్నారు. ఇంక మూడేళ్ల వరకు కాంగ్రెస్ సర్కారు వద్ద అభివృద్ధి కోసం పైసల్ లేవని, మాటల గారడితో కాలం వెల్లబుచ్చుతారని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ జోస్యం చెప్పారు. ఇది ఇలా ఉండగా.. హుజురాబాద్ పట్టణంలో మాజీ రైల్వే బోర్డు సభ్యుడు పంజాల కళాధర్ గృహంలో బండి సంజయ్‌కుమార్ విలేకరులతో మాట్లాడుతూ హుజురాబాద్, జమ్మికుంటలో రెండు మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటున్నామని, అభ్యర్థుల ఎంపిక పూర్తికావచ్చిందని, బిజెపి నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని బండి సంజయ్‌కుమార్ బిజెపి శ్రేణులకు విజ్ఞప్తి చేసారు. హుజురాబాద్, జమ్మికుంటలో కళాశాల మైదానాలను కబ్జా చేస్తే చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీవో రమేష్‌బాబు, తహసిల్దార్ వెంకట్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్, కొలకాని రాజు, పుప్పాల రఘు, బచ్చు శివన్నలతో పాటు పలువురు బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వామ్మో.. చిరుత

**(మొదటి పేజీ తరువాయి..)**

చిరుతలను చూసి భయాందోళనకు గురై వెంటనే గొర్రెల మందను గ్రామ సమీపంలోనికి తోలుకోని వెళ్లినట్లు తెలిపారు. కాగా సాయంత్రం వేళలలో అజ్మీరా తండాకు చెందిన చెన్నయ్య అనే గొర్రెల కాపారి గొర్రెలను మేపుతుండగా ఒక్కసారిగా గొర్రెల మందపై దాడి చేసి, ఒక గొర్రెను హతమార్చడంతో పాటు మరో గొర్రెను అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లినట్లు తెలిపారు. వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా గొర్రెలను తోలుకని అటు వైపు వెళ్లవద్దని గ్రామశివారులో మందను మేపాలని సూచించినట్లు తెలిపారు. కాగా గత పదిహేను రోజుల నుండి పలు గ్రామాలలో చిరుత వరుసగా సంచరించినట్లు అనవాళ్ళు కనబడుతున్నాయని రైతులు వాపోగా, మరి ఒకే చిరుతన, రెండు చిరుతలు సంచారిస్తున్నాయని అంతుచిక్కడం లేదు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు చిరుతలను గుర్తించి వాటి నుండి రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.

## ఓటర్ల జాబితా నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

కుముదిని.జగిత్యాల కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారుతెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్లకు 2వ సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పట్టణ స్థానిక సంస్థలలో వార్డు వారీగా మరియు పోలింగ్ స్టేషన్ వారీగా ఎన్నికల ఓటరు జాబితాల తయారీపై సూచనలు అందించారు.ఖచ్చితమైన ఓటరు జాబితాల తయారీ ఎంతో ముఖ్యమని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తెలిపారు.నిర్దేశించిన మార్గదర్శకాలు మరియు కాలపట్టికలను కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.అర్హత గల కొత్త ఓటర్ల చేర్పుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.డూప్లికేట్ మరియు అనర్హులైన ఓటర్ల పేర్ల తొలగింపుపై చర్చించి తగిన సూచనలు అందించారు.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పాటించాలని ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు.ఎన్నికల యంత్రాంగం మరియు మున్సిపల్ అధికారుల మధ్య సమన్వయాన్ని సమీక్షించారు. పోలింగ్ స్టేషన్‌లకు సంబంధించి తాజా ఓటరు డేటాను వినియోగించాలని సూచించారు.అవసరమైన చోట్ల పోలింగ్ స్టేషన్‌ల పునర్వ్యవస్థీకరణ చేయాలని తెలిపారు. ఓటరు జాబితాల తయారీ సమయంలో ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని వివరించారు. ఓటర్లలో అవగాహన పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు




అవసరమైన అన్ని చట్టబద్ధ ఫారములు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణ విధానాలపై చర్చించారు. ఓటరు జాబితాల తయారీలో ఎలాంటి లోపాలు జరగకుండా జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. స్వేచ్ఛాయుత మరియు న్యాయమైన ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యమని కమిషన్ పునరుద్ఘాటించింది. అన్ని ముందస్తు చర్యలను సమయానికి పూర్తి చేయాలని సూచించారు.12.01.2026 సమయానుసారం సవరించబడిన తెలంగాణ పురపాలక చట్టం2019లోని సెక్షన్ 195ఎ ప్రకారం వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితాల ప్రచురణ.13.01.2026 పోలింగ్ కేంద్రాల జాబితా యొక్క ముసాయిదా ప్రచురణ మరియు దానిని గ్రీష్మిలో అప్‌లోడ్ చేయడం.16.01.2026 కలెక్టర్ల కార్యాలయాలు, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలు, ఆర్డీఓ కార్యాలయాలు మరియు తహశీల్దార్ కార్యాలయాలలో తుది పోలింగ్ కేంద్రాల జాబితా మరియు పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటో ఓటర్ల జాబితాల ప్రచురణ అని ప్రకటించారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూజిల్లాలో 5 మున్సిపాలిటీలో 229 అభ్యంతరాలు రాగా సంబంధిత అధికారులు వాటికి బదులు తెలపాలని అన్నారు. వచ్చిన ప్రతి అభ్యంతరానికి క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కోరారు. అలాగే నామినేషన్ కేంద్రాలు మరియు పోలింగ్ కేంద్రాలు ఏర్పాట్లలో తగు జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో పోలింగ్ సిబ్బంది మరియు ఆర్వో ల నియామకం, శిక్షణ అందించడం డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ సెంటర్ ల ఏర్పాటు, కౌంటింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ స్టేషన్ ల వద్ద మౌళిక వసతులు, భద్రతా ఏర్పాట్లు, ఎన్నికల కోడ్ అమలు, ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.జిల్లా నోడల్ అధికారులు మరియు ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన విధులను పూర్తి స్థాయిలో నిర్వహించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్ జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి, జెడ్పి డిప్యూటీ సిఈవో పి. నరేష్, డిపివో మదన్ మోహన్, జిల్లా నోడల్ అధికారులు, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, ధర్మపురి, రాయికల్ మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలల్లో పకడ్బందీగా ఫిర్యాదుల పెట్టెల నిర్వహణ

**(మొదటి పేజీ తరువాయి..)**

కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. స్నేహిత కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో ఫిర్యాదుల పెట్టెల నిర్వహణపై స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, మహిళా కానిస్టేబుళ్లు, సిడిపివోలు, ఎంఈవోలు, హెడ్మాస్టర్లు, చైల్డ్ ఫ్రెండ్లీ టీచర్లతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ బుధవారం నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ ఎదురైనా ధైర్యంగా తెలియజేసేందుకు ఫిర్యాదుల పెట్టె విధానాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. లైంగిక వేధింపుల నుండి విద్యార్థులను కాపాడేందుకు ఈ ఫిర్యాదుల పెట్టెలు ఉపకరిస్తాయని తెలిపారు. జిల్లా యంత్రాంగం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం ప్రతి పాఠశాలలో ఫిర్యాదుల పెట్టెలు నిర్వహించాలని ఆదేశించారు. ఫిర్యాదులు పెట్టెలపై విధిగా హెల్ప్ లైన్ నెంబర్లు ఉండాలని అన్నారు. పోలీస్, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ, విద్య శాఖలు సమన్వయంతో ఈ ఫిర్యాదుల పెట్టెలు నిర్వహించాలని అన్నారు. వీటికి సంబంధించిన తాళాలు మహిళా పోలీసుల చేతిలో ఉంటాయని తెలిపారు. మహిళా పోలీసులు పాఠశాలల సందర్శించి ఫిర్యాదులను సేకరించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. చైల్డ్ ఫ్రెండ్లీ టీచర్లు పిల్లలతో మమేకమై వారి ఫిర్యాదులను ధైర్యంగా తెలియజేసేలా ప్రోత్సహించాలన్నారు. స్నేహిత క్లబ్ మెంబర్లు ఉత్సాహంగా పనిచేసేలా చూడాలని తెలిపారు. పాఠశాల పరిధిలో తప్పిదాలు, నేరాలు, లైంగికపరమైన వేధింపులు జరిగినట్లు తమ దృష్టికి వస్తే ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు వెంటనే అధికారులకు తెలియజేయాలని అన్నారు. లేనిపక్షంలో అక్కడ జరిగే సంఘటనలకు వారు కూడా బాధ్యులై శిక్షార్హులవుతారని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పాఠశాలలో ఫిర్యాదుల పెట్టె నిర్వహణకు మహిళా పోలీసును కేటాయించామని తెలిపారు. వారానికి ఒకసారి ఈ ఫిర్యాదులను సేకరించి మహిళా పోలీసులు నివేదిక పంపుతారని అన్నారు. అంతేకాకుండా సంబంధిత పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తారని అన్నారు. సోషల్ మీడియా ద్వారా లైంగిక వేధింపులు, రక్షణ చట్టాలు, హెల్ప్ లైన్ నెంబర్లు వంటి వాటిపై కూడా అవగాహన కల్పిస్తారని అన్నారు. విద్యార్థులు తమకు జరుగుతున్న వేధింపుల గురించి ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పరిష్కరించేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## జనవరి 18న ఖమ్మం భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి

### సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 7:** ఈనెల జనవరి18న ఖమ్మం పట్టణంలో నిర్వహించ తలపెట్టిన సిపిఐ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పిలుపునిచ్చారు. బుధవారం జూలూరుపాడు మండల కేంద్రానికి చేరుకున్న సిపిఐ ప్రచార జాతకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుండటంతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. దేశాన్ని దోచుకుంటున్న ఆదానీ, అంబానీలతో పాటు కార్పొరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలను సమీకరించి పోరాటాల్లో సిపిఐ పార్టీ అగ్ర భాగాన నిలిచిందని అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో 5 లక్షల మందితో జరిగే బహిరంగ సభకు పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

రామగుండం అభివృద్ధిని ప్రతిబింబించే క్యాలెండర్ విడుదల



**గోదావరిఖని, ప్రభాతవార్త:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ అన్న, మనాలి ఠాగూర్ చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్‌లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ గత పాలకవర్గంలో కందుల సతీష్ స్వరూప కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ ఈ ప్రాంతంలో అమలు చేసిన కీలక అభివృద్ధి కార్యక్రమాలను సమగ్రంగా పొందుపరిచారు. ప్రజలకు చేసిన పనులే పాలకుల అసలైన పరిచయమని ఈ క్యాలెండర్ స్పష్టంగా చాటుతోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ, రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా నిరంతరం కృషి కొనసాగిస్తామని తెలిపారు. నూతన సంవత్సరం, సంక్రాంతి, ఉగాది పర్వదినాల సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కొక్కిరాల శ్రీనివాసరావు, సర్పంచ్ అంజిబాబు, మాజీ సర్పంచ్ చిలుకోయిన రాజకుమార్, రమేష్ రెడ్డి, కన్నూరి శంకర్, దబ్బెట మల్లేష్, మహమ్మద్ గౌస్, ఇరుకుల సంతోష్, బడుగు శీను, బండి సాయి తదితరులు పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఘనత చేకూర్చారు.

## నేరాలు-దారుణాలు

### స్వగ్రామానికి మృతదేహం కోనరావుపేట

**రూరల్, ప్రభాతవార్త:**



మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన మారుపాక నర్సయ్య (55) అనే వ్యక్తి ఉపాధి నిమిత్తం కువైట్ దేశానికి వలస వెళ్లి అక్కడ గుండెపోటు మృతిచెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సయ్య ఉన్న ఊరిలో ఉపాధి కరువై బతుకుదెరువు కోసం గత పది హేను సంవత్సరాలుగా గల్ఫ్ దేశం వెళ్లాడు. కాగా వీరి కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని చింతకుంటలో నివాసముంటున్నారు. ఏడాది క్రితం ఇంటికి వచ్చి తిరిగి కువైట్ వెళ్లగా, అక్కడ రోజువారి పనులు ముగించుకుని రూమ్‌కు వచ్చాడు. ఈక్రమంలో ఉన్నట్టుండి గదిలోనే గుండెపోటు గురికావడంతో గమనించిన తోటి స్నేహితులు టటినా దవాఖనకు చికిత్స నిమిత్తం తరలించారు. కానీ అప్పటికే నర్సయ్య మృతిచెందినట్లు స్నేహితులు తమ కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందిం చారు. మృతి విషయం తెలిసిన కుటుంబ సభ్యులు గుండెలు విలాసిల్లేలా రోదిస్తున్నారు. కుటుంబానికి పెద్ద దిక్కైన నర్సయ్య గల్ఫ్ దేశంలో మృతిచెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. మృతుడికి భార్య పద్మ, కూతురు భవాని, కుమారుడు దత్తు ఉన్నారు. కాగా మృతు దేహాన్ని ఇంటికి తెప్పించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ను కుటుంబ సభ్యులు, సర్పంచ్ మల్యాల స్వామి, గ్రామస్తులు కోరుతున్నారు.

### తల్లి మృతి తట్టుకోలేక తనయుడి ఆత్మహత్య

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



తల్లి మృతిని తట్టుకోలేక తనయుడు క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన గొల్లపల్లి మండలంలోని బి బి రాజు పల్లెలో చోటుచేసుకుంది. ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బిబిరాజు పల్లి కు చెందిన మల్యాల రామ్ చరణ్ (20) తల్లి అంజవ్వ గత సంవత్సరం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. తల్లి మృతిని తట్టుకోలేని రామ్ చరణ్ తల్లిని తలుచుకుంటూ మానసికంగా బాధపడుతుండేవాడని మానసికంగా కృంగిపోయి జీవితంపై విరక్తి చెంది సోమవారం రోజున ఇంట్లో ఎవరు లేని సమయంలో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు తండ్రి గంగరాజు గమనించి జగిత్యాల ఆస్పత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ తరలించగా కరీంనగర్ లో చికిత్స పొందుతూ బుధవారం మరణించినాడని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

# కాచాపూర్‌లో సోలార్ ప్లాంట్‌కు భూమి తనిఖీ

**జూలపల్లి, ప్రభాతవార్త:**



జూలపల్లి మండలంలోని కాచాపూర్ గ్రామంలో బుధవారం ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి సోలార్ ప్లాంట్ స్థలం సేకరణ గురించి తనిఖీ చేయడం జరిగింది. రెండు మెగావాట్ల సోలార్ సిస్టం గురించి తెలియపరిచారు. ఈ తనిఖీలో భాగంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.మోహన్ రావు, సీఈ ప్రాజెక్టు సురేందర్, ఎస్సీ పెద్దపల్లి గంగాధర్, డిఈఈ పెద్దపల్లి రాజా బ్రహ్మాచారి, ఈ ఈ సివిల్ శ్రీనివాస్, ఏడీఈ విజయ గోపాల్ సింగ్, ఏడి ఈ కన్స్ట్రక్షన్ సత్యనారాయణ, ఏఈ జూలపల్లి జునేష్, జూలపల్లి తహసిల్దార్ వనజ, విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు.

# సాంకేతికతను యువత బాధ్యతాయుతంగా వినియోగించాలి

మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్

ట్రినిటీ కాలేజీలో సైబర్ క్రైమ్ ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ అవగాహన



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** సాంకేతికతను యువత బాధ్యతాయుతంగా వినియోగించాలని మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్, సైబర్ క్రైమ్స్ అదనపు ఎస్పీ బిక్షం రెడ్డి అన్నారు. పెద్దపల్లిలోని ట్రినిటి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో సైబర్ క్రైమ్ ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ అనే అంశంపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వారు, పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ మాట్లాడారు. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్, ఓటీపీ మోసాలు, డిజిటల్ లావాదేవీల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. యువత సాంకేతికతను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. సైబర్ నేరాల రకాలు, మోసగాళ్లు ఉపయోగించే పద్ధతులు, వాటి నుంచి ఎలా రక్షించుకోవాలో వివరించారు. అలాగే సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేజీ వీల్స్ ట్రాక్టర్ కు 5 వేలు జరిమానా

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



మండలంలోని సుద్దాల గ్రామంలో రోడ్డుపై కేజీ వీల్స్ ట్రాక్టర్ బుధవారం నడుపుతుండగా ఎస్సై చందర్ కుమార్ పట్టుకొని స్థానిక తాసిల్దార్ కు అప్పజెప్పగా తాసిల్దార్ బషీరుద్దీన్ కేజీ వీల్స్ ట్రాక్టర్ యజమానికి 5 వేల రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డుపై కేజీ వీల్స్ ట్రాక్టర్‌తో నడిపితే రోడ్లు త్వరగా చెడిపోతున్నాయని, కేజీ వీల్స్ రోడ్లపైకి ఎక్కితే జరిమానాలతో పాటు కేసులు నమోదు చేస్తామని ఎస్సై పేర్కొన్నారు

# పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయం ముందు బిజెపి ధర్నా

సమస్యలను పరిష్కరించాలని డిమాండ్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిజెపి పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థ, పరిశుభ్రత, నీటి సమస్య అస్తవ్యస్తంగా మారిందని, వెంటనే పరిష్కరించాలని, దోమల సమస్యతో పట్టణ ప్రజలు అనేక రోగాలకు గురవుతున్నారని, ఫాగింగ్ చేయాలని డిమాండ్ చేశారు. 15వ వార్డు చందపల్లి ఎస్ఆర్ఎస్పి కెనాల్‌పై బ్రిడ్జి పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, మరమ్మత్తులు చేయించాలని, చందపల్లి మూడు వార్డుల్లో కలిపి ఒకే చెత్త ట్రాక్టర్ ఉండటంతో పారిశుద్ధ్య నిర్వహణ సరిగ్గా జరగక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వెంటనే పరిష్కరించాలన్నారు. పట్టణం నడిబొడ్డున రాజీవ్ రహదారి ఉండటం వల్ల గోదావరిఖని, మంచిర్యాల వెళ్లే భారీ వాహనాల రద్దీ పెరిగి ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, గత 10 ఏళ్లుగా బైపాస్ రోడ్డు నిర్మాణం ప్రతిపాదనల్లోనే ఉందని, ట్రాఫిక్ సమస్య నివారణ కోసం బైపాస్ మనలను వెంటనే ముమ్మరం చేయాలని, పట్టణంలో తగినన్ని పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో వాహనాలు రోడ్లపైనే నిలుపుతున్నారు, దీనివల్ల ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా పట్టణంలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిలారపు పర్వతాలు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, రామ్ సింగ్, తంగేడ రాజేశ్వరరావు, వొల్లె తిరుపతి, వెల్లంపల్లి శ్రీనివాస్, కావేటి రాజగోపాల్, మహంత కృష్ణ, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఫహీమ్, ఉప్పు కిరణ్, సత్యనారాయణ, గుడ్ల సతీష్, సురేందర్ కుమార్, వినయ్, శ్రీనివాస్, శివయ్య, సోడా బాబు, శ్రీధర్, రాజేష్, సతీష్, రాజు, అంజి, మధుకర్, ఆనందరావు, సాయి, శ్రీనివాస్ తదితరులున్నారు.

# సమ్మక్క సారమ్మ గద్దె వరకు మొరం రోడ్డు ప్రారంభించిన సర్పంచ్

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండలంలో కొలనూరు గ్రామ శివారులోని గుట్ట లను సమ్మక్క సారలమ్మ జాతర గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి జరుగుతుంది. గ్రామ ప్రజల సౌకర్యం కోసం హరిపురం గ్రామ సర్పంచ్ గ్యారవేణి విజయ నాగరాజు యాదవ్ హరిపురం గ్రామం నుండి కొలనూర్ సమ్మక్క సారక్క జాతర గద్దెల వరకు ఎస్ ఎఫ్ సి నుండి 3 లక్షల నిధుల మొరం రోడ్డు ను బుధవారం గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ ప్రారంభించారు ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్యదర్శి భాస్కర్ , వార్డు సభ్యులు ఆసరి మహేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ పర్వతాలు, మాకోటి రాములు మాకోటి రాములు, అట్టేపల్లి చంద్రయ్య, కాసారపు బిక్షపతి, బేరం అనిల్ , మాటూరి రాజయ్య, తొట్ల ఉదయ్ గ్యారవేణి పవన్, తదితరులు పాల్గొన్నారు

# సమాజంలో జర్నలిస్టులది కీలక పాత్ర

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్

సీనియర్ జర్నలిస్టు సన్మానం



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** సమాజంలో జర్నలిస్టులది కీలక పాత్ర అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. మంగళవారం పెద్దపల్లిలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు ఆరెల్లి మల్లేష్, లైసెట్టి రాజులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత్రికేయులు సమాజంలో జరుగుతున్న అవినీతిని వెలికి తీసి నిజాన్ని నిర్భయంగా రాసి సమాజ శ్రేయస్సు కోసం పని చేస్తున్నారని అన్నారు. పత్రిక రంగాన్ని ముందుకు తీసుకుపోయే విధంగా జర్నలిస్టులు ప్రథమ భూమిక పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం జాతీయ నాయకులు తాడూరి శ్రీమాన్, స్వామి వివేక్ పటేల్, ఎడెల్లి మల్లేష్, తుంగ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకు అక్షర మాల కార్యక్రమం




**కోరుట్ల, ప్రభాతవార్త :**

గ్రామీణ, పట్టణములలో నున్న మహిళా సంఘం సభ్యులకు చదవడం, వ్రాయడం నేర్చుకొనుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఉల్లాస్ పథకం లో భాగంగా"అమ్మకు అక్షర మాల" కార్యక్రమం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో కోరుట్ల మున్సిపాలిటీలలోని మహిళా సంఘం లో నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులకు చదవడం, రాయడం నేర్చుకొనుటకు రూపొందించిన కార్యక్రమం కోరుట్ల మున్సిపాల్ కమిషనర్ రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహిళలు చదవడం, వ్రాయడం నేర్చుకొని అందరికి ఆదర్శంగా నిలువాలని, తద్వారా




మహిళా సాధికారత సాధ్యం కాగలదని, వాలంటీర్ల ద్వారా ప్రతి మహిళా అక్షరాలు నేర్చుకొని, తమకు రావలసిన ప్రభుత్వ పథకాల మంజూరికి ప్రభుత్వం కార్యాలయము లలో స్వయంగా వ్రాసి దరఖాస్తులు సమర్పించేలా అక్షర జ్ఞానం ఈ కార్యక్రమం ద్వారా పొందాలని తెలిపారు. సీఆర్ పీ లు మాధవిలత, స్రవంతి అక్షరాశ్యత ప్రాముఖ్యత ను వివరించి, వాలంటీర్ లు మహిళలకు చదవడం, వ్రాయడం సులువైన పద్దతిలో బోదించుటకు మార్గదర్శిని పుస్తకమును అనుసరించాలని, మహిళలు చదవడం, వ్రాయడం నేర్చుకొనుటకు అక్షర వికాసం పుస్తకం ఉపయోగ పడగలదని వివరించారు. ఈ కార్యక్రమం లో మెప్మా డిఎంసీ సునీత, టీఎంసీ శ్రీరామ్ గౌడ్, సి ఓ లు గంగారాణి, సంధ్య, మహిళలు సమాఖ్య ప్రతినిధులు, మెప్మా రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

## ఇరువురు మంత్రులను కలిసి న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లను హైదరాబాద్ లో ని మంత్రుల నివాస భవనాల సముదాయంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు బుధవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కోరుట్ల నియోజకవర్గంలోని పలు సమస్యల గురించి మంత్రుల వద్ద ప్రస్తావించారు. సమస్యల పరిష్కారానికి ఇరువురు మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు జువ్వాడి కృష్ణారావు తెలిపారు.

## ఉచిత పశు వైద్య శిబిరం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



మండలంలోని సంఘం గ్రామంలో పశు శాఖ అభివృద్ధి, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఫర్టిలిటి పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు గ్రామంలోని 51 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స చేసి మందులు పంపిణీ చేయగా, 17 దూడలకు నట్టల నివారణ మందులు అందజేశారు. గ్రామ సర్పంచ్ చీటీ స్వరూప వైద్యులు నరేష్, సంతోష్ కుమార్, సూపర్వైజర్ నరసయ్య, మోహన్ రెడ్డి, గోపాల మిత్రులు శ్రీనివాస్, గంగారం, కిషన్, దశరథం తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి పట్టివేత

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

పట్టణంలోని మాదాపూర్ కాలనీ కి చెందిన చెందిన బిల్లికర్ దేవిశ్రీప్రసాద్, భీముని దుబ్బ కు చెందిన ఏనుగుల రాజేష్ అనే ఇద్దరు యువకులు చెడు వ్యసనలకు అలవాటు పడి ఒక గుర్తుతెలియని యువకుడి వద్ద నుండి తక్కువ ధరకు అక్కడి నుండి గంజాయి తెచ్చుకుని దానిని కోరుట్ల మండల, పట్టణ యువతకు గంజాయిని ఎక్కువ ధరకు అమ్ముతూ గత రెండు నెలల నుండి అమ్మకాలు జరుపుతున్నారు. ఈ క్రమంలో జగిత్యాల లోని ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్దనుండి 50 గ్రాముల గంజాయి తీసుకొని వచ్చి అట్టి గంజాయిని బజాజ్ డిస్కవరీ బైకు నందు పెట్టుకొని అమ్మటానికి కోరుట్ల లోని మాదాపూర్ కాలనీ వైపునకు వెళుచుండగా , నమ్మదగిన సమాచారం మేరకు వారిని కోరుట్ల శివారులోని మాదాపూర్ క్రాస్ రోడ్ వద్ద వారిని ఎస్ఐ ఎం. చిరంజీవి, సిబ్బంది వారిని ఆపి అదుపులోనికి తీసుకోవడం జరిగినది. వారి నుండి 50 గ్రాముల గంజాయిని, ఒక బజాజ్ డిస్కవరీ బండిని, 2 సెల్ఫోన్లను వీరి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. కోరుట్ల ఎస్సై మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,ఇప్పటికే చాలా కేసులు నమోదు చేయడం జరిగిందని, ఇలాంటి వారి పట్ల కఠినవైఖరి అలంబిస్తామన్నారు.

## అంబేద్కర్ సిద్ధాంతాలు రాజ్యాంగ స్ఫూర్తే లక్షంగా పాదయాత్ర

**విశారదన్ మహారాజ్**

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

అంబేద్కర్ సిద్ధాంతాలు రాజ్యాంగ స్ఫూర్తే లక్షంగా పాదయాత్ర చేపడుతున్నామని విశారదన్ మారాజ్ అన్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో బుధవారం మా భూమి రథయాత్ర లో భాగంగా విశారదన్ మారాజ్ మాట్లాడుతూ అంబేద్కర్ సిద్ధాంతాలు, రాజ్యాంగ స్ఫూర్తే లక్ష ్యంగా సాగుతున్న రథయాత్ర లో బీసీ,, ఎస్సి,, ఎస్టీ వర్గాలకు హక్కులు కల్పించి రాజధికార దిశగా, సానుకూవాతావరణం కల్పించే వరకు ఉద్యమిస్తామన్నారు. యువత రాజకీయంగా ఎదుగాలని కోరారు. నూతన పాలక వర్గాలు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. ఆయన వెంట కోటేష్ మారాజ్ యాగండ్ల సంజన, శ్రీనుగౌడ్, ఎదులాపురం దుబ్బరాజం, మోత్కూల విజయ్, ఏద్దండి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లకు ఘనంగా సన్మానం

**కథలాపూర్ ప్రభాతవార్త**



కథలాపూర్ మండల కేంద్రంలో గల పద్మశాలి కమ్యూనిటీ భవనంలో బుధవారం జగిత్యాల్ జిల్లా పద్మశాలి కమ్యూనిటీ కార్యవర్గ సభ్యులు పులి హరిప్రసాద్ ఆధ్వర్యంలో కథలాపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో పద్మశాలి కులానికి చెందిన సర్పంచ్ లు ఉపసర్పంచులు.వార్డు మెంబర్లుగా గెలుపొందిన వారిని ఘనంగా సన్మానించారు.గంబీర్ పూర్ గ్రామ సర్పంచ్ గుంటుక మనోహర్. దులూరు గ్రామ ఉపసర్పంచ్ పడాల శ్రీకాంత్. వార్డు మెంబర్లు బత్తుల అశోక్. లైశెట్టి నర్సయ్య. పులి నీలిమ. రవి. అలువాల గణేష్. పడాల గీత. రాపెల్లి మధు. బింగి వాణి. సాయబు. గుంటుక రాహుల్. పద్మశాలి కమ్యూనిటీ కి చెందిన సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించా రు, ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల పద్మశాలి సన్ఘం ప్రధానకార్యదర్శి వంగరి రాజారాలో. చిలుక అశోక్. కథలాపూర్ పద్మశాలి సన్ఘం అధ్యక్షులు వాసాల బుచ్చిరాజం. భోగరి గంగాధర్. పారిపెల్లి ప్రవీణ్. వాసాల సురేష్ బాబు. తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర మాజీ మార్కెఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డిని పరామర్శించిన చల్మెడ

**కథలాపూర్ ప్రభాత వార్త**



రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి తల్లి లోక నరసవ్వ అనారోగ్యంతో బుధవారం తెల్లవారు జామున మృతి చెందడంతో వారిని, వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ ్మనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. లోక నరసవ్వ మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి వెంట బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, భూమ రెడ్డి, రాఘవ రెడ్డి, మామిడిపల్లి రవి, సర్పంచులు మహేందర్ రెడ్డి, నాగం భూమయ్య, గంగరాజం, మండల నాయకులు రేవతి, కిరణ్ రావు,పోతు శేఖర్, విద్యాసాగర్ రావు, ప్రతాప్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, శంకర్, రఫీ, వెంకటేశ్వర రావు, రాజేశ్వర్ రెడ్డి నర్సయ్య, సత్యం, సాగర్రావు, మహేందర్, గోదావరి, కిరణ్, ముజీబ్, నర్సయ్య, సత్యం, ఉన్నారు.

## 70 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన జిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్ కుమార్

**భీమారం, ప్రభాతవార్త:**



భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన జిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్ కుమార్ 70 సార్లు రక్తదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. కమ్మరిపేట గ్రామానికి చెందిన పురాణం రజిత అనారోగ్య కారణంగా జగిత్యాల పట్టణంలోని దీక్షి త న్యూరో హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా రక్తం అవసరమైంది. ఈ విషయం తెలుసుకున్న అంగడి ఆనంద్ కుమార్ స్పందించి వెంటనే జగిత్యాల వెళ్లి రక్తదానం చేశారు.ఇప్పటి వరకు జిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మొత్తం 12,850 యూనిట్ల రక్తదానం జరగడం గర్వకారణమని పలువురు ప్రశంసించారు. అంగడి ఆనంద్ కుమార్ సేవాభావాన్ని గుర్తించి వైద్యులు, బాధిత కుటుంబ సభ్యులు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

# సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు

### స్థిర ఆదాయ దిశగా రైతులకు ప్రభుత్వ మార్గనిర్దేశం

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమం రైతులను భవిష్యత్ సాగు దిశగా ఆలోచింపజేసింది. ఆయిల్ పామ్ సాగు, యూరియా బుకింగ్ యాప్, ఫార్మర్ రిజిస్ట్రీ అంశాలపై అధికారులిచ్చిన స్పష్టమైన వివరణలు రైతుల్లో అవగాహనతో పాటు నమ్మకాన్ని పెంచాయి. జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, జిల్లా ఉద్యాన అధికారి జి. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ వరి, పత్తి, మొక్కజొన్న వంటి పంటలపై అధిక వ్యయం, మార్కెట్ అనిశ్చితి ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్ పామ్ వంటి దీర్ఘకాలిక, లాభదాయక పంటలవైపు రైతులు మళ్లాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆయిల్ పామ్ సాగులో అనుసరించాల్సిన శాస్త్రీయ పద్ధతులు, అంతర పంటల ద్వారా తొలి సంవత్సరాల్లో ఆదాయం పొందే అవకాశాలు, బిందుసేద్య నియంత్రణ చర్యలు మరియు మార్కెటింగ్ భరోసాపై సవివరంగా వివరించారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగుపై రైతుల్లో ఉన్న అపోహలను తొలగిస్తూ, మూడు సంవత్సరాల తరువాత గెలల కోత ప్రారంభమవుతుందని, ఒకసారి కోత మొదలైతే దాదాపు 30 నుంచి 35 సంవత్సరాల పాటు సంవత్సరం పొడవునా దిగుబడులు పొందే అవకాశం ఉండటంతో ఇది స్థిర ఆదాయ వనరుగా మారుతుందని అధికారులు



విశ్లేషించారు. తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ నాలుగు సంవత్సరాల వరకు రాయితీలు, సబ్సిడీలు అందిస్తోందని, ఇది రైతులకు భరోసా కలిగించే అంశమని తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు లేకుండా ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. అందువల్ల ఇంకా నమోదు కాని రైతులు వెంటనే సంబంధిత ఏఈఓలను లేదా మీ సేవ కేంద్రాలను సంప్రదించి నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే యూరియా బుకింగ్ యాప్ ద్వారా ఎరువుల సరఫరా పారదర్శకంగా, సమయానికి లభించే విధానాన్ని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మల్లేశం, ఏఈఓ తేజస్విని, రైతులు పాల్గొన్నారు

## కంకర రోడ్డుపై ప్రమాదం

### అధికారుల నిర్లక్ష్యమే గ్రామస్తుల ఆవేదన

ఓదెల ,ప్రభాతవార్త:

ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన రైతు జునుతుల రవీందర్ రెడ్డి కంకర రోడ్డుపై స్లిప్పై పడిపోవడంతో చేయి విరిగిన ఘటన గ్రామంలో తీవ్ర ఆవేదనను రేకెత్తించింది పొత్కపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ గ్రామం వరకు రోడ్డు పనులు సంవత్సరం దాటినా కంకర వేసి వదిలేసిన రోడ్డును ఇప్పటివరకు రోడ్డు పూర్తి కాకపోవడం వలన ప్రయాణికులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ముఖ్యంగా రైతులు కూలీలు పొలాలకు వెళ్లే సమయంలో, ద్విచక్ర వాహనదారులు, వృద్ధులు, మహిళలు ప్రమాదాల



బారిన పడుతున్నారు వర్షాకాలంలో రోడ్డు జారుడుగా మారి వాహనాలు అదుపు తప్పుతున్నాయి, వేసవిలో దుమ్ము కారణంగా చూపు తగ్గి ప్రమాదాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే ఈ రహదారిపై పలుమార్లు ప్రమాదాలు జరిగినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా అధికారులు స్పందించి వెంటనే పక్కా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి పూర్తిచేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని గ్రామస్తులు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. సమస్య పరిష్కారం కాకపోతే ఉద్యమానికి వెనుకాడమని హెచ్చరిస్తున్నారు.

## కేజీ వీల్స్ ట్రాక్టర్లు రోడ్లపై వాడకం నిషేదం

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలో కేజీ వీల్స్ ట్రాక్టర్లు రోడ్లపై వాడకం నిషేదించామని ఎవరు కూడా కేజీ వీల్స్ తో ట్రాక్టర్ల ను రోడ్లపై నడపరాదని తహసీల్దార్ ధీరజ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ఓదెల మండలంలోని తార్ రోడ్లపై కేజీ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్డు పై నడపడం వల్ల రోడ్లు శాశ్వతంగా పాడవుతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని కలెక్టర్ ఆదేశాల మేరకు మండలం లో రోడ్ల పై కేజీ వీల్స్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించామని రోడ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్ తో ప్రయాణిస్తూ దొరికితే మొదటిసారి 5 వేల రూపాయలు, రెండవసారి 10000 రూపాయలు జరిమానా విధిస్తామని మూడవసారి దొరికితే సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి వాహనం సీజ్ చేస్తామని దీని పై స్థానిక మండల ప్రభుత్వ యంత్రాంగం అధికారులు అప్రమత్తంగా ఉంటూ రోడ్ల పైకి వచ్చిన కేజీ వీల్స్ ను వెంటనే జరిమానా విధిస్తూ, సంబంధిత చట్టం కింద కేసులు నమోదు చేయాలని, జిల్లా కలెక్టర్ ఆదేశాలను పాటిస్తూ నడవాలని ఒక తహసీల్దార్ ధీరజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రామాలలో పారిశుద్ధం లోపిస్తే చర్యలు తప్పవు

### పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య పటేల్

రామగిరి, ప్రభాతవార్త:



గ్రామాలలో పారిశుధ్యం లోపిస్తే చర్యలు తప్పవని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య పటేల్ అన్నారు. బుధవారం రామగిరి మండల కేంద్రం లో పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లు, 100శాతం ఇంటి పన్నుల వసూలు, కంపోస్ట్ తయారీ, నర్సరీలో బ్యాగు ఫిల్లింగ్, త్రాగు నీటి సరఫరా , అంగన్వాడీ కేంద్రాల్లో టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. గ్రామాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజ రాణి, సిడిపిఓ పుష్పలత, ఎంపీఓ మోనిక, ఈసీ మోనిక, పంచాయతీ కార్యదర్శులు, గంగుల సంతోష్, వేణు, సునీల్, ప్రేమలత, రమేష్, శ్యామ్, రత్నాకర్, రాకేష్, సతీష్, శ్రీధర్ ఉన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవలో ముందుండాలి

### శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి

రామగిరి, ప్రభాతవార్త:




విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవలో ముందుండాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి అన్నారు. బుధవారం రామగిరి మండలంలోని కల్వచర్ల ప్రగతి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటుగా సామాజిక స్ఫూర్తి సమాజంలో జరుగుతున్నటువంటి మంచి భావాలను నేర్చుకొని భారతదేశానికి ఉన్నతమైన పౌరులుగా,తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రజా వికాస్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి, ఇంచార్జ్ గోవర్ధన్ రావు , వివిధ పాఠశాల కరస్పాండెంట్ లు ఓదెల యాదవ్, రాజయ్య, లక్ష్మీనారాయణ, కళాధర్ రెడ్డి మరియు పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడి మృతి

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బైరి నరేష్ గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందాడని తన తండ్రి బైరి పెద్ద కుమార్ అను అతనికి ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడైన బైరి నరేష్ ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తూ అలాగే వ్యవసాయం చేసేవాడు తేదీ 5 జనవరి 2026న ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లి స్నేహితులతో మద్యం సేవించి రాత్రి ఆలస్యంగా ఇంటికి రాగా ఇంత రాత్రి వరకు ఎటు వెళ్లినవు ఇలా తిరిగితే చూసిన ఊళ్ళో వాళ్ళు మన గురించి ఏమనుకుంటారు అని మందలించగా ఈ విషయాన్ని మనసులో పెట్టుకొని అదే రోజు రాత్రి అందాజా 11:30 నిమిషాలకు ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి మంచంలో పడుకుని వాంతులు చేసుకుంటుండగా గమనించి సుల్తానాబాద్లోని ప్రభుత్వాసుపత్రికి తీసుకొని వెళ్లి ప్రథమ చికిత్స చేయించి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ ఉదయం 5:30 మూడు నిమిషాలకు చనిపోయినడని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపినారు

## సింగరేణి ఆర్జీ 3 జీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకుడు వెంకన్న

రామగిరి, ప్రభాతవార్త:



రామగుండం ఆర్జీ 3 జీఎం సుంకర మధుసూదన్‌ను ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకన్న బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన జీఎంగా మధుసూదన్ విధులలో చేరగా, వెంకన్న మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట కాంట్రాక్టర్ కవర్తి అభిలాష్, మురళీ ఉన్నారు.

## నూతన ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల గ్రామ పంచాయతీ కార్యాలయం బుధవారం రోజున ఇటీవల ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను మండల కేంద్రంలోని ఐదు గ్రామ సంఘాలకు చెందిన వివోఏలు, విఓ పాలకవర్గ సభ్యులు కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. కోనాపూర్, నర్సింహులపల్లి, అప్పారావుపేట, రామకిష్టాపూర్, తిర్మలాపూర్, గౌరపూర్, రాంసాగర్, చింతలపల్లి గ్రామాల పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొని చీరల పంపిణీ పొందారు.గ్రామాభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎపియం మల్లేశం, మండల సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, సీసీ వీరకుమార్, మరియా, కమల, స్వరూప, మంగ, పంచాయతీ సెక్రెటరీ వంశీ, విఓఏలు, విఓ అధ్యక్షులు, సంఘ సభ్యులు హాజరైనారు.

## జగిత్యాల ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని సన్మానించిన లయన్స్ క్లబ్ బాధ్యులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

నూతనంగా ఎన్నికైన టియూడబ్ల్యూజె (ఐజెయూ) అనుబంధ జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను లయన్స్ క్లబ్ సంఘ బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో కార్యవర్గ సభ్యులందరికి ఆ సంఘ బాధ్యులు శుభాకాంక్షలు తెలిపి కండువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కదార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శి గాజుల మహేష్, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతి కుమార్, సామ మహేష్, వాసం రఘు కుమార్,కట్కూరి సంతోష్, ఎండి సాబేర్ అలీ లు పాల్గొన్నారు.

## ధనుర్మాస సందర్భంగా ప్రత్యేక పూజలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత మదన వేణుగోపాల స్వామి వారి ఆలయంలో శ్రీ ధనుర్మాస ఉత్సవ సందర్భంగా లోక కళ్యాణ అర్థమై భగవత్ భాగవత ఆచార్య అనుగ్రహ ప్రాప్తికై, బుధవారం ఏడవ రోజు నవాహినిక, ఏకకుండాత్మక, శ్రీ లక్ష్మీ నారాయణ ఇష్టి హోమం, జరిగింది. పూర్ణాహుతితో ఈనాటి కార్యక్రమం ముగిసిందని 9 వ తారీకు దాకా ఈ కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు చిన్నస్వామి తెలిపారు. హవనం, వైభవోపేతంగా అర్చక బృందం జరిపారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ నాటి కార్యక్రమంలో అర్చకులు నంబి నర్సింహా చార్యులు, ( చిన్న స్వామి ) నంబి విష్ణువర్ధనాచార్యులు, సూరజ్ శర్మ, అజయ్ శర్మ,రాధాకృష్ణ శర్మ, శ్రీరంగ వైభవ్, విష్ణు చరణ్, నవీన్ శర్మ, రాఘవ శర్మ, అజిత్ కుమార్ శర్మ, ,సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం,భక్తులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు భరోసా కల్పించడమే బిఆర్ఎస్ లక్ష్యం

## ఆటో డ్రైవర్లకు ఆరోగ్య హెల్త్ కార్డుల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

నష్టపోయిన ఆటో డ్రైవర్లకు ఆత్మీయ భరోసా కల్పించడమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమని జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య అన్నారు. మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పాప గారి వెంకట్ స్వామి గౌడ్ అధ్యక్షతన బుధవారము గంభీరావుపేట మండల కేంద్రంలో మండల స్థాయి ఆటో డ్రైవర్లకు ఆత్మీయ భరోసా కింద చల్మెడ ఆరోగ్య మరియు ఇన్సూరెన్స్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్ కుటుంబాలకు ప్రభుత్వము ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయకుండా వారిని వీధిన పడేసిందని ఆరోపించారు. కెసిఆర్ ప్రభుత్వ హాయంలో ఆటోలకు చెల్లించాల్సిన టాక్సీలను రద్దు చేసినట్లు గుర్తు చేశారు. ఉపాధి రంగంలో అత్యంత ఏమైనా బతుకులు వెలదీస్తుంది ఆటో డ్రైవర్ లేనని స్పష్టం చేశారు. ఆటో డ్రైవర్లను ప్రభుత్వపరంగా అన్ని రంగాల్లో ఆదుకొని వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలు నివారించి ఆటో డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా వారి వారి గమ్యాలకు చేర్చాలని కోరారు. మండల వ్యాప్తంగా ఉన్న ఆటో



డ్రైవర్లకు ఆరోగ్య ఇన్సూరెన్స్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు నాగపురి బుచ్చెల్లి బాలరాజ్ గౌడ్, సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు, ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, జిల్లా కార్మిక, ఆటో యూనియన్ సంఘ అధ్యక్షులు రామ్మోహన్, శ్రీనివాస్, మండల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఇబాదులా ఖాన్, వార్డు సభ్యురాలు పిట్ల శ్రీమతి, బిఆర్ఎస్ నాయకులు పెద్దవేని వెంకటి, రాజు, చెవుల మల్లేశం, లింగం యాదవ్, వహీద్, బాబు, అహ్మద్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుల సమక్షంలో మండల కేంద్రానికి చెందిన పలువురు యాదవులు పార్టీలో చేరారు. చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీకి ఆహ్వానించారు.




# రాష్ట్రపతి నిలయం సందర్శన



గంభీరావుపేట, ప్రభాతవార్త

:గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లైఫ్ సైన్స్ విద్యార్థిని విద్యార్థులు బుధవారము సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ప్రోత్సాహంతో వృక్ష, జంతు, రసాయనిక శాస్త్ర విభాగ అధ్యాపకుల ఆధ్వర్యంలో విద్యార్థులు రాష్ట్రపతి నిలయానికి వెళ్లారు. సందర్శనలో భాగంగా ఏకో బజార్, ఆధునిక వ్యవసాయ, పద్ధతుల పరిచయం, నర్సరీ స్టాల్స్, వర్క్ షాప్ ఏరియా, పట్టుపురుగుల పెంపకం మరియు తేనెటీగల పెంపక విధానము, గడ్డి మొక్కలు, ఔషధ మొక్కల నుండి నూనె తయారు చేసే విధానమును ప్రత్యక్షంగా వీక్షించారు. ఆర్గానిక్ వెజిటేబుల్స్, నేచురల్ డైస్, మరియు ఫెస్టిసైడ్స్ ప్రదర్శన ద్వారా తెలుసుకున్నారు.కార్యక్రమంలో రసాయన శాస్త్ర అధ్యాపకురాలు అసిస్టెంట్ ప్రొఫెసర్ వాణి, జంతు, వృక్ష శాస్త్ర అధ్యాపకులు బిక్షమయ్య, సుచరణ్ లతోపాటు లైఫ్ సైన్స్ ప్రథమ, ద్వితీయ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్రపతి నిలయ సందర్శనతో ఆధునిక పద్ధతుల పై విద్యార్థులు అవగాహన పొంది జ్ఞానాన్ని సమకూర్చుకున్నారు.

# చిల్డ్రన్ హోం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి



.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.చిల్డ్రన్ హోం భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లి పరిధిలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఆద్వర్యంలో నిర్మిస్తున్న చిల్డ్రన్ హోం నిర్మాణ పనులను ఇంచార్జి కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ ప్లాన్, పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల్లో వేగం పెంచాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. త్యాగరాజస్వామి ఆరాధన ఉత్సవాలకు తీసుకువెళ్ళండి..తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని ప్రభుత్వ వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులను వేములవాడలో నిర్వహించనున్న త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలకు తీసుకువెళ్లాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ మ్రరాజంకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని ప్రభుత్వ వృద్ధుల ఆశ్రమాన్ని ఇంచార్జి కలెక్టర్ బుధవారం సందర్శించారు. ముందుగా ఆవరణ, వసతి గదులు, వంట గది, సామగ్రి పరిశీలించారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రతి రోజూ టిఫిన్, భోజనం, ఆరోగ్య అంశాలపై వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఎందరు వృద్ధులు ఆశ్రయం పొందుతున్నారో ఆరా తీసారు. 37 మంది ఉన్నారని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి జిల్లా సంక్షేమ అధికారి తీసుకువెళ్లారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వృద్ధుల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వైద్య శాఖ వద్ద ఉన్న పాలియేటీవ్ కేర్ వాహన సేవలు వృద్ధుల కోసం వినియోగించాలని సూచించారు. వృద్ధులను విహార యాత్రలకు తీసుకువెళ్లాలని పేర్కొన్నారు.ఈ పరిశీలనలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ మ్రరాజం తదితరులు పాల్గొన్నారు..

# బిఆర్ఎస్ నేత మిరాల భాస్కర్ యాదవ్ బర్త్డే వేడుకలు

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ.. పాఠశాల అభివృద్ధికి రూ.10,000 విరాళం.



.తంగళ్ళపల్లి,ప్రభాత వార్త..

తంగళ్ళపల్లి మండలం గోపాలరావుపల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నేత, జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.బర్త్డే పేరిట వృథా ఖర్చులు చేయకుండా పాఠశాల అభివృద్ధికి సాయం అందించాలనే ఉద్దేశంతో తన జన్మదిన సందర్భంగా పాఠశాల అభివృద్ధికి రూ.10,000 విరాళంగా అందజేయనున్నట్లు భాస్కర్ యాదవ్ ప్రకటించారు. విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా విద్యా రంగానికి చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.పాఠశాల అభివృద్ధికి నిరంతరం సహకారం అందిస్తున్న భాస్కర్ యాదవ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రిలోగా జంక్షన్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## సిరిసిల్ల టౌన్, ఫోటో నెంబర్ ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌రగుడు జంక్షన్ అభివృద్ధి పనుల పరిశీలన



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు జంక్షన్ అభివృద్ధి పనులు నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రూ. 3 కోట్ల 10 లక్షలతో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు జంక్షన్ అభివృద్ధి పనులు కొనసాగుతుండగా, ఇంచార్జి కలెక్టర్ బుధవారం పరిశీలించారు. జంక్షన్ సుందరీకరణ, గ్రీనరీ, డివైడర్ల ఏర్పాటు, విద్యుత్ దీపాలు, హైమాస్ట్ లైట్ల పనులు కొనసాగిస్తున్నారు. ఆయా పనులను ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని, రానున్న శివరాత్రి వేడుకలకు సిద్ధం చేసి అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ డీవైఈఈ వాణి, ఏఈ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు

## ఇప్పటిదాకా 12 వేల మెట్రిక్ టన్నులు పంపిణీ చేసాము

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



జిల్లాకు అవసరమైన సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, కొరత లేదని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 2వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాకి 21 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటి దాకా 12 వేల మెట్రిక్ టన్నులు రైతులకు పంపిణీ చేశామని తెలిపారు. మరో రెండు వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని వెల్లడించారు. యూరియా సరఫరా కూడా క్రమం తప్పకుండా అందుతుందని స్పష్టం చేశారు . యూరియా పంపిణీపై సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు.కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎవరైనా యూరియా సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించాలని రైతులను ఇంచార్జి కలెక్టర్ కోరారు. కొందరు సోషల్, ఇతర మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దని సూచించారు. పంటల సాగుకు అనుగుణంగా ఎరువులు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.

# నాగోబా దేవతలకు మెశ్రం వంశస్తుల గంగాజల సేకరణ

**⦿గంగాజల సేకరణకు వచ్చిన గిరిజనులకు ఆహార సౌకర్యాల ఏర్పాట్లు చేసిన చిత్రవేణి గూడెం గ్రామ సర్పంచ్ మారుతి**

బీర్ పూర్ ప్రభాత వార్త.







జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని కమ్మునూరు గోదావరి తీరంలో నాగోబా దేవతలకు ఆదిశేషునికి గంగాజల శుద్ధి కోసం జల సేకరణ కు మేస్రం వంశస్థులు కాలినడకన తరలివచ్చారు. వివరాల్లోకి వెళితే మంచిర్యాల జిల్లా కేస్లాపూర్ లో అత్యంత వైభవంగా జరిగే అతిపెద్ద గిరిజన జాతర నాగోబా జాతర అక్కడ నాగోబా దేవతలకు గంగాజలం కోసం ప్రతి సంవత్సరం కలమడుగు, కమ్మనూరు గోదావరి తీరంలోని అత్తమడుగులో పూజలు నిర్వహించి గంగా జల సేకరణ చేస్తారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా గంగాజల సేకరణ కోసం పెద్ద సంఖ్యలో మెస్రం వంశస్థులు పూర్తిగా తెల్లటి వస్త్రాలను ధరించి ఒకరి అడుగులో ఒకరు వేసుకుంటూ నాగశేషుడి అవతారంలో పాము మాదిరి వంకలు వంకల నడకలో గోదావరి జల సేకరణ కోసం తరలివచ్చారు. గోదావరి అత్తమడుగులో అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి జల సేకరణ చేసారు. గత నెల 30 వ తారీఖున కేస్లాపూర్ లో జల సేకరణ కోసం ప్రారంభమైన కాలినడక వారం రోజుల పాటు సాగి బుధవారం రోజు అత్తమడుగు చేరుకున్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో కలశాలలో సేకరించిన జలాన్ని తీసుకొని మళ్లీ కేస్లాపూర్ కు బుధవారం రోజున తిరుగు ప్రయాణమయ్యారు. ఈ ప్రయాణం దాదాపుగా వారం రోజులపాటు సాగుతుందని వారు తెలిపారు. ఈనెల 14 వరకు కేస్లాపూర్ చేరుకొని 18 వ తేది నాగోబా దేవతలకు ఆదిశేషుడికి మహా పూజ నిర్వహించిన తర్వాత గంగజలాభిషేకం చేసి జాతర మూడు రోజులపాటు జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో అతిపెద్ద గిరిజన జాతరకు ఇతర రాష్ట్రాల నుండి మెస్రం వంశస్థులు అంతా తరలివచ్చి పూజలు నిర్వహిస్తారని తెలిపారు. అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీర్పూర్ మండలం చిత్రవేణి గూడెం గ్రామ సర్పంచ్ చిక్రం మారుతి దగ్గరుండి అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. గంగజల సేకరణ కోసం వచ్చిన మెస్రం వంశస్తులకు ఆహారపు ఏర్పాట్లు వారికి పూజకు కావలసిన సౌకర్యాలు అన్ని దగ్గరుండి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మారుతి మాట్లాడుతూ నాగోబా జాతర అతిపెద్ద గిరిజన జాతర అని ఆదిశేషుని జలాభిషేకం లో భాగస్వామ్యం కావడం దేవుడిచ్చిన అదృష్టం అని గిరిజన వంశస్తులకు తన తోటి సహోదరులకు ఈ విధంగా సహాయం అందించడం దేవుడు తనకు ఇచ్చిన గొప్ప అవకాశంగా భావించినట్టు తెలిపాడు. తను కూడా ఒక గిరిజనుడిగా తన సాటి సోదరులకు సహాయపడటం తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద గిరిజన జాతర ఏర్పాట్లలో భాగస్వామ్యం అయ్యానని సంతోషంతో తెలిపారు.

## ధనుర్మాస సందర్భంగా సాముహిక కుంకుమార్చన

జగిత్యాల అర్బన్ వార్త:



జిల్లా కేంద్రం ఎడ్లంగడి విద్యానగర్లోని శ్రీ సీతారామాంజనేయ దేవాలయానికి ధనుర్మాస పర్యటనలో భాగంగా ఈరోజు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి వేంచేసిన సందర్భం పురస్కరించుకొని వారి ముఖ మాతలు, సుహాసినిలచే, సాముహిక కుంకుమార్చన, నిర్వహించారు. మాతలు, భక్తులందరికీ స్వామివారు మంగళ శాసనాలు అందించారు. ఈనాటి కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ రంజిత్ కుమార్ ఆచార్య, వికాస తరంగిణి ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాధ్యులు గౌతమ్ రావు, జలంధర్ రావు, పొట్లపల్లి జమున, వినీత, రమాదేవి దేవాలయ ఈవో ఎస్. సురేందర్, వికాస తరంగిణి సభ్యులు, వికాస తరంగిణి జగిత్యాల బాధ్యులు పాంపట్టి రవీందర్, వికాస తరంగిణి సభ్యులు అయిన తవుటు రామచంద్రం, భక్తులు, మాతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న యువత

**అనాధ పిల్లలకు అండగా క్రేజీ బాయ్స్ యూత్**

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామానికి చెందిన చిన్నారులు ఇటీవల తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన వారికి అనంతారం గ్రామక్రేజీ బాయ్స్ యూత్ సభ్యులు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు ఆ ముగ్గురు పిల్లలకు తక్షణ అవసరాల నిమిత్తం40 కేజీల బియ్యంపంపిణీ చేశారు. పిల్లల పేరి!!ట8,000 రూపాయలను బ్యాంకులో ఫిక్స్డ్ డిపాజిట్ చేస్తున్నట్లు ప్రకటించారు. కల్లెడ మాజీ ఎంపీటీసీ పరశురామ్ పిల్లలకు మూడు రోజుల్లో బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆపదలో ఉన్న చిన్నారులకు భరోసానిస్తూ, భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారం అందిస్తామని అనంతారం యువత ముందుకు రావడం గర్వకారణం. ఇలాంటి యువత మిగతా వారికి కూడా స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో అనంతారం గ్రామ క్రేజీ బాయ్స్ యూత్ అధ్యక్షుడు సుభాన్, కల్లెడ మాజీ ఎంపీటీసీ పరశురామ్, సభ్యులు నవీన్, వంశీ శ్రీనివాస్, రాకేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి నుండి దైవత్వాన్ని పెంపొందించాలి

**దేవనాథ జీయర్ స్వామీజీ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



చిన్ననాటి నుండే విద్యార్థులకు దైవత్వాన్ని పెంపొందించాలని, భగవద్గీత నిజమైన విద్యకు పునాదిలాంటిదని, దీన్ని ప్రతి ఒక్కరు పటించాలని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాత రామానూజ జీయర్ స్వామీజీ హిందూ సమాజానికి సూచించారు. జగిత్యాల పట్టణంలోని సిద్ధార్థ విద్యాసంస్థ ఆధ్వర్యంలో మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో సూర్య గ్లోబల్ స్కూల్, జ్యోతి హై స్కూల్, మానస హై స్కూల్ విద్యార్థుల భవిష్యత్తును దిశానిర్దేశం చేసే ఉద్దేశంతో పదవ తరగతి విద్యార్థులకోసం"ఎగ్జామ్ ఛాలెంజెస్- మోటివేషనల్ సెషన్ " అనే ప్రేరణాత్మక కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామీజీ పాల్గొని విద్యార్థులకు అమూల్యమైన సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా జీయర్ స్వామీజీ ప్రవచనం చేస్తూ పిల్లలకు భారతీయ సంస్కృతి, సంప్రదాయ విలువలు తప్పనిసరిగా నేర్పాలని అన్నారు. విద్యకు ఎప్పటికీ ఫుల్ స్టాప్ ఉండదని, ప్రతి వ్యక్తి జీవితాంతం విద్యార్థిగానే ఉండాలని స్పష్టం చేశారు. నేటి విద్యా విధానం కేవలం డబ్బు సంపాదించి సెటిల్ అవ్వడానికే పరిమితం అయిపోతోందని, విద్య అసలు ఉద్దేశం అది కాదని హితవు పలికారు. ప్రజ్ఞా వికాస్ కో ఆర్డినేటర్ ట్రస్మా జిల్లా అధ్య క్షులు యాదగిరి శేఖర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించబడటం గర్వకారణమని పాఠశాల నిర్వాహకులు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, రజిత రావు, మోనిక రావు, సుమన్ రావు అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని అత్యంత ఆసక్తితో వీక్షించి, జీయర్ స్వామీజీ ప్రసంగానికి మంత్రముగ్ధులయ్యారు.

# జగిత్యాల వార్త



## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:




తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ని శ్రీ గాయత్రీ అనాథ వృద్ధాశ్రమంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ సంక్రాంతి పర్వదినం విశిష్టతను తెలిపి, వయో వృద్ధుల చట్టం పై అవగాహన కల్పించారు. అనంతరం ఆశ్రమము లోని వృద్ధులందరికీ దుప్పట్లు, పండ్లు, పలహారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము, కోశాధికారి వెల్ముల ప్రకాశ్ రావు, నాయిని సంజీవ రావు, కొయ్యడ సత్యన్నారాయణ, ఎమ్.డి.యాకూబ్, పి.సి.హన్మంత రెడ్డి, ఆశ్రమ నిర్వహకులు కప్పల చంద్రమోళి, కేర్ టెకర్ రోహిణి, సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 69వ స్ జీఫ్ రాష్ట్ర స్థాయి యు 17 హాకీ పోటీలకు జ్యోతి విద్యార్థులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త




జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ చెందిన మేన్నేని సహస్ర 9వ తరగతి, కర్నె శ్రీనిధి 10వ తరగతివిద్యార్థులు నవంబర్ 3 వ తేదీన హుజురాబాద్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన స్ జి ఫ్ జోనల్ స్థాయి హాకీ పోటీలలో ప్రతిభ కనబరిచి జనవరి 08 నుండి 10వ తేదీలలో వనపర్తి లోని జడ్పీఎస్ వనపర్తి హాకీ గ్రౌండ్ లో జరిగే 69 వ రాష్ట్ర స్థాయి స్ జి ఫ్ హాకీ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు విద్యార్థిలను అభినందించి రాష్ట్ర స్థాయి లో ఉత్తమ ప్రతిభ కనబరిచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మోనిక రావు, అజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌కు పిఆర్‌టియు టీఎస్ డైరీ అందజేత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



2026 సంవత్సరం పి ఆర్ టి యు టి ఎస్ డైరీని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్‌కు, జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత, జిల్లా విద్యాధి కారి రాము, జిల్లా కోశాధికారి సోఫియా, మరియు డిసిఇబి కార్యదర్శి మురళీ మనోహర్ చారికి అందజేసిన పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమ ర్నాథ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జమున గోవ ర్ధన్ ప్రసాద్ శ్రీనివాసరెడ్డి జిల్లా అసోసియేట్ అధ్యక్షలు మల్లారెడ్డి వేణు గోపాలరావు రాష్ట్ర కార్యదర్శులు చందన ప్రభాకర్ అనూజ జిల్లా బాధ్యులు శ్రీదేవి మండల బాధ్యులు విద్యాదేవి పద్మ విజయ్ హరీష్ డివి చారి తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ వార్త

## ప్రభుత్వ భూమి ఆక్రమణ పై తహసీల్దార్ విచారణ...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెం పల్లి ప్రభుత్వ భూమి ఆక్రమణ పై రెవిన్యూ అధికారులు స్పందించారు.. గ్రామం లో సర్వే నెంబర్



6 లో కొంత భూమి ఆక్రమణ కు గురైయిందని స్థానిక సర్పంచ్ పొన్నం సునీత అనిల్ ఇటీవల తహసీల్దార్ కి ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే...జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తిమ్మాపూర్ తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి మోకా విచారణ చేశారు...వెంటనే భూమి కొలిచి హద్దులు ఏర్పాటు చేయాలని సర్వేయర్, ఆర్ ఐ ని ఆదేశించారు... విచారణ పూర్తి అయ్యే వరకు భూమి ని ఆనుకుని ఉన్న వారు ఎలాంటి కట్టడాలు చేపట్టవద్దని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నరూ

## ఊరి మధ్యలో వైన్ షాప్ తొలగింపుకు తీర్మాణం

## సర్పంచ్ ఆకవరం భవాని

**చిగురుమామిడి,ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం రోజున సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ అధ్యక్షతన పాలకవర్గం సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించి, పలు అభివృద్ధి పనులకు తీర్మాణం చేశారు. ఇట్టి సమావేశంలో గ్రామ



పరిధిలో ఉన్న వైన్ షాపులు ఊరు మధ్యలో ఉన్నందున వాహనదారులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బంది ఉన్నందున అట్టి వైన్ షాప్ ను ఊరి చివరకు మార్చుట, గ్రామంలో ఉన్న బెల్ట్ షాపులు అన్నింటిని మూసి వేయుట గురించి, గ్రామంలో ఉన్న వాటర్ హ్యాండ్ పంప్స్ (బోరింగ్) రిపేర్ చేయుట, వైకుంఠ రథం, ఫ్రీజర్ (దాతల ద్వారా) కొనుగోలు చేయుట, గ్రామంలో ఎవరైనా చనిపోతే చనిపోయిన రోజు మాత్రమే గ్రామపంచాయతీకి రూపాయలు 516చెల్లించిన వారికి వాటర్ ట్యాంకర్ పెట్టుట, గ్రామంలో ఉన్న ఇనుప స్తంభాలను తొలగించి సిమెంట్ ఫోల్స్ వేయుటకు సంబంధిత శాఖ వారికి తెలుపుట, గ్రామంలో పనిచేయుచున్న ఎంపీడబ్ల్యు వర్కర్స్ కు నూతనంగా రెండు జతల బట్టలు, సానిటేషన్ మెటీరియల్ ఇచ్చుట, గ్రామంలో నూతనంగా నాలుగు వీవో బిల్డింగులు నిర్మాణం చేపట్టుట, ఊర చెరువుకు మెట్ల నిర్మాణము చేయుట, ఓపెన్ జిమ్ వాకింగ్ ట్రాక్ నిర్మించుట, గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న స్కూల్ కాంపౌండ్ వద్ద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించుటకు సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గం అందరూ ఏకగ్రీవంగా తీర్మానించిన్నట్లు సర్పంచ్ భవాని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కే రమేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడిలో 'విశ్వ హిందీ దివస్' వేడుకలు

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండల కేంద్రంలో 'ప్రపంచ హిందీ దినోత్సవం 2026' సందర్భంగా వేడుకలు బుధవారం రోజున పండగ వాతావరణంలా జరిగాయి. హిందీ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో చిగురుమామిడి, గన్నేరువరం, తిమ్మాపూర్ మండలాల స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలోనే మొదటిసారిగా చేపట్టబడటం విశేషం. ఈ విశిష్ట వేడుకలకు జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు ఆంజనేయులు, శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి పోటీలు ఎంతో అవసరమని



పేర్కొన్నారు. హిందీ భాష కేవలం ఒక సబ్జెక్టు మాత్రమే కాదని, అది జాతీయ సమైక్యతకు చిహ్నమని, విద్యార్థులు చిన్నతనం నుండే హిందీపై పట్టు సాధిస్తే భవిష్యత్తులో జాతీయ స్థాయి ఉద్యోగ అవకాశాలను సులభంగా అందిపుచ్చుకోవచ్చని వారు దిశానిర్దేశం చేశారు.కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ప్రదర్శించిన టీ ఎల్ ఎం (బోధనా సామగ్రి) ఎగ్జిబిషన్ అధికారులను విశేషంగా ఆకట్టుకుంది. తక్కువ ఖర్చుతో కూడిన ఆకర్షణీయమైన బోధనా పరికరాల ద్వారా విద్యార్థులకు క్లిష్టమైన వ్యాకరణ అంశాలను సులభంగా అర్థమయ్యేలా చెప్పవచ్చని, ఈ వినూత్న శైలి ఇతర ఉపాధ్యాయులకు కూడా ఆదర్శమని అధికారులు ప్రశంసించారు.హిందీ టీచర్స్ ఫోరం తెలంగాణ కన్వీనర్ షరీఫ్ అహ్మద్ మాట్లాడుతూ, హిందీ భాషా పరిరక్షణ ప్రచారమే తమ ఫోరం లక్ష్యమని, జిల్లా విద్యార్థులను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడమే తమ ధ్యేయమని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. అనంతరం విజేతలకు సెక్టోరియల్ అధికారులు ఆంజనేయులు చేతుల మీదుగా బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఫోరం ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వి. పావని, చిగురుమామిడి ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మహ్మద్ ఇర్షాద్, హిందీ టీచర్ ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ షరీఫ్ అహ్మద్, రాష్ట్ర కోకన్వీనర్ బి. విష్ణు కుమార్, జిల్లా కన్వీనర్ టి. హరి ప్రసాద్, జిల్లా కో కన్వీనర్ వి. చంద్రశేఖర్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సమ్మక్క - సారలమ్మ జాతర ఏర్పాట్లకు శ్రీకారం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండల కేంద్రంలో త్వరలో జరగనున్న ప్రసిద్ధ సమ్మక్క - సారలమ్మ జాతర నిర్వహణ పనులకు శుక్రవారం శుభారంభం జరిగింది. మండల కేంద్రంలోని సమ్మక్క - సారలమ్మ గద్దెల వద్ద పసుపు - కుంకుమ వేసి, కొబ్బరికాయలు కొట్టి జాతర ఏర్పాట్లను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతర నిర్వహణ కమిటీ నేతలు మాట్లాడుతూ... భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపడతామని తెలిపారు. శాంతిభద్రతలు, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, రవాణా తదితర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. జాతరను విజయవంతం చేయడానికి గ్రామస్తులు, భక్తులు సహకరించాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జాతర చైర్మన్ చేరాల రోహిత్, సర్పంచ్ పబ్బు సతీష్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, జాతర ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం హాజరయ్యారు.

## ఆత్మరక్షణకు కరాటే.. తిమ్మాపూర్ సీ ఐ సదన్ కుమార్

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

ఆత్మ రక్షణ కు విద్యార్థులు కరాటే నేర్చుకోవాలని తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. సదన్ కుమార్ అన్నారు. ఒకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలం ఎల్ ఎం డి కాలనీ సెయింట్ ఆంథోనీ




హై స్కూల్ లో నిర్వహించిన కరాటే బెల్టు, ప్రశంసా పత్రాల అందజేత కార్యక్రమంలో ఎల్ ఎం డి సర్కిల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్ ముఖ్య అతిథిగా హజరై మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు ఆత్మ రక్షణ కు కరాటే నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. కరాటే ఎక్సామినర్ కె వసంతకుమార్ ఆధ్వర్యంలో సెయింట్ ఆంథోనీ పాఠశాల ఆవరణలో వంద మంది విద్యార్థులకు బెల్టులను తిమ్మాపూర్ సీ. ఐ గడ్డం సదన్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ప్రిన్సిపాల్ రంజిత్ కుమార్ పది సంవత్సరాలనుండి విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణ ఇప్పించటం అభినందనీయం అన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల అమ్మాయి లకి ఆత్మ రక్షణ కి దోహదపడుతుంది అని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ బుర్ర మానస ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు, ఇన్స్ట్రక్టర్స్ శరత్,నికిల్,విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు..

## డా. కవ్వంపల్లి ని సత్కరించిన కాంగ్రెస్ నేతలు..

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ విభాగం చైర్‌పర్సన్‌గా నియామకమైన మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తిమ్మాపూర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీగిరి రంగారావుతోపాటు మెదక్ జిల్లాకు చెందిన యువ నాయకుడు రఘువర్ధన్ రెడ్డి బుధవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఎస్సీ విభాగం చైర్ పర్సన్ గా నియమించడం ద్వారా ఏఐసీసీ డాక్టర్ కవ్వంపల్లికి సముచిత గౌరవం కల్పించిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.సీఎం సహా మంత్రులను కలిసిన కవ్వంపల్లికాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం తెలంగాణ రాష్ట్ర చైర్ పర్సన్ గా నియమితులైన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ,రాష్ట్ర శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణాశాఖామాత్యులు పొన్నం ప్రభాకర్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన గౌరవ ఏఐసీసీ నాయకత్వానికి, అందుకు సహకరించిన మంత్రులు, ఎమ్మెల్యేలకు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.



## జూనియర్ కళాశాల లో నాణాలు, స్టాంపుల ప్రదర్శన

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

ప్రభుత్వ జూనియర్ కళాశాల చిగురుమామిడిలో 122 దేశాలకు సంబందించిన వివిధ సంవత్సరాలకు సంబందించిన పలు నాణాల ప్రదర్శన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఇందులో 122 దేశాల కరెన్సీ, నాణాలు, 100 దేశాల స్టాంపులతో బాటు అరుదైన పుస్తకాలను రిటైర్డ్ లైబ్రేరియన్ మనోహర్ రావు చేత కళాశాల ప్రిన్సిపల్ శశిధర్ శర్మ, ఆధ్యాపక బృందం ఆధ్వర్యంలోప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనను చిగురమామిడి కళాశాల విద్యార్థులు, గన్నేరువరం తిమ్మాపూర్ లోని 6 నుండి 10వ తరగతి విద్యార్థులు తిలకించారు. ఇలాంటి ప్రదర్శనను తామెప్పుడూ చూడలేదని ఆనందం వ్యక్తం చేశారు. తరువాత తొమ్మిది పది



తరగతుల విద్యార్థులకు మోటివేషనల్ కార్యక్రమం ఏర్పాటు చేసి కళాశాల ప్రత్యేకతలను వివరించారు. కళాశాలలోని ల్యాబ్స్, స్పోర్ట్స్ రూమ్ కాలేజీ థియేటర్ రూమ్ ను వీక్షించారు. ఈ కార్య క్రమంలో విద్యాధికారి వి పావని, చిగురుమామిడి స్కూల్ ప్రధానో పాధ్యాయులు హర్షద్ మహమ్మద్, ఇందుర్తి స్కూల్ హెచ్ఎం జయప్రద, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## మండల పాఠశాలల్లో జిల్లా అకాడమిక్ ప్యానెల్ తనిఖీలు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*
కరీంనగర్ జిల్లా అకాడమిక్ ప్యానెల్ తనిఖీ బృందం బుధవారం హుజురాబాద్ మండలంలోని బోర్నపల్లి, కేసీ క్యాంప్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించింది. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఈ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా కమిటీ సభ్యులు పాఠశాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఉపాధ్యాయ, విద్యార్థుల హాజరు రిజిస్టర్లు, అకాడమిక్ డైరీలను తనిఖీ



చేశారు. తొలిమెట్టు (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన బేస్ లైన్, మిడ్ లైన్ టెస్టులతో పాటు ఫార్మేటివ్ అసెస్మెంట్ (1, 2, 3) ఫలితాలను సమీక్షించారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన నాణ్యతను, మెనూ అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులకు వెళ్లిన అధికారులు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను స్వయంగా పరీక్షించారు. తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో చదవడం, రాయడం వంటి నైపుణ్యాలను.. గణితంలో కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగహారాలపై విద్యార్థుల పట్టును గమనించారు. విద్యార్థుల వర్క్ బుక్స్‌ను పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. రాబోయే ఎఫ్ఎల్ఎస్ టెస్ట్ కోసం 3వ తరగతి విద్యార్థులను వంద శాతం సిద్ధం చేయాలని, విద్యా ప్రమాణాల విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ ప్యానెల్ సభ్యులు దాసరి శ్రీధర్, యాళ్లం కొండల్ రెడ్డి, తాళ్ల తిరుపతి, ప్రధానోపాధ్యాయులు పరిమళ, శోభారాణి, ఉపాధ్యాయులు సునీత, తిరుపతి, మహేష్ కుమార్, సిఆర్పీ రవిబాబు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి ట్రాఫిక్ నియమాలు తెలియాలి

### -- ఎంవిఐ కంచి వేణు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*
ట్రాఫిక్ నియమాలు తెలుసుకుని వాటిని ప్రతి వాహనదారుడు విధిగా పాటించిన నాడే ప్రమాదాలను నివారించవచ్చునని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. బుధవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని కరీంనగర్ - వరంగల్ ప్రధాన రహదారి పై వాహనాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం వారికి రోడ్డు భద్రత లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని అన్నారు. ఈ విషయాలను ప్రతి వాహనదారులు గమనించాలని సూచించారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని, రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని కోరారు. ఈ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరిలో ప్రయాణికులను గమ్య స్థానాలకు చేరవేసే ఆటోలు, జీపులు, ఇతర ప్రైవేటు రవాణా వాహనాలు పరిమితికి మించి తీసుకెళ్లకూడదని తెలిపారు. ప్రమాదాలను అరికట్టడం, వాహనాలు నడపడం, అతివేగం వల్ల దుష్పరిణామాలు, ఆ తర్వాత ఆ కుటుంబం పరిస్థితి ఎలా ఉంటుందనే అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు నిరంతరం వాహన తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. తాగి వాహనాలు నడిపే వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నామని, ఇంకా పర్యవేక్షణ పెంచి ప్రమాదాలు తగ్గించేందకు ప్రయత్నిస్తామని తెలిపారు. రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకునేందుకు అవకాశం ఉండదన్నారు. హెల్మెట్ ధరించండి, సీట్ బెల్ట్ పెట్టుకోండి, మొబైల్ ఫోన్ వాడకండి, తాగి నడపకండి అన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించండి, సంకేతాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది, ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్, డ్రైవర్స్ పాల్గొన్నారు.



## బస్టాండ్ కూడలీలలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సర్పంచ్ సహకరించాలి

*వీణవంక, ప్రభాత వార్త:*
వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామ బస్టాండ్ కూడలీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు గ్రామ సర్పంచ్ శ్రీరామోజు చంద్రమౌళి సహకరించాలని ఆ గ్రామ దళితులు డిమాండ్ చేశారు. బుధవారం మామిడాలపల్లి గ్రామంలో దళిత సంఘ నాయకులు బస్టాండ్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా



విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... గ్రామానికి చెందిన సర్పంచ్ చంద్రమౌళి ఎలాంటి తీర్మానాలు లేకుండా, అదే విధంగా బస్టాండ్ సెంటర్ లో 2007 సంవత్సరంలో అదే విధంగా ఇప్పటి వరకు జరిగిన మూడు దఫాలుగా ఉన్న సర్పంచులు చేసిన తీర్మానం మామిడాలపల్లి గ్రామ బస్టాండ్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. గ్రామ సర్పంచ్ చంద్రమౌళి ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఎటువంటి తీర్మానం చేయకుండానే బస్టాండ్ సెంటర్ లో గుంత తవ్వి చత్రపతి శివాజీ విగ్రహం పెడతామని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. అంబేద్కర్ విగ్రహం పెట్టే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. కాగా రహదారికి అడ్డంకులు లేకుండా అంబేద్కర్ విగ్రహం నిర్మించుకోవడానికి ఏర్పాటు చేసిన గద్దెను సైతం కూల్చివేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దరిపెల్లి పోచయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దరిపల్లి సురేష్, వార్డ్ సభ్యులు గుండెటి మౌనిక సుధాకర్, గుండేడి నర్సయ్య, దరిపెల్లి మధు, మంతెన లక్ష్మినారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్లపల్లి తిరుమలేష్, మహేష్, రవీందర్, శ్రీనివాస్, సుధాకర్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన యువనేత మద్దుల

*వీణవంక, ప్రభాత వార్త:*
యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్ సొంతగూటికి చేరారు. బుధవారం ఆయన హుజురాబాద్ లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమక్షంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాషాయ పార్టీలో చేరారు. ప్రశాంత్ కు కేంద్రమంత్రి బండి సంజయ్ స్వయంగా పార్టీలోకి ఆహ్వానించారు. కృష్ణారెడ్డి బిజెపి కండువా



కప్పి యువ నాయకుడు ప్రశాంత్ ను పార్టీలోకి ఆహ్వానించారు. ప్రశాంత్ గతంలో బిజెపిలో క్రియాశీలకంగా పని చేసిన సంగతి తెలిసిందే. కరోనా కష్టకాలంతో పాటు ఇతర సందర్భాల్లోను పలు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలిచిన మద్దుల ప్రశాంత్ పటేల్ బిజెపిలో చేరడంతో పలువురు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ పుప్పాల రఘు, వీణవంక మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, బిజెపి జిల్లా నాయకులు చెన్నమనేని నరసింహా రాజు, రామిడి ఆదిరెడ్డి, గొడుగు వినోద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ జిల్లా సాధనకై గర్జన

### -- నేడు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*
హుజురాబాద్‌ను కేంద్రంగా చేసుకుని పివి హుజురాబాద్ జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఉద్యమం పుంజుకుంటోంది. ఈ లక్ష్య సాధన కోసం నేడు (గురువారం) పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పివి హుజురాబాద్ జిల్లా సాధన సమితి జేఏసి ప్రకటించింది. ఉదయం 6:30 గంటలకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం నుండి ప్రారంభమై పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఈ మోటార్ సైకిల్ ర్యాలీ కొనసాగనుంది. గతంలో కొత్త జిల్లాల ఏర్పాటు సమయంలో హుజురాబాద్ జిల్లా కోసం తీవ్రంగా శ్రమించినప్పటికీ ఫలితం దక్కలేదని, ఈ సారైనా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి జిల్లాను సాధించుకోవాలని జేఏసి నేతలు స్పష్టం చేశారు. ఈ పోరాటంలో రాజకీయాలకు అతీతంగా అందరూ ఏకం కావాలని వారు కోరారు. ఈ ర్యాలీలో మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజాసంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# హుజూరాబాద్ వార్త

## అమ్మకు అక్షరమాలపై అవగాహన..

### ప్రతి ఒక్కరికి చదువు ప్రాథమిక హక్కు..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*
అమ్మకు అక్షరమాలపై ఆర్పిలకు, ఓబిలకు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, మెప్మా టిఎంసి మల్లీశ్వరి, సిఆర్పిలు అరుణ, శోభారాణిలు హజరైయ్యారు. ఈ సందర్భంగా మేనేజర్ రాజిరెడ్డి, టిఎంసి మల్లీశ్వరిలు మాట్లాడుతూ పట్టణాల్లో అక్షరాస్యత పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటువంటి కార్యక్ర



మాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి ఒక్కరిని ఏ విధంగా చదివించాలే అనే అంశంపై విశదీకరంగా వివరించారు. విజ్ఞానం, వివేకం గురించి తెలుసు కోవాలని, నవసమాజ స్థాపనకు భాగస్వామ్యం కావాలన్నారు. అనంతరం సిఆర్పిలు అరుణ, శోభారాణిలు మాట్లాడుతూ మహిళలు చదువుకుంటేనే ప్రతి ఇళ్ల అక్షరాస్యత సాధిస్తుందని, ప్రాథమిక విద్య ప్రతి వ్యక్తి జీవితంలో అత్యంత కీలకమైందని, నేటి ఆధునిక సమాజంలో మనిషి మనుగడ సుఖంగా సాగుతుందన్నారు. వివిధ కారణాల వల్ల 15సంవత్సరాలు పైబడిన చదవుకోని వయోజనులందరూ ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యతతో పాటు కీలకమైన జీవన నైపుణ్యాలు నేర్చుకుంటారన్నారు. చదువు నేర్చుకున్న వారికి సర్టిఫికెట్ అందిస్తారని, తద్వారా పై చదువుకు దోహదపడుతుందన్నారు. వయస్సు దాటిపోయింది.. ఇప్పుడు చదువు వస్తుందా..? ఇప్పుడు అవసరమా..? అనుకునే వయోజనులలో ఏ వయసులోనైన చదువు వస్తుందన్నారు. ఇది మనమే వారికి చెప్పే విధానంలోని అధారపడి ఉంటుందన్నారు. అనంతరం ప్రతి ఒక్కరిని చదివిస్తామని ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో సిఎల్ఆర్పిలు జ్యోతి, మంజుల, ఆర్పిలు, ఓబిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## హన్మకొండ డిసిసి అధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డిని ఘనంగా సన్మానించిన ఓడితల ప్రణవ్

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*
కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం రెండు జిల్లాల పరిధిలో విస్తీర్ణాన్ని చాటుకుంటుంది. ఐదు మండలాలలో భాగంగా కమలాపూర్ మండలం హన్మకొండ జిల్లాలోకి రాగా, ఇక్కడి రాజకీయ పార్టీల నాయకులు ఆ జిల్లా పార్టీల నాయకులతో అవినాభావా సంబంధాలు కొనసాగిస్తుంటారు. అందులో భాగంగానే బుధవారం హన్మకొండ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా డిసిసి అధ్యక్షులు ఎనుగాల వెంకట్‌రాంరెడ్డి, కూడా చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ వెంకట్‌రాంరెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హజరైన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి సీతక్కకు ప్రణవ్ హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై విజ్ఞప్తి చేయగా, మంత్రులు సానుకూలంగా స్పందించారు. రేపు జరగబోయే ఇందిరమ్మ ఇండ్లలో హుజురాబాద్ నియోజకవర్గానికి అదనంగా మరిన్ని ఇండ్లు మంజూరు చేయడానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, నాగరాజు, ఎంపి కడియం కావ్య, పిసిసి జనరల్ సెక్రటరి దుద్దిళ్ల శ్రీనివాస్‌బాబు, కమలాపూర్ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సి రవీందర్, మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉప సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అప్రమత్తంగా వ్యవహరిస్తూ సింగరేణి ఆస్తులను పరిరక్షించాలి

**-సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బాలరాజు**

**-రామగుండం రీజియన్ సెక్యూరిటీతో సమావేశం**

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

నిరంతరం అప్రమత్తంగా వ్యవహరిస్తూ సింగరేణి ఆస్తులను పరిరక్షించాలని సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బాలరాజు అన్నారు. సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో సింగరేణి ఆర్జీ 1, 2, 3 ఏరియాలకు చెందిన భద్రతా విభాగపు సిబ్బందితో బుధవారం ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బంది సరైన డ్రెస్ కోడ్‌తో సమయపాలన, క్రమశిక్షణ పాటించాలన్నారు. విధులు నిర్వహించేటప్పుడు రిలీవర్ ఇచ్చిన ఛార్జీని సరిగా ఉందా లేదా చూసుకోవాలన్నారు. దొంగలు కొత్త ఎత్తుగడలతో చోరీలకు ప్రయత్నిస్తుంటారని, వాటిని సమయస్ఫూర్తితో ఎత్తులకు పై ఎత్తులతో చోరీలు జరుగకుండా చూడాలన్నారు. దొంగలు వచ్చినట్లైతే వెంటనే పెట్రోలింగ్ పార్టీకి, షిఫ్ట్ ఇన్‌చార్జికి వెంటనే సమాచారమందించి దొంగతనం జరుగకుండా



చూడాలన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని తగు సూచనలు చేశారు. అనంతరం ఓసిపి 3 ప్రాజెక్ట్‌ను వ్యూపాయింట్ నుంచి సందర్శించి, క్వారీలో జరుగుతున్న పనులను అడిగి తెలుసుకొని వాటికి వాడుతున్న మెటీరియల్‌ను, కేబుళ్ళ భద్రతా ఏర్పాట్లను తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అఫిషియేటింగ్ జిఎం మాలోతు రాముడు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్‌లు షరీఫ్ మహ్మద్, వీరారెడ్డి , శభరోద్దీన్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ పోగుల స్వామి, జూనియర్ ఇన్‌స్పెక్టర్‌లు పిపి రాజయ్య, అక్బర్ అలీ, మూడు ఏరియాల జమేదార్లు, సెక్యూరిటీ సిబ్బంది ఉన్నారు.

## సమ్మక్క-సారలమ్మ గద్దెల పునఃప్రారంభం

**7 కోట్ల వ్యయంతో అభివృద్ధి - భక్తుల సౌకర్యాలే లక్ష   ్యం**

గోదావరిఖని ,ప్రభాతవార్త: .

ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌గోదావరి నది ఒడ్డున ఉన్న పవిత్రమైన సమ్మక్క-సారలమ్మ గద్దెల పునఃప్రారంభ కార్యక్రమం జాతర కమిటీ సభ్యులు, పూజారుల సమక్షంలో బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ దంపతులతో కలిసి హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆయన ప్రార్థించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నేతృత్వంలో సుమారు రూ.7 కోట్ల వ్యయంతో సింగరేణి, ఎన్టీపీసీ, మున్సిపల్ శాఖల సమన్వయంతో నూతనంగా సమ్మక్క-సారలమ్మ గద్దెలను ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. గద్దెల ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక వైభవం ఉట్టిపడేలా, భక్తులను ఆకట్టుకునే విధంగా సుందరంగా అభివృద్ధి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, స్థానిక



భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్ తరాలకు శాశ్వత ఆధ్యాత్మిక వారసత్వంగా నిలిచేలా ఈ పునఃనిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. రాబోయే సమ్మక్క-సారలమ్మ జాతరను లక్షలాది భక్తులు హాజరయ్యేలా సమగ్ర ఏర్పాట్లతో, అద్భుతంగా నిర్వహించనున్నామని స్పష్టం చేశారు. జాతర సందర్భంగా ఏర్పడే ఆకస్మిక జనసంచారం, భక్తుల భద్రత, తాగునీరు, విద్యుత్, శానిటేషన్ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి అధికారులతో సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రముఖులు, జాతర కమిటీ సభ్యులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని గద్దెల పునఃప్రారంభ కార్యక్రమానికి ఘనత చేకూర్చారు.

# రామగుండం మేయర్ పీఠం బీజేపీదే లక్ష్యం

**కార్పొరేషన్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరాలి**

**సోమారపు లావణ్య**

గోదావరిఖని, ప్రభాత వార్త:

రానున్న రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో, ఐక్యంగా పనిచేయాలని రాష్ట్ర బీజేపీ నాయకురాలు సోమారపు లావణ్య పిలుపునిచ్చారు. ఈసారి రామగుండం మేయర్ పీఠం కాషాయ పార్టీదేనని ఆమె ధీమా వ్యక్తం చేశారు. బుధవారం గోదావరిఖని దుర్గా నగర్‌లోని లక్షీ   ్మ ప్రసన్న ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీజేపీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని, బలమైన నాయకత్వం ఉన్నప్పుడే ప్రజలకు భద్రత, సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతాయని తెలిపారు. పార్టీ కార్యకర్తలు ప్రజల మధ్య ఉండి బీజేపీ విధానాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై సోమారపు లావణ్య తీవ్ర విమర్శలు గుప్పించారు. రామగుండం నియోజకవర్గంలో కూల్చివేతలు, కమిషన్లు కాంగ్రెస్ నేతల దినచర్యగా మారాయని ఆరోపించారు. అక్రమాలపై ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, అర్ధరాత్రి కూల్చివేతలతో ప్రజల్లో భయాందోళనలు



సృష్టించడం కాంగ్రెస్ పాలనకు నిదర్శన మన్నారు. చిరు వ్యాపారుల దుకాణాలు కూల్చి వేసి వారిని రోడ్డున పడేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని విమ ర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా మరిచిపో యిందని, ప్రజల వ్యతిరేకతే నేటి పాలనకు ప్రతిబింబమని వ్యాఖ్యానించారు. కూల్చివేతలపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రచార ఆయుధంగా మార్చుకోవాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతిరోజూ డివిజన్ చొప్పున 'బస్తీ బాట' కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజలను జాగృతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు పెద్దపల్లి రవీందర్, మహావాది రమన్నా, బీఎంఎస్ నాయకులు చల్లా సత్యనారాయణ, శోభ, మాజీ మండల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, సోమారపు అరుణ్ కుమార్, శివరాం (స్టేట్ ఎస్సీ ఎగ్జిక్యూటివ్ మెంబర్), బూడిద రమేష్, నవీన్ గౌడ్, కార్పొరేటర్ అభ్యర్థులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు.

## మధ్యవర్తిత్వం సమస్యకు సమర్థవంతమైన పరిష్కార మార్గం

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత**

పెద్దపల్లి-ప్రభాతవార్త:




మధ్యవర్తిత్వం సమస్యకు సమర్థవంతమైన పరిష్కార మార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు భవనంలో మధ్యవర్తిత్వానికి నా మద్దతు అనే అంశంపై సమీక్ష నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అదనపు జిల్లా న్యాయమూర్తి, సీనియర్, జూనియర్ న్యాయాధికారులు, న్యాయవాదులు, కక్షిదారుల సమక్షంలో ఈ సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో కేసుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోందని, దీనివల్ల కోర్టులపై భారం అధికమవుతూ, న్యాయం పొందేందుకు ప్రజలు ఎక్కువ కాలం వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. మధ్యవర్తిత్వం అనేది వివాదంలో ఉన్న పక్షాల మధ్య ఒక తటస్థ వ్యక్తి సహాయంతో స్నేహపూర్వకంగా పరిష్కారం కనుగొనే విధానమని, ఇందులో కోర్టు తీర్పు విధించదని, పక్షాల అంగీకారంతో పరిష్కారం జరుగుతుందని, అందువల్ల ఇరు పక్షాల మధ్య సంబంధాలు చెడిపోకుండా సమస్యకు ముగింపు లభిస్తుందన్నారు. భారత న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. సివిల్ కేసులు, కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, వాణిజ్య వివాదాలు వంటి అనేక అంశాల్లో మధ్యవర్తిత్వం విజయవంతంగా అమలవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయ మూర్తి కె.స్వప్న రాణి, సీనియర్ సివిల్ జడ్జి వి.భవానీ, జూనియర్ సివిల్ జడ్జి ఎన్.మంజూల తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## సింగరేణి ఆర్జీ 3 జిఎంగా పదోన్నతి పొందిన మధుసూదన్‌కు సన్మానం

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి రామగుండం రీజియన్ సేఫ్టీ జిఎంగా విధులు నిర్వహిస్తున్న సుంకర మధుసూదన్ ఆర్జీ 3 జిఎంగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో అఫిషియేటింగ్ జిఎం మాలోతు రాముడు ఆయనను శాలువా కప్పి సత్కరించి, మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి, ఎజిఎం పర్సనల్ అరవింద్ రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, డివైజిఎం పర్చేస్ రాంచంద్ర, డిజిఎం సర్వే ఉజ్వల్ బంధోపాధ్యాయ, సివిల్ ఈఈ ప్రతాప గిరి రాజు, ఎస్టేట్ అధికారిని సునీత, ఐటి మేనేజర్ అశ్విని, పిఎ టూజిఎం కృష్ణమూర్తి ఉన్నారు.

## అంగన్వాడిలో పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం

సుల్తానాబాద్, ప్రభాతవార్త



అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందుతుందని సర్పంచ్ దీకొండ భూమేష్ అన్నారు. మండలంలోని ఐత రాజ్ పల్లి గ్రామంలో అంగన్వాడీ 2 లో అన్నప్రాసన, అక్షరబ్యాసం నిర్వహించారు. 6 నెలల నుండి 3 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలకు బాలమృతం, కోడిగుడ్లు పంపినీ చేసి పిల్లలకు అక్షరబ్యాసం చేయించారు. సర్పంచ్ భూమేష్ మాట్లాడుతూ అంగన్వాడీల ద్వారా పిల్లలకు అందుతు! న్న సేవలు అభినందయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి, ఏఎన్ఎం షబానా, భూలక్ష్మి ఆశ వర్కర్ ప్రమీల, స్వరూప వార్డ్ మెంబెర్స్ పున్నం రజితరాజు, గుడాల మారుతి, న్యాతరి అరవింద్, ఎర్రం రమణారెడ్డి, దాసరి రమ్య , అంగన్వాడీ టీచర్స్ మాధవి, రజిత గ్రామ ప్రజలు పిల్లలు పాల్గొన్నారు

## 100 శాతం పన్ను వసూళ్లు పూర్తి చేయాలి

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో పద్మజ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల ప్రోగ్రెస్, ఐ హెచ్ హెచ్ ఎల్ గురించి సమీక్షించడం, ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు అందరూ వ్యయాలు సమర్పించాలని చెప్పడం, ఉపాధి హామీ కూలీలకు పని కల్పించడం, రాబోవు నర్సరీ లకు మట్టిని సమకూర్చడం, టాక్స్ కలెక్షన్ 100!! పూర్తి చేయడం, పారిశుద్ధం పై గ్రామాలలో ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయితీ కార్యదర్శులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శేషయ్య సూరి, ఏపీవో సదానందం, పంచాయితీ కార్యదర్శులు, కార్యలయ సిబ్బంది, ఈ పంచాయతీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# గడ్డి మందుల వినియోగంతో రైతు ఆరోగ్యం భూసారానికి చేటు

### వన్ హాస్పిటల్ వైద్యులు

### మర్రి మహేష్ రెడ్డి

మల్యాల /ప్రభాతవార్త

రైతులు పంట పొలాలలో విపరీతమైన గడ్డి మందులను వాడటం వల్ల వాటి దుష్ప్రభావాలతోరైతుల ఆరోగ్యం దెబ్బతీయడమే కాకుండా, భూసారం పై కూడా తీవ్ర ప్రభావం చూపిస్తుందని, రైతులు ఇందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కరీంనగర్ వన్ హాస్పిటల్ అధినేత, ప్రముఖ వైద్యులు మర్రి మహేష్ రెడ్డి అన్నారు, బుధవారం మల్యాల మండలం ముత్యంపేట రైతులకు ప్యారాకట్ గడ్డి మందు వాడకంపై ప్రత్యేక అవగాహన సదస్సు తో పాటు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా డాక్టర్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల ఆరోగ్యం మరియు భూసారం కాపాడాలంటే అత్యంత ప్రమాదకరమైన గడ్డి మందుల వినియోగం తగ్గించి ప్రత్యామ్నాయ పద్ధతులు అవలంబించడమే ఉత్తమ మార్గమని సూచించారు. గడ్డి మందులను వాడకం తగ్గిస్తేనే



రైతు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా , భూసారానికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఈ అంశంపై ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు నిర్వహించి ప్యారాకట్ వంటి మందుల ప్రమాదాల గురించి రైతులకు సరైన సమాచారం చేరేలా చూడాలని అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలన్నారు, ప్యారాకట్ గడ్డి మందు వాడకంతో రైతుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని ముఖ్యంగా, చర్మం, కళ్ళు, శ్వాసకోశంపై వచ్చే వీటి ప్రభావం చూపుతుందని వివరించారు,అంతేకాకుండా, గడ్డి మందులు, పురుగు మందులు వినియోగం వల్ల రైతులు పండించే పంట పొలాల భూసారం తగ్గడం, నేల, సూక్ష్మజీవుల నాశనం, నీటి కాలుష్యం, భూమిలో వానపాములు చనిపోయి భూమి నిస్సారం అవుతుందని, దీనివల్ల రైతులకు దిగుబడి తగ్గడమే కాకుండా,పర్యావర్ణం లోపించి అనేక సమస్యలు ఎదురవుతాయని వివరించారు. అయితే ప్యారాకట్‌కు ప్రత్యామ్నాయంగా సురక్షి త గడ్డి మందులు, యాంత్రిక కలుపు యంత్రాల తో నియంత్రణ, సేంద్రీయ పద్ధతులను అలవర్చుకోవాలని సూచించారు,. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, ఉద్యమన శాఖ అధికారి శ్యాం ప్రసాద్, జగిత్యాల జిల్లా డిఎస్పి రఘు చందర్, మల్యాల సిఐ రవి, మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్,,స్థానిక సర్పంచ్ దారం ఆదిరెడ్డి, ఉప సర్పంచ్ కందరి ముత్యం రెడ్డి , ఏఎంసీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, గ్రామ విడిసి అధ్యక్షులు సామ మైపాల్ రెడ్డి , మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి , మ్యాక లక్ష్మణ్ , నేరెళ్ల సతీష్ రెడ్డి, వెలుమా కృష్ణారెడ్డి, నల్ల నరసింహారెడ్డి పాల్గొన్నారు. అనంతరం మెడికల్ క్యాంపు లో వృద్ధులు,మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు

## వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలం నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీకి చెందిన సయ్యద్ జమీన్ అనే వ్యక్తి జగిత్యాలలో ఓ హోటల్లో పనిచేస్తున్నాడు, ఈ నెల 4 న ఉదయం 9 గంటల సమయంలో ఎప్పటిలాగే హోటల్ కు వెళుతున్నానని ఇంట్లో నుండి వెళ్లి తిరిగి సాయంత్రం అయినా తిరిగి రాలేదని, అతని సెల్ ఫోన్కు కాల్ చేసిన స్విచ్ ఆఫ్ వస్తుందని, అతని భార్య సయ్యద్ పర్వీన ఫిర్యాదు మేరకు బుధవారం మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు,

## కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం కోటి 79 లక్షలు

మల్యాల /ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా మల్యాల మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయ హుండీ ఆదాయాన్ని ఆలయ ఈవో శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో బుధవారం అధికారులు లెక్కించారు, ఈ సందర్భంగా 84 రోజుల లో శ్రీ స్వామివారికి భక్తులు 13 హుండీ లలో సమర్పించిన వివిధ కానుకల ను లెక్కించగా,రూ,ఒక కోటి 79 లక్షల 35 వేల 866 ఆదాయం సమకూర్నట్లు తెలిపారు, కాగా,హుండీల లెక్కింపులో వచ్చిన మిశ్రమ వెండి, బంగారం ను బ్యాగ్ లో సీల్ చేసి హుండీలోనే భద్రపరిచినట్లు ఈఓ తెలిపారు, అంతేకాకుండావిదేశీ కరెన్సీలు 130 నోట్లు భక్తులు సమర్పించుకున్నారని తెలిపారు, కార్యక్రమంలో దేవాదాయ శాఖ డివిజన్ పర్యవేక్షకులు రాజమోళి,ఆలయ ఈవో గుండి హరిహరనాథ్, ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ, రఘు ,ఎస్పై చిలుక శ్రీనివాస్, హోంగార్డులు వెంకటేష్ అర్చకులు, ఆలయ అధికారులతో పాటు సెక్యూరిటీ సిబ్బంది, సిరిసిల్ల కు చెందిన శ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు,



## తాటిపల్లి గురుకులంలో బాలికల ఆధ్వర్యంలో క్రాఫ్ట్ మేళా

మల్యాల / ప్రభాతవార్త



మల్యాల మండలం తాటిపల్లి ప్రభుత్వ బాలికల గురుకుల విద్యాల యంలో బుధవారం క్రాఫ్ట్ మేళ నిర్వహిం చారు, పాఠశాలకు చెందిన విద్యార్థు లు ఆకర్షణీయంగా తయారు చేసిన వస్తువు లు ఆకట్టుకున్నాయి, ఈ క్రాఫ్ట్ మేళా సందర్భంగా ముందస్తు సంక్రాంతి వేడుకలను కూడా జరుపుకు న్నారు, కార్యక్రమంలో బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస, క్రాఫ్ట్ టీచర్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు,

## విద్యార్థులకు అవగాహన సదస్సు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కస్తూరిబ పాఠశాలలో ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ నేతృత్వంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్, డ్రగ్స్, ట్రాఫిక్ , ఉమెన్ ట్రాఫికిం గ్ ఇలాంటి పలు అంశాల పైన ఎస్సై విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ తో ఉండాలని ఆకాంక్షి ంచారు. ఆయనతోపాటు ఏఎస్ఐ ఆంజనేయులు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## జువ్వాడి ఆధ్వర్యంలో ఈ నెల11న మేగా జాబ్ మేళా

మెట్ పల్లి,ప్రభాతావార్త:

కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వా డి నర్సింగ రావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ల ఆధ్వర్యంలో ఈ నెల 11న మెటుపల్లి నరేందర్ రెడ్డి గార్డెన్ లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జాబ్ మేళా కో ఆర్డినేటర్ తుమ్మల సదా శివ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి జాబ్ మేళా మొదట ఈనెల 4న ఉండగా.. అనివార్యకారణాల వల్ల 11వతేది,ఆదివారం కు మార్చినట్లు, ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# చొప్పదండి వార్త




## సంస్కృతి సంప్రదాయ పరిరక్షణకే ముగ్గుల పోటీలు

చొప్పదండి ప్రభాతవార్త,



గ్రామీణ సంస్కృతి సంప్రదాయ పరిరక్షణకే సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు చొప్పదండి మండల బ్రాహ్మణ అర్చాక పురోహిత సంఘం అధ్యక్షుడు శ్రీమాన్ యస్ ప్రభాకర చార్యులు తెలిపారు.బుధవారం స్థానిక పంతులు గ్రౌండ్లో పన్నెండు పదమూడు వార్డు ఆడపడుచులకు ముగ్గుల పోటీలు నిర్వహించిన పోటిలో విశేషంగా మహిళలు పాల్గొన్నారు.మెదటి బహుమతి తుమ్మ స్వాతికి 5116నగదు రేండో బహుమతి నూనే జ్యోత్స్న 3016నగదు మూడో బహుమతి గుర్రం మల్లేశ్వరికి 1516 గేలుపోందారు. మరిమడ్ల నిహారిక కడారి అనిత మంద సంధ్యా గోనే వసంత మంద విజయ బోడిగె స్వప్న కు కన్సోలేషన్ బహుమతులు గేలుపోందినట్లు తేలిపారు పోటిలో పాల్గోన్న వారందరికి పార్టిసిపేట్ బహుమతులు అందజేశారు.బహుమతులను దేవత పూజా స్టోర్ అదినేత్రి సింహాచలం తులసి చేతులమీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో మాత యూత్ క్లబ్ యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ సభ్యులు రేండు వార్డులనుండి మహిళలు విశేషంగా పాల్గోన్నారు.

## ఇదేం పొగ బాబోయ్,,,,పొగ మంచు ముప్పు

### కనిపించని దారులు

### వణికిస్తున్న చలి,,,,, సీజనల్ వ్యాధులతో జనం పరేషాన్

మల్యాల/ ప్రభాతవార్త

వ్రారం రోజులుగా వాతావరణంలో వింత మార్పులతో జనం పరేషాన్ అవుతున్నారు, నాలుగు రోజుల క్రితం ఆకాశం మేఘావృతమై చలి తీవ్రత తగ్గి, మబ్బులు కమ్ముకోగా చలి తగ్గిందని హమ్మయ్య అనేంతలోగే ,,,, మళ్లీ చలి పంజా విసురుతుంది, ఈసారి చలితోపాటుగా మంచు పొగ దట్టంగా వ్యాపించి ప్రజలపై పంజా విసురుతుంది , దీంతో ప్రజలుకుతీవ్ర అవస్థలు కలగడమే కాకుండా, రోడ్లపై ప్రయాణం రాకపోకలకు గండం గా మారింది, తెల్లవారుజాము 3 గంటల నుండే అత్యధికంగా చలి కుమ్మరించడమే కాకుండా పొగ మంచు దట్టంగా మోహరించుతుంది, దీంతో ఉదయం 8 గంటల వరకు రోడ్లపై మంచి పొగ వల్ల దారులు కనపడని పరిస్థితి నెలకొంది, దీంతో ప్రధాన రహదారులపై వాహనదారులు లైట్లు వేసుకొని వాహనాలు నడుపుతున్నారు, ఇక ఈ చలి వేళలో తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లే వారికి చలి పొగ చెంప, గోడ దెబ్బలా మారింది, అంతేకాకుండా ఉష్ణోగ్రతలు మరింత పడిపోయి చలి పెరగడం వల్ల ఇంట్లో కూడా ప్రజలు గజగజలాడుతున్నారు, దీంతో వృద్ధులు, చిన్నారులు, వ్యాధిగ్రస్తులు చలి తీవ్రత వల్ల జలుబు, దగ్గు, అస్తమా, జ్వరాల పాలై ఆసుపత్రులకు పరిగెడుతున్నారు, కాగా ,చలి మంచు కురవడం వల్ల రోడ్లన్నీ కనిపించకుండా, ఊర్లు కూడా పొగతో కమ్ముకుంటున్నాయి, ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న కొండలు కూడా పొగ మంచు గుప్పిట్లో ఉంటున్నాయి, అతి శీతలంతో పాటు పొగ మంచు పరిస్థితుల్లో బయటకు రాకపోవడమే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు, రాబోయే మూడు రోజుల్లో కూడా కనిష్ట ఉష్ణోగ్రతలు మరింత తగ్గి చలి పొగ మంచు పెరిగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు,



# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్,ఉప సర్పంచ్‌లకు సన్మానం

-పార్టీ బలోపేతానికి కృషి చేయాలి -మాజీ జెడ్పిటిసి నాగం కుమార్

చందుర్తి ప్రభాతవార్త



నూతనంగా గెలుపొందిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చందుర్తి మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ అన్నారు.మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులను మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ ఆధ్వర్యంలో సనుగుల శ్రీ గోవిందరాజుల స్వామి ఆలయ సన్నిధిలో బుధ వారం ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా నాగం కుమార్ మాట్లా డుతూ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు, రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు,రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలు కల తిరుపతి మాట్లాడుతూ మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ మండలంలో నూతనంగా గెలుపొందిన ప్రజా ప్రతినిధులకు భారీ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు, నాగం కుమార్ ను స్పూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి మాట్లాడుతూ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కురిచేస్తున్నారని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సేవ చేస్తున్నారని గుర్తు చేశారు, రానున్న ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పని చేయాలన్నారు, అనంతరం సహపంక్తి భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పం చులు, ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మూడు గ్రామాల్లో సైకిళ్ల పంపిణీ

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండలంలోని మూడు గ్రామాల్లో పదో తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేసినట్లు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మిర్యాల కార్ బాలాజీ తెలిపారు.బుధవారం మండలంలోని కనగర్తి,మామిడిపల్లి, బావుసాయిపేట గ్రామాల విద్యార్థుల కు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ "మోదీ గిఫ్ట్" పంపించిన సైకిల్ పంపిణీ చేశారు. బాలాజీ మాట్లాడుతూ ఎంపీగా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు ఉండటం నిజంగా మన అదృష్టం భావిస్తున్నాము ,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, వేములవాడ ప్రభుత్వం హాస్పిటల్ కు వైద్యానికి సంబంధించిన రూ. 1.80లక్షల రూపాయల పరికరాలను అందించి,అలాగే సిరిసిల్ల,హుస్నాబాద్ , కరీంనగర్‌లో కూడా చాలా మంది నిరుపేద కుటుంబాలు వైద్యము అవస రము అని అవసరమయిన సామాగ్రి నీ అందించారన్నారు. అలాగే పదో తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజు కూడా బండి సంజయ్ చెల్లించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పన్నాల లక్ష్మారెడ్డి, మల్యాల స్వామి దాస్, షేక్ యాస్మిన్ పాషా, ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాళ్లు, బీజేపీ నాయకులు కోలా కృష్ణస్వామి డిస్టిక్ కౌన్సిల్ నెంబర్ గొట్టే రామచంద్రం,మాజీ సర్పంచ్ జవాజి తిరుపతి గౌడ్, మల్లయ్యా గట్టు గిరి, విజయ్, వెంకట్,దుర్గం తిరుపతి బంటు నవీన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానాల ఘట్ రోడ్డుకు మరమ్మత్తులు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రం నుండి మానాలకు వెళ్లే ప్రధాన రహదారిలో ఘాట్ రోడ్డులో మూలమలుపులు ప్రమాదకరంగా ఉండటంతోమానాల, గిరిజనతండాల నూతన సర్పంచ్లు బుధవారం తాత్కాలికంగా రోడ్డుకు మరమ్మత్తు చేసి రోడ్డు వెడల్పు చేయించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ మానాల గ్రామానికి వెళ్ళే ఘాట్ రోడ్డులోని హనుమాన్ ఆలయ సమీపంలోని మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలుకనిపించకపోవడంతో ప్రమాదాలకు దారితీస్తున్నాయన్నారు. రాత్రివేళల్లో ఘాట్ రోడ్డులోని హనుమాన్ ఆలయ సమీపంలోని మూలమలుపు వద్ద సరిగాకనబడకపోవడంతో ధాన్యంతో వస్తున్న లోడ్ లారీలు, కంకర టిప్పర్లు బోల్తా పడ్డాయన్నారు. ప్రయాణికులకు ఇబ్బంది కాకుడదనే ఉద్దేశ్యంతోనే సర్పంచ్లు,ప్రజాప్రతినిధులు సహకారంతో తాత్కాలికంగా రోడ్డుకు మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనా వాహనదారులకు ఎలాంటి నష్టంజరుగకముందే అధికారులు చర్యలు తీసుకొని మూలమలుపుల వద్ద సూచిక బోర్డులతో పాటు రోడ్డు వెడల్పు చేయాలని ఏర్పాటు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్లు మాలోత్ రాందాస్, బుర్ర శంకర్ గౌడ్, ఇస్లావత్ కిషన్, మాజీ సర్పంచ్ నరహరి నాయక్, ఉప సర్పంచ్లు వినోద్, తిరుపతి, వీడీసీచైర్మన్ మధన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ల అందజేత

ఎస్ఐ శ్రీనివాస్



**రుద్రంగి ప్రభాతవార్త:** సెల్ఫోన్ పోగొట్టుకున్న యజమానులకు సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా వెతికి బుధవారం అప్పగించినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రంగి మండలానికి చెం దిన పలువురు వ్యక్తులు సెల్ఫోన్ పోవడంతో పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా వారి సెల్ఫోన్ గుర్తించి బాధితులకి అప్పగించడం జరిగిందన్నారు. ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఎవరైనా పోలీస్టేషన్కు వచ్చిదరఖాస్తు చేసుకొని సీఈఐఆర్ సేవలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రవి ఉన్నారు.

# మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా భాస్కర్

చందుర్తి ప్రభాతవార్త



చందుర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా బాశెట్టి భాస్కర్ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో జరిగిన ఆర్యవైశ్యుల సమావేశంలో భాస్కర్‌ను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు,ఈ ఎన్నికను జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు,రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బుస్సా దశరథం భాస్కర్ ను సన్మానిం చారు.ఈ కార్యక్రమంలోసెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్ ఆర్యవైశ్య సంఘం నాయకులు చేపూరి రవీందర్ కొత్త శ్రీకాంత్, రాచకొండ సత్యానా రాయణ, కటకంనాగరాజు, వెంకటేశ్వర్లు, బాశెట్టి రవీందర్ తదిత రులు పాల్గొన్నారు.

# రైతుల సమిష్టి అభివృద్ధికి అడుగులు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతుల ఆర్థికాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ షేర్ క్యాపిటల్ మెంబర్ కార్యక్రమంను బుధవారం రోజున మండల వ్యవసాయ అధికారిణి జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రైతులు పాల్గొని, నీశివీలో సభ్యత్వం పొందడం ద్వారా లభించే ప్రయోజనాలపై అవగాహన పొందారు. కార్యక్రమానికి హాజరైన డిసిఓ మనోజ్ కుమార్ మాట్లాడుతూ షేర్ కాపిటల్ ద్వారా రైతులను సమిష్టిగా సంఘటితం చేసి ఉత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు బలమైన వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ ప్రత్యేక అధికారి మల్లేశం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్, మాజీ కెడిసిబి డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త



# బద్ధి పోచమ్మ ఆలయ ప్రాంగణంలో పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ధి పోచమ్మ ఆలయంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం కావడం, మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భారీగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఆలయ ఆవరణలో ప్రత్యేక పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆలయ శానిటేషన్ సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది సమన్వయంతో శుభ్రత పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిఈ మైపాల్ రెడ్డి, ఏఈఓ జి.అశోక్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ టి.రాజేశ్వర రావు తదితరులున్నారు.

# ప్రభుత్వ విప్‌ను కలిసిన జెఎన్‌టియు వైస్ ఛాన్సలర్, రిజిస్టర్

వేములవాడ, ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రహారంలోని జెఎన్‌టియు కళాశాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను జెఎన్‌టియు హెచ్ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా వారు కళాశాలలోని పలు సమస్యల గురించి ప్రభుత్వ విప్‌కు వివరించారు. త్వరలోనే కళాశాలను సందర్శిస్తానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# అధిక యూరియా వినియోగం హానికరం

**చందుర్తి ప్రభాతవార్త:** పంటల్లో అవసరానికి మించి అధిక యూరియా వాడటం వల్ల నేల సారవంతత తగ్గి, దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని మహాత్మ జ్యోతి బాపులే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల మహిళా వ్యవసాయ కళాశాల విద్యార్థులు అన్నారు, బుధవారం చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించారు,అధిక యూరియా వాడకం వల్ల పంటలకు తెగుళ్ల పెరగడం, ఖర్చులు అధికమవడం జరుగుతుందని అన్నారు. రైతులు మట్టి పరీక్షలు చేయించుకొని, సిఫారసు చేసిన మోతాదులోనే ఎరువులు వాడాలని కోరారు, సమతుల్య ఎరువుల వినియోగంతోనే మంచి దిగుబడులు సాధ్యమని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కటకం మల్లేశం వ్యవసాయ కళాశాల విద్యార్థులు హంసా శ్రీ,రూప శ్రీ, రమాదేవి, సమత,అనుష తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు లేదు

అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ముత్తారం

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి, మండల అధ్యక్షుడు దొడ్డ

ముత్తారం, ప్రభాతవార్త:




మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు లేదని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జడ్పిటిసి చొప్పరి, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షలు మద్దెల రాజయ్య అన్నారు. ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముత్తారంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ముత్తారం మండలాన్ని ఏనాడూ పట్టించుకున్న పాపన పోని పుట్ట మధూకర్ ఇప్పుడు మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు నాయకత్వంలో ముత్తారం మండలం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ఖమ్మంపల్లి నుంచి ఓడేడు వరకు రూ.30కోట్లతో రోడ్డు పనులు నడుస్తున్నాయని, గత ప్రభుత్వంలో గంగాపురి నుంచి ఓడేడు వరకు ఉన్న రహదారి ఇసుక లారీలతో గుంతలమయం చేసి నాశనం చేశారని, ఆ రహదారిని మంత్రి శ్రీధర్ బాబు రూ.60 కోట్ల నిధులు వెచ్చించి పనులు చేయిస్తుండటం కనబడటం లేదా అని ప్రశ్నించారు. మచ్చుపేట నుంచి బహుగుళ్ల దేవస్థానం వరకు 2 కోట్ల రూపాయలతో సిమెంటు రోడ్డు నిర్మించారని, దర్యాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో కోటి రూపాయలకు పైగా వెచ్చించి పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయిస్తున్నారన్నారు. మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో 60 లక్షలకు పైగా నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేయిస్తున్నారని, పోతారం, దరియాపూర్, శాత్రాజుపల్లి గ్రామాల్లో నూతనంగా మంజూరైన సబ్ స్టేషన్లు, 12కోట్లతో అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు, పాఠశాలల ఆధునీకరణ పనులు, పోతారం నుంచి హరిపురం వరకు 2 కోట్లతో చెరువు కట్ట మీద మినీ ట్యాంక్ బండ్ నిధులు మంజూరు అయ్యాయని ఇవ్వన్ని పుట్ట మధుకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా నిద్రమత్తు వదిలి ముత్తారం మండలంలో జరుగుతున్న అభివృద్ధిని చూడాలని, మరోసారి మంత్రి శ్రీధర్‌బాబుపై విమర్శలు, ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ సమావేశంలో కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్నేని బుచ్చం రావు, ముత్తారం మాజీ పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షలు వాజీద్ పాషా, కిసాన్ సెల్ మండల అధ్యక్షలు గాదాశి శ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షలు ఎడవేన సంపత్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షలు బక్కతట్ల వినీత్, ముత్తారం మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ తదితరులున్నారు.

# మంథని వార్త

## అందుబాటులో యూరియా

ముత్తారం వ్యవసాయాధికారిని అనూష



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలంలో రైతులకు యూరియా అందుబాటులో ఉందని ముత్తారం వ్యవసాయాధికారిని అనూషఅన్నారు. మండలంలోని పిఎసిఎస్, ఎఆర్ఎస్‌కె (ఆగ్రోస్ రుతు సేవ కేంద్రం), ప్రైవేట్ డీలర్ల వద్ద 4వేల యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అవసరమైన రైతులు మ్యొబెల్ యాప్ ద్వారా నమోదు చేసుకుని దగ్గరలో ఉన్న కేంద్రాలలో యూరియా పొందాలని సూచించారు. యూరియా బుక్ చేసుకోలేని రైతులు సంబధిత వ్యవసాయ విస్తరణ అధికారులను లేదా యాప్ అవగాహన ఉన్న రైతుల ద్వారా తెలుసుకుని యూరియా బుక్ చేసుకోవాలని సూచించారు.

## ఖమ్మంపల్లిలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో చిన్నారులకు బుధవారం అన్నప్రాసన, అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ నక్క రాజేశ్వరీ రాజయ్య హాజరై చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు. అంగన్‌వాడీల్లో పిల్లల శాతాన్ని పెంచాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కారుకురి సతీష్, కార్యదర్శి భద్రు, వార్డు సభ్యులు రావుల లక్ష్మి, మంథని స్వరూపతోపాటు ఎఎన్ఎం దుర్గ, అంగన్ వాడీ టీచర్లు రమ, అల్లం రమ, తిరుమల, తిరుమల, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్తులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఎల్లవేళలా గ్రామ అభివృద్ధికి కృషి

సర్పంచ్ కొండా మంజూల శ్రీనివాస్

రామగిరి, ప్రభాతవార్త:



ఎల్లవేళలా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని చందనాపూర్ స ర్పంచ్ కొండా మంజూల శ్రీని వాస్ పటేల్ అన్నారు. రామగిరి మండలంలోని చందనాపూర్ గ్రామ పంచాయతీ కార్యాల యంలో సర్పంచ్ కొండా మంజుల శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో మొదటి గ్రామ పంచాయతీ కార్యవర్గ సమావేశం బుధవారం నిర్వహించారు. ముఖ్యంగా గ్రామంలో పారిశుద్ధ్య పనులు, త్రాగునీరు, వీధి దీపాలు, పలు సమస్యల పరిష్కారానికి తీర్మాణం చేశారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ చిగురు రజిత రాంచందర్, వార్డు సభ్యులు చిగిరి సౌందర్య, బొగే రాజయ్య, దాసరి మమత, కుమ్మరి స్వామి, నల్లూరి రాకేష్, రామగిరి వెంకటేష్, ఎండి తబుసం, గ్రామ కార్యదర్శి సునీల్, కారోబార్ దాసరి కిరణ్ ఉన్నారు.

## ఓడేడులో పోషణ అభియాన్ కార్యక్రమం

చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం

చేయించిన సర్పంచ్ కవిత

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ సెంటర్‌లో బుధవారం సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి పాల్గొని అంగన్‌వాడీ చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె పలువురు గర్భిణులకు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు పౌష్టికాహారంతోపాటు బాలామృతం ప్రతీ ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, వార్డు సభ్యులు రత్న రాజేశ్వరీ, అంగన్‌వాడీ టీచర్స్ మల్లోజుల మధుమతి, రెడ్డి రజిత, ఆశా వర్కర్లు, నరెడ్ల సుజాత, పాల సరిత తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాల ను తనిఖీ చేసిన ప్రత్యేక బృందం

**గొల్లపల్లి, ప్రభాతవార్త :** మండలంలోని చిలువకోడూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ను ప్రత్యేక తనిఖీ బృందం 3 బుధవారం తనిఖీ చేశారు. పాఠశాలలో చదువుతున్న సబ్జెక్టుల వారిగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు ఉపాధ్యాయుల బోధన తీరు, రికార్డులు, సైన్స్ ల్యాబ్ నిర్వహణ, మధ్యాహ్న భోజన సిబ్బంది పనితీరును నోడల్ ఆఫీసర్ మానుపాటి బన్నా బృందం పరిశీలించింది. సందర్భంగా నోడల్ ఆఫీసర్ బన్నా మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల మెరుగైన పనితీరుకై తనిఖీ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తనిఖీ బృందంలో నోడల్ అధికారి మానుపాటి బన్నా, రాజశేఖర్, శ్రీధర్, వంగపల్లి సంపత్ కుమార్, నారి,బూట్ల రాజమల్లయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. లక్షీ ్మబాయి, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పిల్లలు, గర్భిణులు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలి

సర్పంచ్ సుదాటి రవీందర్‌రావు

ముత్తారంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన

ముత్తారం, ప్రభాతవార్త:



అంగన్‌వాడీలో పిల్లలు, గర్భిణులు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సర్పంచ్ సుదాటి రవీందర్ రావు అన్నారు. బుధవారం అంగన్‌వాడీ పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 4 అంగన్‌వాడీ కేంద్రాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, అన్నప్రాసన చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ లెవల్ నూతన మానిటరింగ్ అండ్ సపోర్ట్ కమిటీ (ఎఎల్ఎంఎస్)ని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అమ్ము లావణ్య, ఉప సర్పంచ్ అమ్ము రజిత, శ్రీనివాస్, వార్డు సభ్యులు పింగళి మోనిక, సురేందర్ రెడ్డి, మొగిలి ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి నరేష్, అంగన్‌వాడీ టీచర్లు సత్యవతి, సుజాత, సుమతి, సిఎ అనిత, ఆశా వర్కర్ స్రవంతి, విఓఎ స్వప్న, చిన్నారులు, తల్లిదండ్రులున్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. పెద్దపల్లిలోని ఐటిఐ కళాశాలలో, సన్ షైన్ స్కూల్‌లో, మంథని ఎక్లాస్‌పూర్ జడ్పీహెచ్ఎస్‌లో, మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, కునారం జడ్పీహెచ్ఎస్‌లో, పెద్దపల్లి ట్రినిటి హైస్కూల్‌లో ఈ అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఆర్టీఓ రంగా రావు విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో ఎంవిఐ మధు, ట్రాఫిక్ సిఐ బి.అనిల్ కుమార్, ఎస్ఐ సహదేవ్ సింగ్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మల్లికార్జున్, డిటిఓ మహేందర్ తదితరులున్నారు.



## సింగరేణి ఆర్జీ 3 జిఎంగా ఎస్.మధుసూదన్ బాధ్యతల స్వీకరణ

రామగిరి, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 3 జిఎంగా ఎస్.మధుసూదన్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. సిం గరేణి రామగుండం రీజియన్ స్టేఫీ జిఎంగా విధులు నిర్వహించిన ఆయనకు ఆర్జీ 3 జిఎంగా యాజమాన్యం పదోన్నతి కల్పించింది. ఈ సందర్భంగా నూతన జిఎం ఎస్.మధుసూదన్‌కు అడ్రియాల ప్రాజెక్ట్ జిఎం జిఎం కొలిపాక నాగేశ్వరరావు, వివిధ విభాగాధిపతులు, అధికారులు పూలబొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకు సమష్టిగా, రక్షణతో విధులు నిర్వహించాలని ఉద్యోగులకు జిఎం పిలుపునిచ్చారు.

## మంచిరామి గ్రామ సమస్యలపై కలెక్టర్‌కు సర్పంచ్ వినతి

సుల్తానాబాద్, ప్రభాతవార్త



మండలంలోని మంచి రామి గ్రామ సర్పంచ్ ఉప్పు లక్షీ ్మ బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసి గ్రామంలోని వివిధ సమస్యలను వివరిస్తూ వినతి పత్రం అందించారు. ప్రభుత్వ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని నూతన పాఠశాల భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరల పంపిణీ

గొల్లపల్లి, ప్రభాతవార్త :

అర్హులైన ప్రతి మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేయటం జరుగుతుందని గ్రామ సర్పంచ్‌లు అన్నారు. మండలంలోని రాఘవపట్నం, రంగదాముని పల్లె, నంది పల్లె, తిరుమలపూర్,బొంకూర్ లలో స్థానిక సర్పంచులు,ఉప సర్పంచులు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ చీరలు' అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసిందనీ గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా చీరలు అందని మహిళలకు సంక్రాంతి పండుగలోపు పంపిణీ చేయాలన్న లక్ష్యంతో మహిళలకు చీరల పంపిణీ ని చేయటం జరుగుతుందన్నారు.మహిళా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కాసరపు భవాని అరవింద్ గౌడ్, జెల్ల అఖిల అనిల్ యాదవ్,ఈర్నాల విజయ రాజేశ్వర్, కాశ



అంజలి గంగాధర్, ముల్కల శిరీష శ్రీనివాస్, ఉప సర్పంచ్ లు సిరవేణి రవి, ఎనగందుల శ్రీనివాస్, ఎక్కల దేవి గంగన్న, మస్కం ఆంజనేయులు, ఆవునూరి శ్రీధర్, వార్డు సభ్యులు,మహిళా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## డ్రైనేజీ పైకప్పు లేకపోవడంతో పొంచి ఉన్న ప్రమాదం

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మున్సిపల్ పరిధిలో గల సారగమ్మ వీధి నుండి మా మిడి వాడకు వెళ్లే దారిలో మూల మలుపు వద్ద డ్రైనేజీ పైకప్పు లేకపోవడంతో వాహనదారులకు ప్రమాదాలకు ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని వీధి లోని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గతంలో ముస్లిం వీధిలో నూతనంగా సిమెంట్ రోడ్డును మూల మలుపు వరకు నిర్మించారు. కాగా మూల మలుపును ఆనుకొని డ్రైనేజీ నిర్మాణం చెడిపోయి ఉండడంతో ప్రమాదక రంగా మారింది. రోడ్డుపై ప్రతిరోజు స్థానికులు ట్రాక్టర్లు, కార్లు, ద్విచక్ర వాహనాల పై ప్రయాణిస్తుండగా మూలమలుపు వద్ద గల డ్రైనేజీతో వారు అకస్మాత్తుగా అప్రమత్తం కావాల్సిన పరిస్థితి చోటుచేసుకుంది. ఏ కొంచెం ఆదమర్చిన ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని వీధిలోని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## బోరుబావి పనులు ప్రారంభించిన సర్పంచ్



**పెగడపల్లి, ప్రభాతవార్త:** సర్పంచ్ ఎన్నికల్లో హామీ ఇచ్చిన భాగంగా నరసింహుని పేట గ్రామంలో ఎస్సీ కాలనీలో సర్పంచ్ సందీ రాజమణి మల్లారెడ్డి బుధవారం బోరు వేయించారు. ఇచ్చిన మాట ప్రకారం నీటి సౌకర్యం కల్పించిన సర్పంచ్ కు ఎస్సీ కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాలలో అక్షరాభ్యాసం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలం లోని రాపల్లి, దమ్మన్నపేట లో ఆరు నెలలు నిండిన పిల్లలకు స్థానిక సర్పంచులచే అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు.బాలామృతం వల్ల ఉపయోగాల గురించి వివరించారు. అనంతరం బాలా మృతం, గుడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాపల్లి సర్పంచ్ బూర్ల సుధారాణి భూమయ్య, దమ్మన్నపేట సర్పంచ్ ముదాం గౌతమి జానారెడ్డి,రాపల్లి ఉప సర్పంచ్ నల్ల పృథ్వీరాజ్, అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి, టీచర్లు విజయ, ప్రణీత, రాణి, వనిత, సైండ్ల రజిత, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన ప్రత్యేక బృందం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని చిలువకోడూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ను ప్రత్యేక తనిఖీ బృందం 3 బుధవారం తనిఖీ చేశారు. పాఠశాలలో చదువుతున్న సబ్జెక్టుల వారిగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు ఉపాధ్యాయుల బోధన తీరు, రికార్డులు, సైన్స్ ల్యాబ్ నిర్వహణ, మధ్యాహ్న భోజన సిబ్బంది పనితీరును నోడల్ ఆఫీసర్ మానుపాటి బన్నా బృందం పరిశీలించింది. పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులు నిర్వహన తీరు విద్యార్థుల మార్కుల మూల్యాంకనం రికార్డులను పరిశీలించారు. సందర్భంగా నోడల్ ఆఫీసర్ బన్నా మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల మెరుగైన పనితీరుకై తనిఖీ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం పాఠశాల హెచ్ఎం మరియు ఉపాధ్యాయ బృందంతో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేశారు. తనిఖీ బృందంలో నోడల్ అధికారి మానుపాటి బన్నా, రాజశేఖర్, శ్రీధర్, వంగపల్లి సంపత్ కుమార్, నారి,బూట్ల రాజమల్లయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. లక్ష్మీబాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ క్యాంప్‌లో భాగంగా మూడవ రోజు కంటి పరీక్షలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా రంగాపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం మూడో రోజులో భాగంగా ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. నేత్రవైద్య సహాయకులు పూదరి దత్తాగౌడ్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి కంటి సమస్యలతో బాధపడుతున్న గ్రామస్థులను శిబిరానికి తీసుకువచ్చారు. ఈ శిబిరంలో వందమందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 37 మందికి కంటి పొరలు ఉన్నట్లు గుర్తించారు. వారికి సంక్రాంతి పండుగ అనంతరం ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని రంగాపూర్ గ్రామ సర్పంచ్ గంట రమేష్, గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఇందుకు అవసరమైన ఉచిత రవాణా,భోజన వసతులు కూడా కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. శిబిరం అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో రంగాపూర్ గ్రామ సర్పంచ్ గంట రమేష్, ఉపసర్పంచ్ కొండ శ్రావణ్, పంచాయతీ సెక్రటరీ గుమ్మడి సదయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎంఏ సమద్, అధ్యపకురాలు ఆమని తదితరులున్నారు.




# ధర్మపురి వార్త

## మున్నూరు కాపు సంఘం ఎన్నిక ఏకగ్రీవం

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీ ముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మ పడమటి వాడ మున్నూరుకపు సంఘంను రాష్ట్ర మున్నూరుకపు సంఘము అధ్యక్షులడు కొండా దేవయ్య సూచనమేరకు రాష్ట కార్యదర్శి జక్కుల లింగారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నిక ఏకగ్రీవం జరిగింది. 98 మంది సభ్యులతో నూతన అధ్యక్షుడు గా జోగినిపెల్లి సుసేందర్ ,ప్రధాన కార్యదర్శి బొడ్డు సరోజన ,క్యాషియర్ బొడ్డు రవి, ఉపాధ్యక్షులు గంజి పరం ధాములు, గౌరవ అధ్యక్షులు సాన నారాయణ , జక్కుల లక్ష్మ ణ్, బక్కశెట్టి రామన్న,తాడేపు లింగన్న , జక్కుల సత్తన్న మరియు సంఘ సభ్యు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## బీసీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలి

పెగడపల్లి, ప్రభాతవార్త:



బీసీ సబ్ ప్లాన్‌కు ప్రభుత్వం నిధులు కేటాయించాలని మండల బీసీ అధ్యక్షుడు బండారి బీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిధులు కేటాయించాలని తాసిల్దార్ కు బీసీ సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం బీసీ వర్గాల సంక్షేమానికి ప్రత్యేకంగా సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో బీసీ వర్గాలకు ప్రాధాన్యం కోసం నిధులను పారదర్శకంగా వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగుల కొమురెల్లి, చిన్నం తిరుపతి, కడారి తిరుపతి ,ఒరుగల రాజేశం, మందపల్లి అంజయ్య, ఎండి జానీ పాషా తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ చీరల పంపిణీ

ధర్మపురి,ప్రభాతవార్త.



ధర్మపురి మండలం, కమలాపూర్ గ్రామంలోని లబ్ధిదారులకు రెండవ విడత ఇందిరమ్మ చీరలను గ్రామ సర్పంచ్ కుమ్మరి తిరుపతి ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులతో కలిసి లబ్ధిదారులైన మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, గ్రామానికి చెందిన నాయకులు పాల్గొన్నారు

# మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

మహిళలు తమ ఆత్మ గౌరవం కాపాడుకుంటూ అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ కళాభారతిలో డెమోక్రటిక్ సంఘ ఆధ్వర్యంలో జిల్లాలోని పలువురు మహిళా వార్డు సభ్యులకు సన్మానం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కలెక్టర్, డెమొక్రటిక్ సంఘ కో ఫౌండర్, సినీనటి రెజీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుమారు 10 ఏళ్లుగా రాష్ట్రంలో పనిచేస్తున్నానని తెలిపారు. మహిళా పాలకులు ఉన్నచోట ప్రజా సమస్యలు తగ్గుముఖం పడుతున్నట్లు పేర్కొన్నారు. ఫౌండేషన్ సాయంతో మహిళలు ఎన్నికల్లో పోటీ చేసే విజయం సాధించడం అభినందనీయమని.. భవిష్యత్తులో మరిన్ని ఆకాంక్షలు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. అందరితో గౌరవంగా మెలుగుతూ ప్రజల కోసం కష్టపడి పనిచేస్తే మంచి పేరు దనంతట అదే వస్తుందని వివరించారు. తమ్ముడు, భర్త, తండ్రి, కుమారుడు చెప్పినట్లు చేయకుండా ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని మహిళా వార్డు సభ్యులకు సూచించారు. సినీ హీరోయిన్, డెమొక్రటిక్ సంఘ కోఫౌండర్ రెజీనా కసాండ్రా.. మాట్లాడుతూ గ్రామీణ



ప్రాంత మహిళల్లో అసాధారణ శక్తి ఉంటుందని.. సద్వినియోగం చేసుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని పేర్కొన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి మహిళల ఆలోచనలు విన్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంత మహిళల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ఈ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం. ఈసారి పంచాయతీ ఎన్నికల్లో 25 మంది మహిళలకు ప్రోత్సాహం అందించగా.. 18 మంది నామినేషన్ దాఖలు చేశారని.. ఇందులో 11 మంది మహిళలు వార్డు సభ్యులుగా ఎన్నికైనట్లు ఫౌండేషన్ సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలలో విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రంగంపల్లిలోని బీసీ బాలికల

### రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

రానున్న 10వ తరగతి, ఇంటర్ పరీక్షల్లో విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రంగంపల్లిలోని బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెరుగుతున్న చలి తీవ్రత నేపథ్యంలో విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా అందించిన 5 వేల లీటర్ల సామర్థ్యం గల హీట్ పంప్ సరిగ్గా పని చేస్తుందా, పిల్లలకు ఉపయోగపడుతుందా అనే వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. అర్ధ వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఎల్లా చదువుతున్నారు, పిల్లలకు స్టడీ అవర్స్ సరిగా జరుగుతున్నాయా వంటి వివరాలను ఆరా తీశారు. 10వ తరగతి , ఇంటర్ విద్యార్థినులు బాగా చదువుకోవాలని, ప్రతి ఒక్కరూ మంచి మార్కులతో పరీక్షలలో ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ సూచించారు. పిల్లలకు



ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మంచి నాణ్యమైన ఆహారం అందించాలని, గురుకులం లోని వంటశాల ను పరిశీలించిన కలెక్టర్ కూరగాయలు పండ్లు, పాలు , సన్న బియ్యం ఇతర పదార్థాలు సరిగ్గా సరఫరా అవుతున్నాయా వివరాలు తెలుసుకున్నారు. పిల్లలకు తాజా కూరగాయలు మాత్రమే ఆహారంలో వినియోగించాలని, స్టోర్ చేసిన ఆహారం పిల్లలకు అందించ వద్దని ఎప్పటికప్పుడు వేడివేడిగా అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలకు 5000 లీటర్ల హీటర్ అందించినందుకు విద్యార్థులు కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి



### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**రాయికల్ ప్రభాతవార్త:**

డ్రగ్స్, మాదకద్రవ్యాల మహమ్మారిని సమాజం నుండి పూర్తిగా నిర్మూలించి భావితరాలకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు తెలిపారు. ఈరోజు రాయికల్ మండల కేంద్రంలో గల ఆర్ఆర్ గార్డెన్స్ లో జిల్లా పోలీస్ శాఖ మరియు రాయికల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, డ్రగ్స్, మాదకద్రవ్యాలకు బానిసలవడం వల్ల యువత భవిష్యత్తు పూర్తిగా నాశనం అవుతుందని హెచ్చరించారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించి, మంచి చదువుతో పాటు క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలతో పాటు కుటుంబాలు విచ్ఛిన్నం కావడం, నేరాలకు పాల్పడే పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు. డ్రగ్స్ సరఫరా, వినియోగంపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, రాబోయే రోజుల్లో మాదకద్రవ్యాల నిర్మూలనలో కీలక పాత్ర పోషించేది నేటి తరం విద్యార్థులేనని పేర్కొన్నారు. అనంతరం మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగి అవగాహన పెంపొందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ గారు, డీఎస్పీ రఘు చందర్, రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఎస్ఐలు సుధీర్ రావు, గీత, కృష్ణ, ఎంఈఓ, ఎంఆర్ఓ, జేఏసీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వాసరి రవి, ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్, ఏనుగంటి రవి ఉపాధ్యాయులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు

# ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలి

### రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్

**ఓదెల, ప్రభాతవార్త:** ఓదెల మండల కేంద్రంలో పర్యటించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ కు ఘనంగా స్వాగతం పలికి సన్మానించిన జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ తో పాటు మండల ఉద్యమకారులు ఈ సందర్భంగా చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద తమకు పూర్తి విశ్వాసం ఉందని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , పొన్నం ప్రభాకర్ లు తెలంగాణ ఉద్యమకారుల కోసం పాటుపడుతున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జిల్లా నాయకులు కందుల సదాశివు , సురేందర్ రెడ్డి ,పల్కల కర్ణాకర్ రెడ్డి, అల్లువెళ్ళి రవీందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, అనుకురి పురుషోత్తమ రెడ్డి, పల్కల సాగర్ రెడ్డి, నర్సింహారెడ్డి, కొమాల్ రెడ్డి, ఉప్పుల సదయ్య, నల్లగోని వీరయ్య, కొత్తిరెడ్డి మల్లారెడ్డి, దండం క్రిష్ణారెడ్డి, తొట్ల రాములు, మాట్ల రాజయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలి

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



త్వరలో రానున్న మున్సిపల్ ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారుజగిత్యాల జిల్లా బి ఆర్ యస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ , జిల్లా బి ఆర్ యస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు , జిల్లా తొలి జడ్పీ జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ జగిత్యాల పట్టణ ముఖ్య నాయకులతో మున్సిపల్ ఎన్నికల గురించి సమావేశం లో పాల్గొన్నారు. వచ్చే మునిసిపల్ ఎన్నికల గురుంచి సమయాత్తం కావాలని,కే కసీఆర్ కి, బి ఆర్ యస్ పార్టీ కీ ప్రజల్లో నమ్మకం ఉందని మన ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ పక్షాన అండగా ఉంటామని తెలిపారు. జగిత్యాల మునిసిపల్ ఎన్నికల్లో బి ఆర్ యస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలనీ, అందరినీ సమన్వయ చేసుకోని ముందుకు వెళ్లాలని జగిత్యాల మున్సిపల్ పీఠంపై గులాబీ జెండా ఎగరవేయాలని అన్నారు.

# సింగరేణి కంపెనీ స్థాయి హాకీ పోటీల్లో శ్రీరాంపూర్ విజేత

**గోదావరిఖని ,ప్రభాతవార్త;**

వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి కంపెనీ స్థాయిలో నిర్వహించిన హాకీ క్రీడా పోటీలు జవహర్‌లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో హోరాహోరీగా సాగాయి. గత రెండు రోజులుగా జరిగిన పోటీలకు బుధవారం ఫైనల్ మ్యాచ్‌తో తెరపడింది. ఫైనల్లో శ్రీరాంపూర్ ఏరియా జట్టు, మందమర్రి–బెల్లంపల్లి ఏరియాల జట్టుతో తలపడగా శ్రీరాంపూర్ ఏరియా హాకీ క్రీడాకారులు విజేతలుగా నిలిచారు. మందమర్రి–బెల్లంపల్లి ఏరియాలు ద్వితీయ స్థానాన్ని సాధించాయి. ఫైనల్ మ్యాచ్ ముగింపు వేడుకలకు ఆర్‌జీ–1 జీఎం డి.లలిత్‌కుమార్, ఆర్‌జీ–1 సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విజేతలుగా నిలిచిన శ్రీరాంపూర్ ఏరియా జట్టుకు కంపెనీ స్థాయి హాకీ ట్రోఫీ (2025–26)తో పాటు బహుమతులను అందజేశారు. అలాగే ద్వితీయ స్థానంలో నిలిచిన మందమర్రి–బెల్లంపల్లి ఏరియాల జట్టుకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జీఎం డి.లలిత్‌కుమార్ మాట్లాడుతూ, సింగరేణి స్థాయి వార్షిక హాకీ పోటీల్లో ప్రతిభ చాటిన శ్రీరాంపూర్ ఏరియా జట్టును అభినందించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన మందమర్రి–బెల్లంపల్లి ఏరియాల జట్టుతో పాటు ఇతర ఏరియాల క్రీడాకారులు కూడా నైపుణ్యంతో పోటీపడ్డారని ప్రశంసించారు. గెలుపోటములు సహజమేనని, క్రీడలు జీవితంలో ఆత్మస్థైర్యం, క్రమశిక్షణ, ఎదుగుదలకు దోహదపడతాయని తెలిపారు. కంపెనీ స్థాయి పోటీల్లో విజయం సాధించిన శ్రీరాంపూర్ జట్టును కోల్ ఇండియా స్థాయి పోటీలకు పంపనున్నట్లు ఆయన తెలిపారు. అక్కడ కూడా ప్రతిభ ప్రదర్శించి సింగరేణి కీర్తిని ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఎస్ఓటు జీఎం కె.చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్‌రెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి ఎ.సురేష్, యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఇ.మనోహర్, అధికారుల సంఘం ప్రతినిధి పెరుమాళ్ల శ్రీనివాస్, డబ్ల్యూపీఎస్‌జీఏ గౌరవ కార్యదర్శి హనుమంతరావు, సీనియర్ పీవో శ్రావణ్‌కుమార్ తదితర అధికారులు, లేడీస్ క్లబ్, సేవా సంఘం ప్రతినిధులు, రెఫరీలు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్లు, సింగరేణి అన్ని ఏరియాల హాకీ క్రీడాకారులు పాల్గొన్నారు.





# ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే సహింబోయేది లేదు

మడేలేశ్వర స్వామి ఆలయాన్ని కూల్చిన

దుండగులను కఠినంగా శిక్షించాలి

ఎఎంసి చైర్మన్ వైనాల రాజు, రజక సంఘం

పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మహేష్



**రామగిరి, ప్రభాతవార్త:** ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే సహింబోయేది లేదని, మడేలేశ్వర స్వామి ఆలయాన్ని కూల్చిన దుండగులను కఠినంగా శిక్షంచాలని కమాన్పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, రజక సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్ అన్నారు. రామగిరి మండల కేంద్రంలో బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రామగిరి మండల పరిధిలోని రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గతంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవతో ఆదేశాలతో అప్పటి ప్రభుత్వం సర్వేనెంబర్ 177లో 8 గంటల స్థలాన్ని కేటాయించి ప్రభుత్వ నిధులతో దోబీ ఘాటు నిర్మించి రజకులకు అప్పజెప్పడం జరిగిందని, అప్పటినుండి అక్కడ సాంప్రదాయబద్ధంగా రజకులు కులవృత్తి చేసుకుంటూ వారి కుల్కదేవమైనటువంటి మడేలేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించుకొని పూజలు నిర్వహిస్తూ ప్రతి ఏట ఉత్సవాలు చేసుకుంటున్నాటు వంటి నేపథ్యంలో 2021 సంవత్సరంలో కొంతమంది దుండగులు అట్టి నిర్మాణాన్ని కూల్చివేస్తే అప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎఫ్ఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. మళ్లీ నిన్న అదే స్థలంలో ఉన్నటువంటి ఆలయాన్ని కూల్చి కొంతమంది దురాక్రమార్కులు అట్టి స్థలాన్ని కబ్జా చేయాలని ఆలోచనతో చేసిన దుశ్చర్యను ఖండిస్తూ రామగిరి స్థానిక పోలీస్ స్టేషన్లో, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు స్థానిక తహసిల్దార్ సుమన్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని, మడేలేశ్వర స్వామి ఆలయాన్ని కూల్చిన దుర్మార్గులను కఠినంగా శిక్షంచి రజకుల ఆత్మగౌరవని నిలబెట్టాలని లేనిపక్షంలో ఎంతటి పోరాటానికైనా వెనకాడమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల రజక సంఘం అధ్యక్షులు దర్మల రాజయ్య ,రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాదాసి శ్రీనివాస్ , రజక విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు బండి రంజిత్ కుమార్, రజక సంఘం విధ్యార్థి విభాగం మండల ప్రధాన కార్యదర్శి పున్నం మణి తేజ, పున్నం సమ్మయ్య, సంఘం జిల్లా నాయకులు రాయమల్లు , బండి మొండయ్య , జంగాపెల్లి రవి, చెలికట్ల మల్లేష్, కోడూరుపాక బీమయ్య, ఉల్లేగుల రాజయ్య,దురిశెట్టి రవి, కొల్లూరి రాములు, ఐలయ్య కొత్తపల్లి సంపత్, మిన్నాపురం ఓదెలు, పెనుగొండ రాజుకుమార్, ముస్కీ రాజబాబు, అలువల రాజు,రజక మహిళా నాయకురాలు బండి స్వరూప, పున్నం పద్మా, కొత్తపల్లి స్వరూప ఉల్లగుక కొమురమ్మ దురిశెట్టి శోభా, మిన్నాపురం రాధ, చెలికట్ల రూప, తదితరులు ఉన్నారు.

# సింగరేణి కార్మికుల పట్ల వివక్ష

**గోదావరిఖని,ప్రభాత వార్త:**సింగరేణి బొగ్గుగనుల సంస్థలో కార్మికుల సంక్షేమానికి సంబంధించిన కీలక అంశాలపై యాజమాన్యం తీసుకుంటున్న నిర్ణయాలు కార్మిక వర్గాల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తున్నాయి. ముఖ్యంగా మెడికల్ ఇన్వాలిడేషన్ కారణంగా విధులు నిర్వహించలేని కార్మికుల వారసులకు ఉద్యోగం కల్పించే ప్రక్రియను నిలిపివేయడం అనేక కుటుంబాలను ఆర్థిక అనిశ్చితిలోకి నెట్టేస్తోందని కార్మికులు, కార్మిక సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఈ విధానం ఎన్నేళ్లుగా కార్మిక కుటుంబాలకు భరోసాగా నిలిచిందని, అనారోగ్య పరిస్థితుల్లో కుటుంబానికి కనీస జీవనాధారం కల్పించేదని వారు గుర్తు చేస్తున్నారు.సింగరేణి గనుల్లో పనిచేసే కార్మికులు ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తుంటారు. భూగర్భ గనుల్లో పనిచేసే సమయంలో అనారోగ్యం, శారీరక వైకల్యం వంటి సమస్యలు ఎదుర్కొనే సందర్భాలు సాధారణమే. అటువంటి పరిస్థితుల్లో మెడికల్ ఇన్వాలిడేషన్ ద్వారా ఉద్యోగం కోల్పోయిన కార్మికుల వారసులకు ఉద్యోగం ఇవ్వడం సామాజిక భద్రతా చర్యగా కొనసాగుతూ వచ్చింది. అయితే ఈ ప్రక్రియను అకస్మాత్తుగా నిలిపివేయడం వల్ల కుటుంబాల జీవనోపాధి దెబ్బతింటోందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇక రిటైర్డ్ కార్మికుల పరిస్థితి మరింత దయనీయంగా మారుతోందని వారు పేర్కొంటున్నారు. సేవాకాలం పూర్తి చేసి పదవీ విరమణ చేసిన కార్మికులకు అందుతున్న పెన్షన్లు నేటి జీవన వ్యయానికి ఏమాత్రం సరిపోవడం లేదని వాపోతున్నారు. పెరిగిన ధరలు, వైద్య ఖర్చులు, కుటుంబ అవసరాల నేపథ్యంలో ఈ పెన్షన్లతో జీవనం కొనసాగించడం కష్టంగా మారిందని చెబుతున్నారు. కనీసం పెన్షన్లలో సముచిత పెంపు చేయాలని, రిటైర్డ్ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తే సంస్థపై నమ్మకం దెబ్బతింటుందని, సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నాయి

# రోడ్లపై కేజ్ వీల్స్ తిప్పితే వాహనాలు సీజ్

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

ట్రాక్టర్ డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

పెద్దపల్లి ఏసీపీ కృష్ణ

సుల్తానాబాద్, ప్రభాతవార్త





రోడ్లపై ట్రాక్టర్ కేజీ వీల్స్ తిప్పితే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ అన్నారు. సిఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్రకుమార్ ఆధ్వర్యంలో బుధవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో మానేరు పరివాహక ప్రాంతంలో ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజమానులు, వ్యవసాయ ఆధారిత ట్రాక్టర్ నిర్వాహకులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఏసీపి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మండలంలో దాదాపు వెయ్యి వరకు ఉన్న ట్రాక్టర్లు, ఏడు గ్రామాల పరిధిలో మానేరు పరివాహక ప్రాంతంలో ఇసుక రవాణా చేస్తున్న యజమానులు తమ జీవనోపాధి కొనసాగించుకుంటూనే నిబంధనల మేరకు వ్యవహరించాలని సూచించారు.స్థానిక అవసరాల కోసం పెద్దపల్లి నియోజకవర్గానికి అనుమతించిన ఇసుకను అదే నియోజకవర్గ పరిధిలో మాత్రమే వినియోగించుకోవాలని, అక్రమ రవాణా చేయడం, అధిక ధరలకు విక్రయించడం నేరమని స్పష్టం చేశారు. వాగుల్లో జేసీబీలు పెట్టి లోడ్ చేయడం, అక్రమంగా నిల్వ చేసి హైదరాబాద్ వంటి మహానగరాలకు తరలించడం చేస్తే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే నిబంధనల ప్రకారం ఇసుక రవాణా చేయాలని, కరీంనగర్, జగిత్యాల, కోరుట్ల, మెట్టుపల్లి తదితర ప్రాంతాలకు తరలిస్తే ఉపేక్షి ంచేది లేదన్నారు. మరో 15 రోజుల్లో శాటిలైట్ ఆధారంగా పెద్దపల్లి పరిధిలో వాహనాల కదలికలన్నింటినీ పర్యవేక్షి స్తామని, నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక సమావేశం నిర్వహించి వివరాలు తెలియజేస్తామన్నారు.ఇందిరమ్మ గృహాలు, ప్రభుత్వ అవసరాలకు మాత్రమే ఇసుక సరఫరా చేయాలని, అక్రమ దందాల ద్వారా కాకుండా చట్టబద్ధంగా జీవనోపాధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యజమానులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

# రామగుండంలో బోగస్ ఓట్లపై టీఆర్ఎస్ డి పార్టీ ఫిర్యాదు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న తప్పుల తడక ఓటర్ల జాబితాను ఆధారాలతో సహా రామగుండం డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీ కి తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ నాయకులు అందజేశారు. దశాబ్దాలుగా కూలిపోయి శిథిలావస్థలో ఉన్న జెన్కో క్వార్టర్ల ఇంటి నెంబర్ల పేరుతో 100కు పైగా బోగస్ ఓట్లు నమోదు కావడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోందని పార్టీ నేతలు పేర్కొన్నారు.త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో టీఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈదునూరి నర్సింగ్ తదితరులు డిప్యూటీ తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గత పది రోజులుగా 60 డివిజన్లలో పర్యటనలో భాగంగా 27వ డివిజన్ రామగుండంలో పర్యటించిన సమయంలో జెన్కోకు చెందిన క్వార్టర్లు పూర్తిగా కూలిపోయి, ఖాళీగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు.డిప్యూటీ తహసీల్దార్‌ను కలిసిన వారిలో టీఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈదునూరి నర్సింగ్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి తోడేటి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 19న కార్మిక-కర్షక ఐక్యత దినోత్సవం

కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా భారీ నిరసనకు సిఐటియు పిలుపు

గోదావరిఖని, ప్రభాతవార్త:



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా జనవరి 19న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న కార్మిక-కర్షక ఐక్యత దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఎస్. వీరయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భారీ నిరసన ప్రదర్శనతో పాటు బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ప్రకటించారు.బుధవారం గోదావరిఖని శ్రామిక భవన్‌లో జరిగిన సిఐటియు పెద్దపల్లి జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తూ, రాష్ట్రాల అధికారాలను హరించేలా చట్టాలు తీసుకువస్తోందని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయడం ద్వారా పని గంటలు పెంచడం, సామాజిక భద్రతను దెబ్బతీయడం జరుగుతోందని పేర్కొన్నారు. పరిశ్రమలను యాజమాన్యాలు ఇష్టానుసారంగా మూసివేసేలా, కార్మిక సంఘాలను బలహీనపరిచేలా చట్టాలు రూపొందిస్తున్నారని ఆరోపించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 2025లో 'జీ రాం జీ'గా మార్చి దాని మౌలిక స్వభావాన్ని మార్చేశారని వీరయ్య విమర్శించారు. నిధుల భారం కేంద్రం నుంచి రాష్ట్రాలపై మోపడం ద్వారా ఉపాధి హక్కును హరించారని తెలిపారు. అలాగే జాతీయ విత్తన చట్టాలు, విద్యుత్ సవరణ బిల్లుల ద్వారా కార్పొరేట్లు, బహుళజాతి సంస్థలకు లబ్ధి చేకూర్చి రైతులను దోపిడీకి గురిచేస్తున్నారని అన్నారు. స్మార్ట్ మీటర్లు, ప్రీపెయిడ్ విధానం పేరుతో సబ్సిడీలను రద్దు చేసే కుట్ర జరుగుతోందని హెచ్చరించారు.ఈ పరిస్థితుల్లో లేబర్ కోడ్లు, జీ రాం జీ పథకం, జాతీయ విత్తన చట్టాలు, విద్యుత్ సవరణ బిల్లులను రద్దు చేయాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఆందోళనలో భాగంగా జనవరి 19న పెద్దపల్లిలో జరిగే కార్మిక-కర్షక ఐక్యత దినోత్సవానికి వేలాది మంది కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజాస్వామ్యవాదులు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. రాజారెడ్డి, జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు, జిల్లా నాయకులు ఎన్. బిక్షపతి, జీ. జ్యోతి, ఎం. రామాచారి, మెండే శ్రీనివాస్, దోమ్మెటి కొమురయ్య, టి. అంజయ్య, ఎన్. నర్సయ్య, కె. పర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధనుర్మాస ఉత్సవాల్లో పాల్గొన్న ఐపీఎస్ అధికారి అంజిత

చిలుకలయ్య గుడిలో ప్రత్యేక పూజలు

ఆలయ మర్యాదలతో స్వాగతం

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఎన్‌టీపీసీ భీమునిపట్నంలోని చిలుకలయ్య గుడి శ్రీ సీతా రామ చంద్ర స్వామీ దేవాలయంలో నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా అన్నపూర్ణ కాలనీ, మేడిపల్లి వాస్తవ్యులు చెప్యాల సత్యనారాయణ-మంగమ్మ దంపతుల కుమార్తె, ఢిల్లీ రాష్ట్ర డీఐజీగా విధులు నిర్వహిస్తున్న ఐపీఎస్ అధికారి అంజిత బుధవారం స్వామివారి దర్శనానికి హాజరయ్యారు.నెల రోజుల పాటు జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా ఆలయంలో నెలకొన్న దేవీదేవతలు, స్వామివారి విగ్రహాలకు పుష్ప కైంకర్యం నిమిత్తం అంజిత పూలమాలలు, పుష్పాలు సమర్పించారు. ఢిల్లీ రాష్ట్ర డీఐజీగా పదోన్నతి పొందిన అనంతరం ఆమె మొదటిసారిగా ఆలయాన్ని సందర్శించడంతో వేద పండితులు ఆలయ సంప్రదాయాల ప్రకారం ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా స్వామివారి శేషవస్త్రం కప్పి, పూలమాలలు అందజేశారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెప్యాల రామారావు, కేశవరావు, వెంకట రామారావు, సతీష్ రావు, మాధవరావు, శరత్ రావు, రావికంటి ఈశ్వర్‌తో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ధనుర్మాస ఉత్సవాలను విజయవంతం చేశారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ లోని భవిత కేంద్రంలో బుధవారము అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఐఈఆర్పి నిర్వాహకులు వెంకటేశం ఆధ్వర్యంలో పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం వారికి బహుమతులు అందజేశారు. దివ్యాంగులు ఎల్లప్పుడూ మనోధైర్యం కోల్పోకుండా ధైర్యంతో ముందుకు వెళ్లి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని కోరారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మండల విద్యాధికారి గంగారాం, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మాదేవి లతోపాటు వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయ బృందం, భవిత కేంద్ర పిల్లల తల్లితండ్రులు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

:ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలో రూ. ఐదు కోట్ల నిధులతో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి (ఐఎంఎస్) భవన నిర్మాణ పనులను బుధవారం ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ ప్లాన్ లను పరిశీలించారు. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ స్లాబ్ పూర్తి కాగా, గోడల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అన్ని గదులు పరిశీలించి,ఎప్పటిలోగా పూర్తి అవుతాయో ఆరా తీశారు. పనుల పురోగతిని నిత్యం పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. భవన పనుల కోసం కార్మికుల సంఖ్యను పెంచి మార్చి 08వ తేదీలోగా పూర్తి చేయాలని ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డిని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, డీఆర్డీఓ గీత, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, తహసీల్దార్ మహేష్ కుమార్, ఏఈ సతీష్ తదితరులు ఉన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించరాదు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త

:సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించరాదని సిరిసిల్ల మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ అన్నారు. వాణిజ్య వ్యాపార ప్రాంతాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బుధవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు వినియోగిస్తున్న మరియు విక్రయిస్తున్న వ్యాపారులపై జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ వ్యాపార వర్గాలు, దుకాణదారులకు ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి, ప్రజారోగ్యానికి కలిగే నష్టాలపై అవగాహన కల్పించడంతో పాటు, పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించుకోవాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బట్ట సంచులు, కాగితపు కవర్లు వంటి పర్యావరణహిత పదార్థాలను వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండలం పాపయ్య పల్లె గ్రామ శివారులోని వ్యవసాయ పొలాలలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనది.సంఘటన స్థలానికి ఎస్సై ఉపేందర్ చారి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 17వ పోలీస్ బెటాలియన్ లో స్పోర్ట్స్ మీట్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

సర్దాపూర్ 17వ పోలీస్ బెటాలియన్ లో స్పోర్ట్స్ మీట్ ను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ సురేష్ మాట్లాడుతూ విధి నిర్వహణ లో పోలీస్ సిబ్బంది తీరిక లేకుండా విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ సిబ్బంది యొక్క మానసిక ఉల్లాసం కోసం ఈ యొక్క అన్యువల్ గేమ్స్ , స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. స్పోర్ట్స్ మీట్ లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వారికి స్పోర్ట్స్ మీట్ చివరి రోజున బహుమతులు అందచేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండంట్లు జె.రాందాస్, ఎస్. సురేష్ , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రమీల ,ఆర్.ఐ లు కుమారస్వామి, శ్రీనివాస్, శ్యాంరావు,వసంతరావు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా నియమించడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం సంబరాలు జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బస్ స్టాండ్ ఆవరణలో టపాసులు పేల్చి,స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాజీ ఎంపీపీలు వెంకట రమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, నాయకులు మహేందర్ రెడ్డి, మామిడి సంజీవ్, వెంకన్న, ప్రసాద్, తీగల పుష్పలత గౌడ్, జ్యోతి, అంతగిరి, సురేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వీరేశం, మామిడి రాజు, భూమయ్య, చంద్రారెడ్డి, విజయ్ గౌడ్, వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం నిర్వహించాలి

జిల్లా దివ్యాంగుల సమితి నాయకులు చందర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం నిర్వహించాలని జిల్లా దివ్యాంగుల సమితి నాయకులు దొంతినేని చందర్ అన్నారు. దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించాలని జిల్లా సంక్షేమ అధికారికి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండో బైపాస్ లో దివ్యాంగులకు ఏర్పాటుచేసిన పెట్రోల్ బంకులు లో విధినిర్వహిస్తున్న దివ్యాంగులు ఆరు నెలల నుండి వేతనాన్ని అందించడం లేదన్నారు. వారికి వెంటనే వేతనాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, మన్మోహన్, సుధారాణి, తిరుపతి , పవన్, అక్రమ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు చేరువయ్యేలా పోలీస్ వ్యవస్థ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీసు లు పని చేయాలని జిల్లా ఎస్పి మహేష్ బి గితే పేర్కొన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌ను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాల వివరాలు, స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. స్టేషన్ భౌగోళిక మ్యాప్ ను పరిశీలించారు. అనంతరం పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు క్షుణ్ణంగా రివ్యూ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు, నేరాల స్థితిగతులపై సవివరంగా అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి బాధితులకు చట్టప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంతో పోలిస్తే నేరాల రేటు తగ్గుముఖం పట్టిందని అన్నారు. కేసుల విచారణలోత్వరగతిన దర్యాప్తు, సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఈ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రతను కాపాడాలని, ఫైళ్లను క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లోఉంచాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ శాఖ వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అధికారులు, సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది తరచూ గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని, అసాంఘిక కార్యకలాపాలు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలపై వెంటనే సమాచారం అందించేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ఆదేశించారు. అలాగే మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల నిర్మూలన మరియు వాటి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని, యువతలోచట్టం పట్ల గౌరవం పెంపొందించేందుకు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఐ మొగిలి, ఎస్ ఐ అశోక్, సిబ్బంది ఉన్నారు.

## క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

..గండి లచ్చపేట లో క్రికెట్ పోటీలు ప్రారంభం.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం గండి లచ్చ పేట గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ యువతకు సర్పంచ్ జంగిటి అంజయ్య క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ క్రికెట్ పోటీలను సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు వేణుగోపాలరావు, ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు ఆసాని శ్రీకాంత్ రెడ్డి లు క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని, గెలుపోటములు, సహజమని యువతకు వీరు సూచించారు. ఈ టోర్నీలో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి 10000 రూపాయలు, రన్నర్ అప్ కు 5000 రూపాయలు సర్పంచ్ జంగిటి అంజయ్య అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగిటి అంజయ్య, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు వేణుగోపాలరావు, ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు ఆసాని శ్రీకాంత్ రెడ్డి, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోల్ల శ్రీశైలం, గ్రామ పెద్దమనిషి దేవుని నరసయ్య, బల్లెపు దేవయ్య, కిషన్, దేవుని రమేష్, బిక్షపతి, బీపేట మల్లేశం, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బెదిరింపులకు పాల్పడలనుకున్న నలుగురు వ్యక్తులు అరెస్ట్

9ఎం ఎం పిస్టల్, 05 రౌండ్స్ స్వాధీనం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :




ే ప్రజలను బెదిరించడం, అక్రమ కార్యకలాపాలకు పాల్పడడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు. ముఠాగా ఏర్పడి బెదిరింపులకు పాల్పడిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిందితుల వివరాలను జిల్లా ఎస్పీ మహేష్ బి గితే వెల్లడించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన తోకల శ్రీకాంత్, దాసరి తిరుపతి, పయ్యలవు గోవర్ధన్ , జగిత్యాల జిల్లాకు చెందిన మంజరి సురేందర్, అనే నలుగురు వ్యక్తులు ముఠాగా ఏర్పడి జనశక్తి కార్యకలాపాల పేరుతో బెదిరింపులకు గురి చేయడం, డబ్బు వసూలు చేస్తున్నారన్నారు. భూ వివాదాలలో జోక్యం చేసుకోవడం లాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో పాల్గొనడానికి ప్రయత్నిస్తున్నరని తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు తంగళ్లపల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన వీరిని ఆపి తనిఖీ చేయగా వీరి వద్ద ఒక్కటి 9 ఎం ఎం ఎం పిస్తోల్ 05 రౌండ్స్ బుల్లెట్స్ స్వాధీన చేసుకోవడం జరిగిందన్నారు. నలుగురు నిందితులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలను బెదిరించడం, అక్రమ కార్యకలాపాలకు పాల్పడడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారుఎస్పీ గారి వెంట సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి, టాస్క్‌ఫోర్స్ సి.ఐ నటేష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రవి, ఎస్.ఐ ఉపేంద్రచారి, సిబ్బంది ఉన్నారు.

## మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా నామని విజేందర్

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల ఉప సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని 18 మంది ఉప సర్పంచులు సమావేశమై వల్భాపూర్ గ్రామ ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షునిగా వల్భాపూర్ గ్రామానికి చెందిన నామని విజయేందర్, ప్రధాన కార్యదర్శిగా హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మేక శ్రీనివాస్ ఏకగ్రీవంగా




ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షులు నామని విజేందర్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఉప సర్పంచులందరికి కృతజ్ఞతలు అని, అలాగే కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ ఇంచార్జీ ప్రణవ్ బాబుకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు సాహెబ్ హుస్సేన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కుటుంబ సభ్యులకు, వివిధ పార్టీల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట సర్పంచుల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ అందే శ్రీమతి కుమార్, జడల శ్రీకాంత్, ధర్మకర్త మధుకర్ రెడ్డి, మాదాసు సంపత్, గొల్లపల్లి అనిల్, గాజుల రవీందర్, ఉయ్యాల రాణి రాజు, రాసపల్లి సంపత్, మేక శ్రీనివాస్, మడ్డి మహేష్, జగన్ రెడ్డి, మాదాసు సంపత్, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## కమలాపూర్ వసతి గృహాల్లో ఆరోగ్య తనిఖీలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలంలోని రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీల వసతి గృహాల్లో (హాస్టల్) విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. తనిఖీలో భాగంగా వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు విద్యార్థులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు, రక్తహీనత, చర్మ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి విద్యార్థికి సంబంధించి డిజిటల్ హెల్త్ రికార్డులను సిద్ధం చేయాలని, అవసరమైన వారికి తదుపరి చికిత్స కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సిఫార్సు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. హాస్టల్ గదులు, వంటశాల, తాగునీటి సౌకర్యాలను ఆరోగ్య సిబ్బంది తనిఖీ చేశారు. నీటి నమూనాలను సేకరించి పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపాలని సూచించడం జరిగింది. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం తీసుకోవడంపై అవగాహన కల్పించారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని, వసతి గృహాలకు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిరంతరం సమన్వయం చేసుకుంటూ విద్యార్థులకు అత్యవసర సమయాల్లో వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూస్తాం అని డాక్టర్ నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నాగరాజు, మాధవి, మానస, రమ్య, హెచ్ఈఓ రవీందర్, హెల్త్ అసిస్టెంట్స్ ప్రభాకర్, రవీందర్, రాము, బాబు, వార్డెన్లు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆరు విడుతల డీ.ఏ ల బకాయిలను చెల్లించాలి .డి టి ఎఫ్

**కొత్తగూడ జనవరి 07 ప్రభాతవార్త :**

ఆరు విడుతల డీ.ఏ ల బకాయిలను చెల్లించాలని డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్ అన్నారు.బుధవారం మండల విద్యా వనరుల కేంద్రం కార్యాలయం వద్ద మండల విద్యాధికారి గుమ్మడి. లక్ష్మీ మ్నారాయణ, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ డైరీ గోడపత్రిక టేబుల్ క్యాలెండర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉన్నతమైన ఆలోచనలు కలిగి సామాజిక అభివృద్ధికి పాటుపడుతున్నారని తెలిపారు. నెల్లుట్ల. భాస్కర్ డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వ వద్ద బకాయిగా ఉన్న ఆరు విడుతల దినసరీ భత్యాన్ని డీ ఏ విడుదల చేయాలని, పిఆర్సి నివేదికను తెప్పించుకొని, పి ఆర్ సి ని అమలు చేయాలని, రిటైర్ ఉపాధ్యాయులకు బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. విష్ణువర్ధన్ రావు ప్రధానోపాధ్యాయులు, చాట్ల. పోట్టయ్య మండల అధ్యక్షులు వాసం. ప్రభాకర్ మండల ప్రధాన కార్యదర్శి మండల కమిటీ సభ్యులు ఎన్. సుమన్, డి. సుధాకర్, ఏ. కోటేశ్వర్, డి.సరస్వతి, ఈ.ప్రమీల, ఏం. సూరయ్య, టి .బిక్షపతి, బి.రమేష్, యాప. బ్రహ్మయ్య, ఎం రవి, డి .లక్ష్మణ్ మరియు బి. వెంకన్న ఓ. సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ టి యు టి ఎఫ్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

**గంగారం జనవరి 07ప్రభాతవార్త**

గంగారం మండలంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ డైరీని గంగారం ఏం ఈ ఓ ఏ.రమాదేవి



చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు ఈ కార్యక్రమం లో టిఎస్ యు టి ఎఫ్ గంగారం మండల అధ్యక్షులు బత్తుల శ్రీను ఏహెచ్ఎస్ బాలికల పీజీ హెచ్, ఏం కాంతారావు, కోమాట్లగూడెం హెచ్ ఏం శ్రీకళ, కెజిబివి ఎస్ ఓ జు.సుజాత, వీరాస్వామి, ఉపాధ్యాయులు తీ.లలితా దేవి, సుజాత,జు. అనూష, బి.అరుణ, షబానా, నర్సయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## యాప కిరణ్ కుటుంబాన్ని పరామర్శించిన బడే నాగజ్యోతి

**గంగారం జనవరి 07ప్రభాతవార్త**

గంగారం మండలం మడగూడ గ్రామానికి చెందిన యాప కిరణ్ ఇల్లు శుక్రవార్రం విద్యుత్ షార్ట్ సర్కిట్ తో పూర్తిగా కలిపోయి ఆర్థిక ఇబ్బందిలో ఉన్న కుటుంబానికి గంగారం ములుగు నియోజక వర్గం ఇంచార్జి బడే నాగజ్యోతి బుధవారం యాప కిరణ్ కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించి నిత్యవసర సరుకులు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమం లో గంగారం మండలం అధ్యక్షులు ఈర్ప సూరయ్య, కొత్తగూడ మండలం అధ్యక్షులు వేణు జిల్లా నాయకుడు ఈసం సమ్మయ్య, గంగారం బిఆర్ ఎస్ మండలం ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బాలకృష్ణ, బిఆర్ ఎస్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దాలి

**కేసముద్రం, జనవరి 7, ప్రభాతవా**

వ్తిద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దాలని కేసముద్రం ఎంఈఓ కాలేరు యాదగిరి అన్నారు.మండలంలోని తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని16 పాఠశాలలకు బుధవారం కాంప్లెక్స్ హెచ్ ఎం కోట కనకయ్య



ఎఫ్ ఎల్ ఎస్, మాక్ టెస్ట్ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ కాంప్లెక్స్ పరిధిలోని ప్రతి పాఠశాలకు మెటీరియల్ అందజే యడం మంచి పరిణామం అని, మెటీరియల్ ను ప్రతి ఉపాధ్యాయుడు వినియోగించుకొని విద్యార్థులను అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో తాళ్ళపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య, అసిస్టెంట్ సెక్రెటరీ గోపాల శ్రీధర్, యుపిఎస్ బేరువాడ హెచ్ ఎం భీరం జనార్దన్ రెడ్డి, అన్నారం హెచ్ ఎం బత్తుల శ్రీధర్, నాగనబోయిన వెంకటేశ్వర్లు, రాజు, రామారావు ,అశోక్, భాస్కర్ ,రఫీ ,రణదీప్, సువర్ణ,కరుణ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**కేసముద్రం, జనవరి 7, ప్రభాతవా**

జెడ్ పి హెచ్ ఎస్ కేసముద్రం స్టేషన్ పాఠశాల విద్యార్థులు బానోత్ విష్ణు, గుగులోత్ ఆర్యన్, బాదావత్ చరణ్, జాటోత్ శివరాం, భూక్య శ్రీరామ్ లు ఈనెల 9 నుండి 11వ తేదీ వరకు మహబూబ్ నగర్ జిల్లాలోని వనపర్తి లో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల



వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ కొమ్ము రాజేందర్ తెలిపారు. గతంలో విష్ణు రెండుసార్లు జాతీయస్థాయిలో అలాగే సాయిరాం ఒకసారి జాతీయస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను హెచ్ ఎం బందేల రాజు, గంగుల శ్రీనివాస్, ముదిగిరి సదయ్య , నరసింహారెడ్డి, విజయ్ చందర్ మధు, సురేష్, మదన్మోహన్, సత్యనారాయణ, కుమారస్వామి, కల్లూరి శ్రీనివాస్, భద్ర సింగ్,గంధసిరి శ్రీనివాస్, నాగయ్య,కడారి శ్రీనివాస్, కృష్ణవేణి,శ్రీవిద్య జ్యోతి, లక్ష్మి కుమారి, నీలిమ, సమీనా మరియు,, సీనియర్ క్రీడాకారులు ప్రవీణ్,అఖిల్ సందీప్,సురేష్ లు అభినందించారు.

## ఉపాధ్యాయ సంఘాల క్యాలెండర్ల ఆవిష్కరణ

**గూడూరు, జనవరి 7, ప్రభాతవార్త**

మండలానికి చెందిన వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్లను బుధవారం ఆయా సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈమేరకు డిటిఎఫ్ ఆధ్వర్యంలో గూడూరు బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన క్యాలండర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మీఓ రవికుమార్, హెచ్ఎంలు సత్యనారాయణ, సుజాత, టిజిఓ జిల్లా అధ్యక్షుడు ఎండి రఫీ, డిటిఎఫ్ భాధ్యులు బోడ దూప్‌సింగ్, ఇస్లావత్ చందా, ఈసం లక్ష్మయ్య, గుంటి శ్రీనివాస్, గజ్జి మల్లయ్య, హరిశంకర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని అయోధ్యాపురం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మీఓ రవికుమార్, దామరవంచ ప్రిన్సిపాల్ రమేష్, సంఘ భాధ్యులు ధనసరి రమేష్, దబ్బగట్ల రమేష్, జి స్వామినాథన్, ఎస్ దేవేందర్, ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమిష్టి అభివృద్ధికి అడుగులు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతుల ఆర్థికాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (నీశివీ) షేర్ క్యాపిటల్ మెంబర్ కార్యక్రమంను బుధవారం రోజున మండల వ్యవసాయ అధికారిణి జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రైతులు పాల్గొని, నీశివీలో సభ్యత్వం పొందడం ద్వారా లభించే ప్రయోజనాలపై అవగాహన పొందారు. కార్యక్రమానికి హాజరైన డిసిఓ మనోజ్ కుమార్ మాట్లాడుతూ షేర్ కాపిటల్ ద్వారా రైతులను సమిష్టిగా సంఘటితం చేసి ఉత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు బలమైన వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నీశివీలో సభ్యత్వం పొందాలంటే రైతులు రెండు వేల రూపాయల నిర్ణీత మొత్తాన్ని షేర్ క్యాపిటల్‌గా పెట్టుబడి పెట్టాల్సి ఉంటుందని, దీని ద్వారా రైతు సంస్థలో భాగస్వామిగా మారుతాడని వివరించారు. షేర్ క్యాపిటల్ మెంబర్‌గా చేరిన రైతులకు తక్కువ ధరలకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందడమే కాకుండా, పంటలకు మెరుగైన మార్కెట్ ధరలు లభిస్తాయని పేర్కొన్నారు. అలాగే సంస్థ లాభాల్లో భాగంగా డివిడెండ్ పొందే అవకాశం ఉండటంతో పాటు, ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, బ్యాంకు రుణాలకు సులభంగా చేరువ కావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా నీశివీలకు అవసరమైన ప్రాథమిక మూలధనం సమకూరి, నిల్వ గోదాములు, ప్రాసెసింగ్ యూనిట్లు, మార్కెటింగ్ సదుపాయాల అభివృద్ధికి ఉపయోగపడుతుందని అధికారులు వివరించారు. దీని ద్వారా రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా మార్కెట్‌కు చేరుకునే అవకాశం పెరుగుతుందని అన్నారు. షేర్ క్యాపిటల్ అనేది తిరిగి తీసుకునే డిపాజిట్ కాదని, ఇది రైతుకు నీశివీలో ఉన్న వాటాగా పరిగణించబడుతుందని స్పష్టం చేశారు. సంస్థ బలపడితే దీర్ఘకాలంలో రైతులకు అధిక లాభాలు చేకూరుతాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా రైతులు పెద్ద సంఖ్యలో నీశివీల్లో సభ్యత్వం పొందుతూ, షేర్ క్యాపిటల్ మెంబర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ ప్రత్యేక అధికారి మల్లేశం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్, మాజీ కెడిసిబి డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బలోపేతం దిశగా రైతు సంఘాలు నిపుణులతో ఎఫ్ పి వో లకు శిక్షణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఆహార ఉత్పత్తి సంస్థ ఎఫ్.పి.వో లు గా ఎంపికైన జిల్లాలోని 16 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకి 2026 8 జనవరి ఉదయం 10 గంటల కు , జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో శిక్షణా తరగతులు ,హైదరాబాద్ కో ఆపరేటివ్ యూనియన్ వారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధి విశ్వ విద్యాలయం,నల్గొండ నుంచి ప్రొఫెసర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు.ఈ కార్యక్రమం నకు ప్రతీ సంఘం నుంచి సంఘకార్యదర్శి,కంప్యూటర్ ఆపరేటర్,ఐదుగురు సభ్యులు అందులో రైతులు, యువకులు, మహిళా రైతులు కు ప్రాధాన్యం ఇవ్వాలి అని అందరూ తప్పకుండా హాజరు కావాలని జగిత్యాల జిల్లా సహకార అధికారి కోరారు.

## రైతుల కష్టాలను గుర్తించిన విద్యుత్ శాఖ

విద్యుత్ శాఖలో విప్లవాత్మక మార్పులు

రైతుల సమస్యల పరిష్కారానికి విద్యుత్ అంబులెన్సులు..

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలా రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రైతుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ అంబులెన్స్ లు ఏర్పాటు చేసిందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చింతల నిర్మలా రెడ్డి, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డీలు తెలిపారు.బుధవారం జగిత్యాల లో నిర్మలరెడ్డి, కిషన్ రెడ్డి తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టె రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నాధన్నారు.రైతు భరోసా, రైతుల రుణమాఫీ, పంటలకు మద్దతు ధర కల్పించడం, సన్న వడ్లకు అదనంగా రూ 500 బోనస్, ఇప్పుడు విధ్యుత్ అంబులెన్సు లు ఏర్పాటు చేయడం అభినందనియమన్నారు.1912 కి సమాచారమిస్తే విధ్యుత్ సమస్యలకు తక్షణ పరిష్కారం లభిస్తుందన్నారు.వారానికి 3 రోజులు అధికారులు రైతుల కష్టాలు, సమస్యలను ప్రత్యక్షంగా చూసేందుకు పొలాల్లో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించనున్నారని వారు తెలిపారు.అన్నదాతలకు అదనంగా లోడ్ ఉంటే ట్రాన్స్ ఫార్మరర్లు ఏర్పాటు చేసి ప్రభుత్వం విధ్యుత్ ఇబ్బందులను తొలగిస్తుందని నిర్మలా రెడ్డి, కిషన్ రెడ్డి లు పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన వారికి అందజేయడంలో అధికారులు శ్రద్ధ తీసుకోవాలని వారు సూచించారు.

## గెలుపు గుర్రాలకే బిజెపి టికెట్లు..

బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ రావు.

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షులు కొక్కు గంగాధర్ అధ్యక్షతన బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం జగిత్యాల పట్టణ బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు పాల్గొన్నారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో 50 వార్డుల్లో బిజెపి కార్యకర్తలు పోటీ చేయాలని బిజెపి గెలుపే లక్ష్యంగా ముందుకు తీసుకెళ్లాలని పార్టీ నాయకులను కోరారు బిజెపి పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్ళి బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వారు కోరారు జగిత్యాల లో బిజెపి పార్టీ బలంగా ఉందని బిజెపి ఇందూరు పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ కి నాయకత్వంలో జగిత్యాల మున్సిపల్ చైర్మన్ భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకుంటుందని వారు ధీమా వ్యక్తం చేశారు ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి . బిజెపి జిల్లా కోశాధికారి సుంకట దశరథ రెడ్డి.బిజెపి జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్. బిజెపి సీనియర్ నాయకులు రాగిళ్ల సత్యనారాయణ.బిజెపి జిల్లా కార్యదర్శి సాంబారి కళావతి. బిజెపి జిల్లా పట్టణ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రత్యేక అధికారులకు మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ కేర్ టేకర్లు కం వార్డెన్లకు ఐదు(5) రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జగిత్యాల మరియు పెద్దపల్లి జిల్లాల కేజీబీవీ ప్రత్యేక అధికారులకు మరియు మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ కేర్టేకర్లు కం వార్డెన్ లకు కలిపి సంయుక్తంగా జగిత్యాల కేంద్రంలోని ఆర్కే కన్వెన్షన్ హాలులో ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని తేదీ 7 1 26 రోజున జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ .లతా ప్రారంభించి ఇట్టి శిక్షణను తప్పనిసరిగా వినియోగించుకొని బాలిక విద్య ఆవశ్యకతను , వారి ఆరోగ్య ప్రాముఖ్యతను ,కేజీబీవీ బడ్జెట్ సద్వినియోగం గురించి, పాఠశాలలోని డిజిటల్ టెక్నాలజీ వినియోగం గురించి, శారీరక మానసిక ఆరోగ్య విషయాలపై ఈ ఐదు రోజులలో మంచి అవగాహనను ఏర్పరచుకొని మీమీ పాఠశాలల్లో శిక్షణలో నేర్చుకున్న అంశాలను బాధ్యతగా నెరవేర్చుతూ బాలికల విద్యా ప్రగతికి బాటలు వేయాలని ఆకాంక్షించినారు. ఇటి కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కే .రాము మాస్టర్ ట్రైనర్స్ మరియు జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు .సత్యనారాయణ నీరజ గారు మరియు .చంద్రశేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## చందుర్తి మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా మల్లేశం

చందుర్తి ప్రభాతవార్త

చందుర్తి మండలం ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా జోగాపూర్ ఉపసర్పంచి గంట మల్లేశం ఎన్నికయ్యారు, అధ్యక్షులుగా గంట మల్లేశం ఉపాధ్యక్షులుగా పూడూరి జీవన్ రెడ్డి ( నర్సింగాపూర్ ) ప్రధాన కార్యదర్శిగా సలేంద్ర సుజాత అనంతపల్లె, సలహాదారులుగా గుండె కర్ల రాములు రామారావు పల్లి, కోశాధికారిగా ఏరెడ్డి ప్రవీణ్ రెడ్డి మర్రిగడ్డ,ప్రధాన సలహాదారులుగా మహేందర్ రెడ్డి, పల్లపు ఇసాక్, ఎల్ల దశరథం కార్యవర్గ సభ్యులుగా బత్తుల క్రాంతి, పిట్టల రాజు, బిఖ్యా, శనిగారపు స్వామి ఎన్నికయ్యారు, నూతన ఉపసర్పంచ్ ల ఫోరాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ మండల సర్పంచ్ లు అభినందించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు గంట మల్లేశం మాట్లాడుతూ చందుర్తి మండలం లో ఉప సర్పంచ్ ల సమస్యల పరిష్కారంతోపాటు గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామన్నారు, ఎమ్మెల్యే ఆది సీనన్న సహకారంతో గ్రామాల అభివృద్ధికి పాటుపడతామన్నారు.



## గిత్యాల ఎంఐఎం జిల్లా అధ్యక్షుడిగా లియాఖత్ అలీ మొహసీన్.

పట్టణ అధ్యక్షుడు గా సుమేరొద్దీన్ ఆజాద్ ఎన్నిక

జగిత్యాల జిల్లాలో ఎంఐఎం పార్టీ బలోపేతం కోసం

నూతన కమిటీ కృషి చేయాలి

ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు

సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఎంఐఎం పార్టీ అర్బన్ రూరల్ ప్రాంతాలలో బలోపేతం దిశగా అలుపెరగకుండా జిల్లా, పట్టణ కమిటీలు కలిసికట్టుగా కృషి చేయాలని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ దిశా నిర్దేశం చేశారు. బుధవారం పార్టీ అధ్యక్షుడు హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ, ఆదేశాల మేరకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి యాసర్ అర్ఫాత్ సూచనల మేరకు గులాం అహ్మద్ హుస్సేన్ జగిత్యాల లో పర్యటించారు. జగిత్యాల పట్టణంలోని రాయల్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జగిత్యాల జిల్లా జగిత్యాల పట్టణ ఎంఐఎం పార్టీ నూతన కమిటీలను గులాం అహ్మద్ హుస్సేన్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాల కోరుట్ల మెట్పల్లి ధర్మపురి మున్సిపాలిటీలో ఎక్కువ స్థానాలు ఎంఐఎం పార్టీ అభ్యర్థులు గెలుపొందేలా ప్రణాళిక బద్ధంగా ఎలాంటి వివాదాలకు తావు లేకుండా నూతన కమిటీ పని చేస్తుందన్నారు. బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ నాయకత్వాన్ని బలపరిచేందుకు ప్రతి ఒక్కరూ ఆయన సోషల్ మీడియాలో ఇచ్చే పిలుపును లక్ష్యంగా చేసుకొని పార్టీ అభివృద్ధి కోసం, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఎనిమిది నుంచి పది స్థానాలు జగిత్యాలలో గెలిపిస్తే జగిత్యాల మున్సిపాలిటీలో వైస్ చైర్మన్ ను కైవసం చేసుకుంటామన్నారు. జిల్లా కమిటీ పట్టణ కమిటీలు అనుసంధానమవుతూ పరస్పర అవగాహనతో పార్టీని రాబోయే రోజుల్లో మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా లియాఖత్ అలీ మొహసిన్, ప్రధాన కార్యదర్శిగా మాజీ కౌన్సిలర్ రజియొద్దీన్, ఉపాధ్యక్షులుగా ఆదిల్ పటేల్, అబ్దుల్ బాసిత్, అఫ్రోజ్, జాయింట్ సెక్రటరీలుగా ఇక్రమ్ హుస్సేన్, నజీముల్లా ఫహీం, హాఫిజ్ శంషుద్దీన్, ఆమీర్ యమాని, అఫ్జల్ మొహియుద్దీన్, మహమ్మద్ జాకీర్ అలీ, అబ్దుల్ గఫ్ఫార్ చాంద్, కోశాధికారిగా అబ్దుల్ సాజిద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా అబ్దుల్ రహమాన్, తౌహిద్ అలీ, మొహసీన్ బేగ్, మాజీద్ నద్వి, అబ్రార్ షరీఫ్, సయ్యద్ హసన్, అబ్దుల్ రహీం, కే సురేష్, మహమ్మద్ తబ్రేజ్, సాదక్ అలీ, లీగల్ అడ్వైసర్లుగా మహమ్మద్ ఇమ్రాన్ అడ్వకేట్, అబ్దుల్ రషీద్, సోషల్ మీడియా మోసిఖ్, షేక్ మజార్ సులేమాన్, శహబాజ్ లను నియమించారు. జగిత్యాల పట్టణ ఎంఐఎం అధ్యక్షుడిగా సుమీరుద్దీన్ ఆజాద్, ప్రధాన కార్యదర్శిగా రాజా అమిరుద్దీన్ నోమన్, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ షరీఫ్ కోశాధికారిగా హాఫీజ్ అసద్, జాయింట్ సెక్రటరీలుగా వాజిద్,తౌసీఫ్,అలిముద్దిన్, ఇలియాస్ అలీ, ఫయాజ్ అలీ, నవాజ్, షేక్ ఇర్ఫాన్, ఇక్రాముద్దీన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సల్మాన్, షోయబ్, జునేద్, ఆమీర్, అజ్మత్,ఆర్షద్, సాబీర్, అనిస్, సమీర్, లీగల్ అడ్వైజర్లుగా మహమ్మద్ ఖలీల్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారికి గులాం అహ్మద్ హుస్సేన్ శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

చందుర్తి ప్రభాతవార్త

వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో ఈ నెల 9 న నిర్వహించే విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను మండల విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ సీజీ ఆర్ఎఫ్ చైర్మన్ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని చందుర్తి, వేములవాడ టౌన్, వేములవాడ రూరల్, రుద్రంగి మండలాల సహకార విద్యుత్ సరఫరా సంఘం ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఆయా గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు వేములవాడలోని రాజశ్రీ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు తమ విద్యుత్ సమస్యలను పరిష్కరించుకునేందుకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సెస్ ఎఈ మహేష్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామ పంచాయతీ పరిధిలో గల సర్వారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సర్పంచ్ బియ్యాని శివకుమార్ బుధవారం సందర్శించారు. చిన్నారుల హాజరు శాతాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీల్లో పిల్లల సంఖ్యను పెంచే విధంగా కృషి చేయాలన్నారు. పౌష్టికాహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు. నిర్దేశించి మెనూ ప్రకారం ప్రతీ రోజూ గుడ్లు, పాలు అందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిట్టల రామస్వామి, వార్డు సభ్యులు, గ్రామస్తులు జంగా మోహన్ రెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి చూసి ఓర్వలేక టిఆర్ఎస్ నేతల ఆరోపణలు

### -ధన్వాడ సర్పంచ్, యూత్

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్

కాటారం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

అభివృద్ధి చూసి ఓర్వలేక టిఆర్ఎస్ నేతల ఆరోపణలు చేస్తున్నారని కాటారం మండలంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ..యువతను ఈ సమాజాన్ని ఉద్యోగాల పేరుతో అసత్య ఆరోపణ చేస్తూ దళితుల మధ్య విద్వేషాలు సృష్టిస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కాటారం మండల యువజన కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఆరోపించారు. పుట్ట మధు మెప్పు కోసం టిఆర్ఎస్ నాయకులు మా మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్యపై అసత్య నిరాహార ఆరోపణ చేసినారని వారు ఆరోపించారు. ఈ ప్రాంతంలో విద్యా ఉద్యోగాల కొరకు మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి శ్రీధర్ బాబు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో ఇదివరకు శ్రీధర్ బాబు మంత్రిగా ఉన్నప్పుడు జేఎన్టీయూ కళాశాల తీసుకువచ్చి అందులో బోధనేతర సిబ్బందిని ఈ ప్రాంతం వారిని నియమించి జీవనోపాదులు కల్పిస్తే పుట్ట మధు ఎమ్మెల్యే అయిన తర్వాత వారందరినీ తొలగించి ఆ ఉద్యోగాలను అమ్ముకున్న ఘనత టిఆర్ఎస్ నాయకులది, పుట్ట మధుది అని తీవ్రంగా ఆరోపించారు. సమాజ హితం కొరకు రాజకీయాలు చేయలే తప్ప యువతను, వ్యవస్థను పక్క తోవ పట్టించడానికి అభివృద్ధిని అడ్డుకోవడానికి రాజకీయాలు చేయొద్దని హితవు పలుకుతున్నామన్నారు. కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పంతకాని తిరుమల-సమ్మయ్య ఛైర్మన్‌గా వచ్చిన తర్వాత రైతులకు అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మార్కెట్ కమిటీ గోడౌన్‌లో నిర్మాణం మార్కెట్ కమిటీ ఆస్తుల పరిరక్షణ రైతులకు మెరుగైన సేవలు అందుతుంటే చూసి ఓర్చుకోలేని టీఆర్ఎస్ నాయకులు వారిపై అసత్య నిరాహార ఆరోపణలు చేయడం నిజంగా సిగ్గుచేటు అని, ఇకనైనా నియోజకవర్గంలో శ్రీధర్ బాబు, వారి సోదరులు శ్రీను బాబు చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి స్వాగతించాలని కానీ మా నాయకుల పైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పైన లేనిపోని విమర్శలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తే ఉపేక్షి ంచేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ సర్పంచ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కడారి విక్రం, బొడ్డు రాజశేఖర్, గంట దేవదాస్, బీరెల్లి మహేష్, సంపత్ రెడ్డి, నిమ్మల సుధాకర్, గణేష్, రాజేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలల తనిఖీ

గీసుగొండ ప్రభాతవార్త

రాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని గట్టు కింద పల్లె అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలను గ్రామ సర్పంచ్ రడం భరత్ సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి, అక్కడ అమలవుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అంగన్వాడీ బాలబాలికలతో స్నేహపూర్వకంగా మమేకమై వారికి ఉత్సాహం నింపుతూ యూనిఫామ్‌లను అందజేశారు. అనంతరం కేంద్రానికి నూతనంగా నిర్మాణంలో ఉన్న భవన పనులను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

## గెలుపు గుర్రాలకే బిజెపి టికెట్లు..

బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ రావు.

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షులు కొక్కు గంగాధర్ అధ్యక్షతన బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం జగిత్యాల పట్టణ బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు పాల్గొన్నారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో 50 వార్డుల్లో బిజెపి కార్యకర్తలు పోటీ చేయాలని బిజెపి గెలుపే లక్ష ్యంగా ముందుకు తీసుకెళ్లాలని పార్టీ నాయకులను కోరారు బిజెపి పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్ళి బిజెపి గెలుపే లక్ష ్యంగా పనిచేయాలని వారు కోరారు జగిత్యాల లో బిజెపి పార్టీ బలంగా ఉందని బిజెపి ఇందూరు పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ కి నాయకత్వంలో జగిత్యాల మున్సిపల్ ఛైర్మన్ భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకుంటుందని వారు ధీమా వ్యక్తం చేశారు ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి . బిజెపి జిల్లా కోశాధికారి సుంకట దశరథ రెడ్డి.బిజెపి జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్. బిజెపి సీనియర్ నాయకులు రాగిళ్ల సత్యనారాయణ.బిజెపి జిల్లా కార్యదర్శి సాంబారి కళావతి. బిజెపి జిల్లా పట్టణ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రత్యేక అధికారులకు మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ కేర్ టేకర్లు కం వార్డెన్లకు ఐదు(5) రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జగిత్యాల మరియు పెద్దపల్లి జిల్లాల కేజీబీవీ ప్రత్యేక అధికారులకు మరియు మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ కేర్టేకర్లు కం వార్డెన్ లకు కలిపి సంయుక్తంగా జగిత్యాల కేంద్రంలోని ఆర్కే కన్వెన్షన్ హాలులో ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని తేదీ 7 1 26 రోజున జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ .లతా ప్రారంభించి ఇట్టి శిక్షణను తప్పనిసరిగా వినియోగించుకొని బాలిక విద్య ఆవశ్యకతను , వారి ఆరోగ్య ప్రాముఖ్యతను ,కేజీబీవీ బడ్జెట్ సద్వినియోగం గురించి, పాఠశాలలోని డిజిటల్ టెక్నాలజీ వినియోగం గురించి, శారీరక మానసిక ఆరోగ్య విషయాలపై ఈ ఐదు రోజులలో మంచి అవగాహనను ఏర్పరచుకొని మీమీ పాఠశాలల్లో శిక్షణలో నేర్చుకున్న అంశాలను బాధ్యతగా నెరవేర్చుతూ బాలికల విద్యా ప్రగతికి బాటలు వేయాలని ఆకాంక్షి ంచినారు. ఇటి కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కే .రాము మాస్టర్ ట్రైనర్స్ మరియు జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు .సత్యనారాయణ నీరజ గారు మరియు .చంద్రశేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట.. అభివృద్ధికి బాట

సొంత నిధులతో మట్టి రోడ్డు

భూక్యారెడ్డి తండా సర్పంచ్ నరేష్ నాయక్

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడు.



సొంత నిధులతో గ్రామంలో మట్టిరోడు పోసి ప్రజలతో ఔరా అనిపించుకున్నాడు. మండలంలోని జై సేవాలాల్ భూక్యరెడ్డి తండా బానోతు నరేష్ నాయక్ తన సొంత నిధులతో మట్టి రోడ్డు వేశారు. భూక్య రెడ్డి తండా నుండి హనుమాన్ తండకు వెళ్లే దారి బురదమయం కావడంతో జెసిపి,ట్రాక్టర్ల సాయంతో 60 ట్రిప్పుల మట్టితో రోడ్డును వేసి తండావాసుల రాకపోకల కష్టాలను నివారించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండావాసులు తనపై నమ్మకం ఉంచి సర్పంచిగా గెలిపించినందుకు వారికి ఇచ్చిన మాటగా నిలబెట్టుకోవడం సంతోషంగా ఉందన్నారు. తండాను మండలంలోని మరింత అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తామన్నారు.అయన వెంట ఉప సర్పంచ్ లకావత్ రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు బాల్కర్ రాజు, లకావత్ దేవేందర్, లకవత్ సంతోష్, మాలోతు రవి లు ఉన్నారు.

## మంగేళ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టీ షర్ట్స్ యూనిఫామ్స్ ఉచిత పంపిణి

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు

సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయం

పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం.డి ముజక్కిర్ పాషా

బీర్ పూర్ ప్రభాత వార్త.





జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని మంగేల గ్రామంలో ఎంపీ యుపిఎస్ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంగేళ గ్రామానికి చెందిన దాతలు ఉత్తం భూమరాజు పద్మ దంపతులు టీషర్ట్స్ ట్రాక్ ఫాంట్స్ పంపించేశారు. పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అవసరం ఉన్నాయని తెలుపగానే స్పందించి విద్యార్థులకు 85 టీ షర్ట్స్ లో 85 ప్యాంట్లు తమ శ్రీ ఆంజనేయ ప్రకృతి వైద్యశాల పేరుపైన అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీర్పూర్ మండల ఎస్సై రాజు హాజరై విద్యార్థులకు డ్రెస్సులు పంపిణీ చేయడంతో పాటు డ్రగ్స్ మత్తు పదార్థాలు తీసుకోవడం ఆల్కహాల్ సేవించడం వలన పదార్థాల వలన జరిగే దుష్ప్రభావాలను తెలియజేశారు. విద్యార్థులకు టీషర్ట్స్ ప్యాంట్ పంపిణీ చేసిన దాతలను పాఠశాలకు గతంలో మినరల్ వాటర్ ప్లాంట్ అందించిన మింగి మహేష్ మరియు ఇతర దాతలను ప్రధానోపాధ్యాయులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ నాగభూషణం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, సత్యరాజ్ లు హాజరై దాతలను అభినందించారు. ఎంఈఓ నాగభూషణం పాఠశాల స్టేజ్ అభివృద్ధికి తన వంతుగా సహాయం అందిస్తానని తెలపడంతో పాటు గ్రామ సర్పంచ్ సతీష్, ఉప సర్పంచ్ వీరేష్, మరియు ఎస్సై రాజు కూడా తన వంతు సహాయ సహకారాలు పాఠశాలకు అందిస్తానని తెలిపి వెనువెంటనే పదివేల రూపాయలు సహాయం ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించడం చాలా అభినందనీయమని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేట్ పాఠశాలకు దీటుగా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్య బోధన అందించే ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. మంగేళ గ్రామ ప్రజలు నుండి పాఠశాల అభివృద్ధికి చాలా గొప్ప స్థాయిలో సహాయ సహకారాలు అందుతున్నాయని వారి సహాయ సహకారాలతో పాఠశాల విద్యార్థులకు అత్యుత్తమ బోధనలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ శిరుప నాగభూషణం, ఏస్.ఐ రాజు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముజక్కిర్ పాషా,భాస్కర్ రెడ్డి, సత్యరాజ్, పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు కుమార్, టిఆర్టిఎఫ్ అధ్యక్షులు భుంరెడ్డి, గ్రామ సర్పంచ్ బనక సతీష్, ఉప సర్పంచ్ వీరేష్, మరియు గ్రామ ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్య వివాహానికి సహకరించిన అందరు శిక్షార్హులే

మహబూబాబాద్ టౌన్,జనవరి7,ప్రభాతవార్త:

బాల్య వివాహానికి సహకరించిన ప్రతి ఒక్కరు శిక్షార్హులేనని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.రాజకృష్ణ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఈదులపూసపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం-2006 ప్రకారం అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21ఏళ్లు నిండకముందే వివాహం చేస్తే రెండేళ్ల కారాగార శిక్ష, రూ.లక్ష జరిమానా ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. సీనియర్ అడ్వకేట్ చెన్న మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి పౌరునికి చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098తెలిసి ఉండాలన్నారు. బాల్య వివాహాలు జరిగినట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. ఇతర న్యాయపరమైన సలహాలకై టోల్ ఫ్రీనెంబర్ 15100కు పిర్యాదు చేయాలని సూచించారు.